


చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## అమరావతి అన్‌స్టాపబుల్

- చట్టబద్ధతతో అమరావతికి శాశ్వతత్వం తీసుకొచ్చాం
- రైతుల త్యాగాలు చరిత్రపుటల్లో నిలుస్తాయి
- త్వరలో అమరావతికి మోదీ.. ప్రారంభోత్సవాలకు హాజరు
- ఉద్దండరాయునిపాలెంలో సంబరాల్లో సీఎం చంద్రబాబు

ప్రజా సంకల్పబలం మరోసారి గెలిచిన రోజు. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. చరిత్ర ఉన్నంత వరకు అమరావతి చరిత్ర ఉంటుందని అఖండ భారతం పార్లమెంట్‌లో ఆశీర్వదించిన రోజు. విధ్వంసకారుల కుట్రలను విసిరికొట్టి.. రైతుల త్యాగాలు శాశ్వతంగా గెలిపించిన రోజు. ప్రజా రాజధానికి శాశ్వతత్వం తీసుకొచ్చాంది. ప్రజా విజయాన్ని శాశ్వతం చేయబోతున్నాం. ఈ గెలుపు అమరావతి రైతులకు అంకితం. రాష్ట్ర ప్రజలందరికీ శుభాభివందనం.

– సీఎం చంద్రబాబు

6

## పార్లమెంట్ చట్టం తిరుగులేని శాసనం

2



ఉద్దండరాయునిపాలెంలోని పవిత్ర మట్టి, జలాలు ప్రతిష్ఠించిన వేదికకు ముఖ్యమంత్రి చంద్రబాబు సాష్టాంగ ప్రణామం

## అంబరాన్నంటిన సంబరాలు...



14

# అమరావతి అజేయం

### మూజువాణి ఓటుతో 'చట్టబద్ధత' బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

### రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే చట్టరూపంతో శాశ్వతత్వం

**147 నిమిషాలపాటు చర్చ.. - 10 పార్టీలనుంచి పదహారుమంది సమర్థన**

## వ్యతిరేకించి... వాకౌట్ చేసిన వైసీపీ

అమరావతికి పెద్దల సభ శాశ్వత స్థానమిచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడానికి కేంద్ర హోంశాఖ తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు–2014 సవరణ బిల్లును.. గురువారం రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. భవిష్యత్తులో వచ్చే ఏ ప్రభుత్వాలూ రాజధానిపై పిచ్చి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం లేకుండా చట్టంతో చట్రం బిగించడానికి దారులు వేసింది. మూడు ముక్కలాటలు, ఆరు చెక్కలాటలంటూ ప్రజాజీవితాలతో ఆడుకోకూడదన్న బలమైన సందేశాన్నిచ్చింది. బుధవారం లోక్‌సభ ఆమోదం పొందిన బిల్లును గురువారం మధ్యాహ్నం హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ దీనిపై చర్చకు అనుమతిచ్చారు. తొలుత ఇందుకు రెండు గంటలే కేటాయిస్తున్నట్టు సీపీ రాధాకృష్ణన్ ప్రకటించినా.. సభ్యులు 'అమరావతికి చట్టబద్ధత' అంశంపై ఉత్సాహంతో మాట్లాడటంతో.. సమర్థన చర్చ కాస్తా 147 నిమిషాలపాటు సాగింది. కాంగ్రెస్, భాజపా సహా మొత్తం 11 పార్టీలనుంచి 17మంది సభ్యులు పాల్గొని 'ప్రజా రాజధాని అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాల్సిన ఆవశ్యకత' బలమైన అభిప్రాయంగా వ్యక్తం చేశారు. అందులో పది పార్టీలకు చెందిన 16మంది సభ్యులు ముక్తకంఠంతో అమరావతి బిల్లును ఆశీర్వదించటంతో –అఖండ భారతమే అమరావతిని ఆశీర్వదించినట్టయ్యింది. చివరిక్షణంలో 'మావిగన్ను'లు 'మీవి తుపాకులంటూ' వెర్రిమొర్రి పైత్యప్రకోపాన్ని ప్రదర్శించిన వైసీపీ నుంచి మాట్లాడిన వైవీ సుబ్బారెడ్డి మాత్రం.. పెద్దల సభలోనూ అనుచిత ఆరోపణలు చేసి వాకౌట్ చేశారు. సమర్థించిన పార్టీలు మాత్రం ప్రాంతీయ భేదాలను పూర్తిగా పక్కనపెట్టి –అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిన ఆవశ్యకత ఉందంటూ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించారు. విభజననాటి నష్టం ఇప్పటికైనా భర్తీ అవుతోందన్న సానుకూలత చూపించారు. గత ప్రభుత్వ అణచివేతను ఎదుర్కొని రైతులు, మహిళలు శాంతియుత ఉద్యమాలు నిర్వహించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటినందుకు ముక్తకంఠంతో అభినందించడమే కాదు.. ముమ్మాటికీ 'అమరావతి విజయం' వాళ్లదేనంటూ అనూహ్య ప్రశంసలు కురిపించడం –అఖండ భారతాన్ని అమరావతే కాదు, ఆంధ్రరాష్ట్రమే గెలుచుకుందన్న భావన కలిగింది. 'అమరావతికి చట్టబద్ధత' కల్పించాలన్న బిల్లు అజేయంగా నిలిచింది. రేపో మాపో దీనికి రాష్ట్రపతి ఆమోదం లభిస్తే.. చట్టరూపం సాక్షాత్కరించినట్టు. అమరావతి శాశ్వత రాజధానిగా చరిత్రలో నిలిచిపోయినట్టు!!

పూర్తి కథనాలు లోపలి పేజీలలో...



అమరావతి బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిన వెంటనే గ్యాలరీలోంచి లేచి పెద్దల సభకు వినమ్రంగా నమస్కరిస్తున్న ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్, ఎన్డీయే ఎంపీలు

## ఐదుకోట్ల ప్రజల గెలుపు

- ఈ రోజు చరిత్రలో చిరస్మరణీయం
- టీమ్ -11 వినా.. యావత్ భారతం అమరావతికి అండ
- 'చట్టబద్ధత'కు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మంత్రి లోకేష్ స్పష్టీకరణ

3



ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలు గెలిచిన రోజు. అమరావతి రైతులు అసాధారణ విజయం సాధించిన రోజు... అమరావతి మహిళల అద్వితీయ గెలుపు రోజు.. అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంతో ప్రకటించారు.

## అమరావతికి చట్టబద్ధత.. కేంద్రం నిబద్ధత

ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన మంత్రి లోకేష్

6



రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేక అనేక సవాళ్లను, అనిశ్చితిని ఎదుర్కొంది. అలాంటి క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అమూల్యమైన త్యాగం, వారి పట్టుదల, నమ్మకం రాజధాని కలను సజీవంగా ఉంచాయి. అందుకే -ఈ చారిత్రక విజయాన్ని అమరావతి రైతులకు అంకితం చేస్తున్నాను. అమరావతిని ఏకైక ప్రజా రాజధానిగా పేర్కొంటూ పార్లమెంట్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో ఒక కొత్త శకానికి నాంది. రాజధానిగా అమరావతి హోదా ఇక సుస్థిరం. ఆంధ్రప్రదేశ్‌కు గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్.

– నారా చంద్రబాబు నాయుడు




# అజేయ అమరావతి



# పార్లమెంట్ చట్టం... తిరుగులేని శాసనం

అమరావతి (చైతన్యరథం): అమరావతికి రాజధానిగా చట్టబద్దత కల్పిస్తూ పార్లమెంటులో తిరుగులేని శాసనం చేశారని.. ఇది ప్రజా సంకల్పానికి దక్కిన గౌరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం వద్ద నిర్వహించిన 'అమరావతికి దీపహారతి' కార్యక్రమంలో గురువారం రైతులతో కలిసి సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "దేశ చరిత్రలో అమరావతి విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగింది. అమరావతి చరిత్ర శాశ్వతం. అందులో  రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని రాజధానిని దక్కించుకున్నాం. రాజధానిని స్మశానం అన్న వారు నేడు అడ్రస్ లేకుండా పోయారు. అమరావతిపై పార్లమెంటులో తిరుగులేని శాసనం చేసుకున్నాం. ఇప్పటి వరకు రాష్ట్రానికి అడ్రస్ లేదు. కానీ నేడు ఒక శాశ్వత అడ్రస్ వచ్చింది. అమరావతి రాజధాని ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిహ్నం. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చి చేసిన త్యాగంవల్లే ఈ విజయం సాధ్యమైంది. 1,631 రోజుల ఉద్యమం ఒక చరిత్ర. ఉద్యమాన్ని అడ్డుకున్న ప్రభుత్వంపై రాజధాని రైతులు, మహిళలు వీరత్వం, ప్రతాపం చూపారు. నాడు ముళ్ల కంచెలు దాటుకుని ఉద్యమం చేస్తున్న రైతులవద్దకు పవన్ కళ్యాణ్ వచ్చారు. భువనేశ్వరి తన చేతికున్న రెండు గాజులను రాజధాని రైతుల ఉద్యమానికి విరాళంగా ఇచ్చారు. ఎంతోమంది రైతులకు అండగా నిలిచారు. అమరావతి ఉద్యమం కోసం నేను స్వయంగా జోలె పట్టాను. "న్యాయస్థానం టు దేవస్థానం" కార్యక్రమాన్ని నాటి ప్రభుత్వం అడ్డుకుంది. ఒక్క అడుగు వెనక్కి తగ్గినా... తర్వాత పది అడుగులు ముందుకు సింహాల్లా దూకారు. 2024లో కూటమి పార్టీకి అద్భుత విజయం అందించారు.ఇప్పుడు రాజధానికి చట్టబద్దత కలిగింది. రైతులు, రైతు కూలీలు, ప్రజల ఐకమత్యంవల్లే ఈ విజయం సాధించుకున్నాం. 2019లో ఏమార్చారు. ఐదేళ్లపాటు చీకటి రోజులుగా రాష్ట్రానికి దాపురించాయి. ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభమైన చీకటి రోజులు ముగిశాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్వేగంతో ప్రకటించారు.

- **అమరావతి బిల్లు ఆమోదంతో ప్రజా సంకల్పానికి గౌరవం**
- **రాజధానికి వ్యతిరేకంగా వాకౌట్ చేసినవారిని బ్లాకవుట్ చేయాలి**
- **మావిగన్ అంటూ రాజధానిపై అపహాస్యమా?**
- **సహకరించిన ప్రధాని మోదీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు**
- **బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు**
- **అమరావతి రైతులతో సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **సతీసమేతంగా దీపహారతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి**



## తెలుగు జాతి గౌరవం అమరావతి

"అమరావతికి అపజయం లేదు... అన్ స్టాపబుల్. ప్రజా రాజధానిని సాధించుకున్నాం. ఇది ప్రజా విజయం. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రధానికి ధన్యవాదాలు. హోంమంత్రి అమిత్ షా సహా కేంద్రం, దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఈ బిల్లుకు సహకరించాయి. పవిత్రమైన మట్టి– నీటిని రాజధాని శంకుస్థాపనకు ప్రధాని మోదీ తీసుకురావడం మర్చిపోలేం. పార్లమెంట్‌వద్ద ఉన్న పవిత్ర మట్టిని... పవిత్ర యమునా నది జలాలతో పునీతమైన పుణ్యభూమి ఇది. దేశం మొత్తం అమరావతికి అండగా ఉంటుందని నాడే ప్రధాని మోదీ చెప్పారు. ఆదర్శ రాజధాని తెలుగు జాతి గుండె, జాతి గౌరవం అమరావతి. ఓ ప్రాజెక్టుకు రెండుసార్లు ప్రధాని రావడం అమరావతి పనుల విషయంలోనే జరిగింది. అమరావతి నిర్మాణాలు పూర్తయ్యాక మరోమారు ప్రధాని ప్రారంభోత్సవాలకు వస్తారు. ప్రపంచంలోని ప్రతీ అభివృద్ధి మోడల్ అమరావతికి తెస్తాను. అమరావతికి శాశ్వతత్వం తెచ్చినందుకు ఇవాళ నాకు చాలా సంతోషంగా ఉంది. పార్లమెంటులో చేసిన చట్టాన్ని ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు రాష్ట్రానికి అడ్రస్ లేదు. ఇప్పుడు మనకు ఓ అడ్రస్ వచ్చింది. వివిధ ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించి.. నాడు శంకుస్థాపన చేశాం. ప్రధాని మోదీ తెచ్చిన పవిత్ర మట్టి– నీటితో పునీతమైన ఈ భూమిపై ప్రపంచస్థాయి నగరాన్ని నిర్మిస్తాం. రాష్ట్రంలో ప్రతీ ప్రాంతాన్నీ అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా ప్రజలకు హామీ ఇస్తున్నా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## అమరావతిని చంపాలనుకున్న పార్టీ పీడ విరగడవ్వాలి

"ఒక్క వైసీపీ వినా.. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి ఇవాళ అండగా నిలబడ్డాయి. అమరావతిని స్మశానమన్నారు. కానీ ఇవాళ పార్లమెంటులో అమరావతికి తిరుగులేని శాసనం చేసుకున్నాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడారు. అడ్రస్ లేకుండా పోయారు. అమరావతి విషయంలో ఇంత జరిగినా వైసీపీకి మాత్రం బుద్ధి రాలేదు. వారి పిచ్చి ఇంకా ముదిరింది. అమరావతికి చట్టబద్దత కల్పించే అంశంపై తీర్మానం పెడితే... ఆ పార్టీ అసెంబ్లీకి కూడా హాజరుకాలేదు. పార్లమెంటులో చట్టం చేస్తుంటే.. వాకౌట్ చేసింది. వాకౌట్ చేసిన ఆ పార్టీని ప్రజలు బ్లాకవుట్ చేయాలి. అమరావతిని చంపాలనుకున్న వైసీపీ బాగుపడదు. ఇంతటి నీతి మాలిన రాజకీయం నా చరిత్రలో చూడలేదు. వైసీపీని అంతా మరిచిపోవాలి. రాష్ట్రానికి ఆ పార్టీ పీడ విరగడవ్వాలి. మావిగన్ అంటూ ఓ కొత్త ప్రతిపాదన చేశారు. డిక్షనరిలో చూశాను నాకు అర్థం కాలేదు. వైసీపీవి అన్నీ బుద్ధిలేని వ్యాఖ్యలు.. దుర్మార్గపు ఆలోచనలే" అని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

### శంకుస్థాపన స్థలంలో
## దీపహారతి - ప్రత్యేక పూజలు

అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి నేతలతో కలిసి శంకుస్థాపన శిలాఫలకాన్ని పరిశీలించారు. పవిత్ర మట్టి, జలాలు ఉన్న వేదిక వద్ద వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజధాని భూమికి సాష్టాంగ ప్రణామం చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో దీపహారతి ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పి. నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్, అమరావతి రైతులు, మహిళలు పాల్గొన్నారు.





అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుకి ఆమోదం పొందిన తరువాత కూటమి ఎంపీలకు ఐటీ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంతో అభినందనలు తెలిపారు. బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నేతలకు ధన్యవాదాలు చెప్పారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను స్వయంగా పార్టీ ఎంపీలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# ఐదుకోట్ల ప్రజల గెలుపు

- ఈ రోజు చరిత్రలో చిరస్మరణీయం
- టీమ్ -11 వినా.. యావత్ భారతం అమరావతికి అండ
- 'చట్టబద్ధత'కు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- రాజధానిని పూర్తి చేసి.. ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మంత్రి లోకేష్ స్పష్టీకరణ

ఢిల్లీ (చైతన్య రథం): ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలు గెలిచిన రోజు. అమరావతి రైతులు అసాధారణ విజయం సాధించిన రోజు... అమరావతి మహిళల అద్వితీయ గెలుపు రోజు.. అని రాష్ట విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భావోద్వేగంతో ప్రకటించారు. 'అమరావతికి చట్టబద్ధత' బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించిన అనంతరం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ... "ఆంధ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత మనందరం మద్రాసు రాజధానిగా మద్రాసు స్టేట్‌లో ఉన్నాం. తర్వాత పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల దీక్ష, ప్రాణత్యాగంతో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అందులో భాగంగా కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. మూడేళ్ల తరువాత ఒక ఒప్పందంవల్ల మళ్లీ తెలంగాణ, ఆంధ్ర కలిపి హైదరాబాద్ రాజధానిగా రాష్ట్రం ఏర్పాటైంది. 58 సంవత్సరాలు కష్టపడి, చెమటోడ్చి అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రజలు కలసికట్టుగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం. ఒక చీకటిరోజు పార్లమెంటులో ఎలాంటి చర్చా జరగకుండా టీవీలు కట్టేసి, తలుపులు మూసేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారు" అంటూ మంత్రి లోకేష్ ఆంధ్ర రాష్ట్ర చరిత్రను ప్రస్తావించారు.

### మెడపట్టి గెంటేశారన్న బాధ ఉంది..

"ఆనాడు చంద్రబాబునాయుడు ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో రెండు ప్రాంతాలకు న్యాయం చేసి ముందుకు వెళ్లండి, లేకపోతే విభజనవల్ల ఒక ప్రాంతం లబ్ధిపొందినా మరో ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. అయినా వినకుండా ఏకపక్షంగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజించారు. నేను పుట్టి పెరిగింది తెలంగాణాలోనే. హైదరాబాద్‌లో ప్రతి గల్లీ నాకు తెలుసు. అయితే ఆ రోజున కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటేశారన్న బాధ, ఆవేదన కలిగింది. రాజధాని ఎక్కడ పెట్టాలో తెలియదు. కూర్చునేదానికి సెక్రటేరియట్ లేదు. శాసనసభ సమావేశాలు నిర్వహించుకునేందుకు అసెంబ్లీ లేదు. హైకోర్టు లేదు. పదేళ్లు హైదరాబాద్ మీ రాజధాని. ఆ తర్వాత మీదారి మీరు వెతుక్కోండని సింపుల్‌గా చెప్పేశారు" అంటూ ఆనాటి పరిస్థితిని గుర్తు చేసుకున్నారు.



### అశాస్త్రీయ రాష్ట్ర విభజన దారుణం

"విభజన ఎంత దారుణంగా జరిగిందంటే -షెడ్యూల్ 9, 10 సంస్థలు ఇప్పటికీ అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర రాష్ట్రానివో తేలని దుస్థితి నెలకొంది. అశాస్త్రీయంగా జరిగిన విభజనవల్ల ఇప్పుడు కూడా తెలుగు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆనాడు హైదరాబాద్‌లోని శాసనసభలో ఏపీ అసెంబ్లీ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా స్పష్టంగా అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు సమదూరంలో రాజధాని ఉండాలి. ఆ రాజధాని అమరావతి అని ఆనాడు ప్రకటించారు. ఆ సమయంలో అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తామని చెప్పారు. అందులో భాగంగా రైతులు ముందుకొచ్చారు. ప్రధానమంత్రి స్వయంగా వచ్చి అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. ఆనాడు రైతులకు తెలుగుదేశం, బిజెపి, జనసేన, చివరకు వైసీపీ కూడా భరోసానిచ్చాయి. అందరూ అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అందుకే ఐదు కోట్ల ఆంధ్రుల కోసం తమ భూములు రాజధాని కోసం ఇస్తున్నామని అక్కడి రైతులు చాలా స్పష్టంగా చెప్పారు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### మూడు ముక్కలాటపై అలుపెరుగని పోరాటం

2019 ఎన్నికలకు ముందు మేము చాలా స్పష్టంగా ప్రజలకు చెప్పాం. పొరపాటున ప్రభుత్వం మారితే అమరావతి రాజధానిగా ఉండదు, తరలిస్తారని చెప్పాం. ఆనాటి ప్రతిపక్షనేత, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ తాను ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను. రాజధానిని ఎక్కడకూ తీసుకెళ్లనని చెప్పి ప్రజలను మోసగించారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిపై అనేక ఆరోపణలు చేసి మూడుముక్కలాట మొదలుపెట్టారు. ఆరోజు శాసనసభలో మా ఎమ్మెల్యేలు పోరాడారు, కౌన్సిల్‌లో మాకు మెజారిటీ ఉంది. కౌన్సిల్ సాక్షిగా మేమంతా పోరాడాం. నేను కూడా ఆనాడు శాసనమండలిలో ఎమ్మెల్సీని. బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని సభ్యులమంతా కోరినా... అప్పటి లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రి బొత్స సత్యనారాయణ చైర్మన్ సంతకం లేకుండా బిల్లు పాసైందని చెప్పి, గవర్నర్ ఆమోదానికి పంపించారు. తెలిసో, తెలియకో గవర్నర్ ఆరోజు పర్మిషన్ ఇచ్చారు. మేము న్యాయపోరాటం చేయగా, వారు తప్పుచేశారని కోర్టు అక్షింతలు వేసింది.

### రైతులను వెంటాడి వేధించారు

ఆరోజు నుంచి ప్రజారాజధాని కోసం ఉద్యమం మొదలైంది. పెద్దఎత్తున రైతులు, మహిళలు రోడ్డుపైకి వచ్చి 5కోట్ల ఆంధ్రుల కోసం పోరాడారు. ఉద్యమించినందుకు వారిని అన్నిరకాలుగా అవమానించారు. వారిపై దాడిచేశారు. శాంతియుతంగా వారు అమరావతినుంచి తిరుమలకు, సింహాచలానికి పాదయాత్ర చేయాలన్నా అనేక ఇబ్బందులు పెట్టారు. అవమానించారు. రాజధాని గ్రామాల్లో ప్రజలు స్వస్థలాల్లో తిరగాలంటే ఆధార్ కార్డు చూపించాల్సిన పరిస్థితులు కల్పించారు. ఐదేళ్లు 144వ సెక్షన్ పెట్టారు. ప్రజలను అన్నిరకాలుగా వేధించారు. 5కోట్ల ఆంధ్రులు అదంతా ప్రత్యక్షంగా చూశారు. అందుకే వారిలో ఆవేదన, బాధ కలిగాయి. ఆనాడు మేం చాలా స్పష్టంగా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తామని చెప్పాం. అదే నినాదంతో మేమంతా ఎన్డీయే కూటమిగా గత ఎన్నికల్లో కలసికట్టుగా పోటీచేశాం. అందుకే ప్రజలు 94శాతం మ్యాండేట్ మాకిచ్చారు. గత పాలకులు ఎక్కడ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పెడతామని మాయమాటలు చెప్పారో అక్కడే విశాఖ ప్రజలు మా ఎంపీని అత్యధికంగా 5లక్షల ఓట్లకు పైగా భారీ మెజారిటీతో గెలిపించారు. విశాఖపట్నంతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, హిందూపూర్, అనంతపూర్, చిత్తూరు జిల్లాల ప్రజలంతా అమరావతికే మద్దతుగా నిలిచారు. ఒకేరాష్ట్రం, ఒకే రాజధాని, అమరావతే మా రాజధాని అని తెలుగు ప్రజలు స్పష్టంచేశారు" అని లోకేష్ ఉద్వేగంతో ప్రకటించారు.

### ప్రధాని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు

ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టీమ్-11 అనేక దుష్ప్రచారాలు చేసింది. ఇప్పుడు కూడా చేస్తుంది. మళ్లీ పొరపాటున అధికారంలోకి వస్తే మూడు రాజధానులు చేస్తామని ఇప్పుడు కూడా చెబుతున్నారు. వారి తప్పుడు ప్రచారం ఆంధ్ర రాష్ట్రానికి, అమరావతికి రావాల్సిన పెట్టుబడులు నెమ్మదించాయి. ఇప్పటికే చాలా నష్టపోయాం. మా భవిష్యత్తు ఏమిటని రైతుల్లో ఆందోళన వచ్చింది. అంధ్రప్రదేశ్‌కు అమరావతి ఏకైక శాశ్వత రాజధానిగా చట్టబద్ధత ఉండాలని రైతులంతా కోరారు. అందులో భాగంగా ఒక స్పెషల్ సెషన్ పెట్టుకుని, రోజంతా దీనిపై చర్చించాం. అమరావతే శాశ్వత రాజధానిగా ఉండాలని ఏక్రగీవంగా శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు చొరవచూపారు" అని మంత్రి లోకేష్ నేపథ్యాన్ని వివరించారు.

### యావత్ భారతదేశం అండగా నిలబడింది

ఒకే ఒక్క పార్టీ తప్ప మొత్తం భారతదేశం ఆంధ్ర రాష్ట్రానికి అండగా నిలబడింది. చాలామంది ఈరోజు రాజ్యసభలో మాట్లాడుతూ... అమరావతికి మద్దతివ్వడం ప్రారంభం మాత్రమే. అంతా ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలబడాలని, ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. అయిదేళ్లు చాలా నష్టపోయింది. టీమ్-11 పార్టీ మినహా మేమంతా అండగా ఉంటామని అన్ని పార్టీలు కలసికట్టుగా మద్దతునిచ్చాయి. బిజెపి, జనసేన, జెడియు, అటుపక్కన కాంగ్రెస్, టిఎంసి, ఆప్, ఎస్‌పి... అందరూ ముక్తకంఠంతో ఏపీ శాశ్వత రాజధాని అమరావతి అని మాట్లాడారు. ఈరోజు కూడా రాజ్యసభలో కరెక్టుగా 11 పార్టీలు మాట్లాడాయి. గత పాలకులు చేసిన పొరపాట్లకుగాను 11నెంబర్ వారిని వెంటాడుతోంది. ఒకపార్టీ మాత్రం వాకౌట్ చేసింది. అది ప్యాషనో, మరేమిటో సిసిడి (క్రెడిట్ చోరీ డిజార్డర్) ఉన్న వ్యక్తిని మీరంతా అడగాలి. మొత్తం భారతదేశం ఈరోజు ఆంధ్రులకు అండగా నిలబడింది. ఇందుకు రాష్ట్ర ప్రజలంతా గర్వపడాలి. మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. తప్పనిసరిగా అమరావతి పనులు పూర్తిచేస్తాం. ప్రధానిమంత్రి మోదీజీని తీసుకెళ్లి నూతన రాజధానికి రిబ్బన్ కటింగ్ చేయించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వపడేవిధంగా అమరావతిని అభివృద్ధి చేస్తాం. రాజధానితోపాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని లోకేష్ వివరించారు.

## ఆత్మ గౌరవం గెలిచింది

**రాజధానికి తిరుగులేని శాసనం దక్కింది**

**ఎక్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

*అమరావతి(చైతన్యరథం): 'అమరావతి ఆత్మగౌరవం గెలిచింది. పార్లమెంటు చట్టబద్ధతతో రాజధానికి నేడు తిరుగులేని శాసనం దక్కింది' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఈ చారిత్రక సందర్భంలో.. రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయుని పాలెం గ్రామానికి సతీసమేతంగా వెళ్లాను. దీపహారతి ఇచ్చి పుణ్యభూమికి సాష్టాంగ ప్రణామం చేశాను. ఈ సందర్భంగా నాడు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రైతులు చాలామంది నన్ను కలిసి నాటి సంగతులను గుర్తు చేశారు. ఉద్యమ శిబిరాల్లో రైతుల కన్నీళ్లు, ఉద్యమ ఘటనలు.. 1,631 రోజుల రైతులు, మహిళల వీరోచిత పోరాటాలు అన్నీ కళ్ళ ముందు కదలాడాయి. రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి ఎప్పుడు వెళ్లినా... మనసంతా భావోద్వేగంతో నిండిపోతుంది. రాజధాని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేయాలనే బాధ్యత నాపై ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూనే ఉంటాను. అమరావతి రైతులు చేసిన త్యాగానికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. అమరావతి చట్టబద్ధతకు ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా చేసిన సహకారం మరువలేం" అని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.*



అమరావతి ఆత్మగౌరవం గెలిచింది. పార్లమెంటు చట్టబద్ధతతో రాజధానికి నేడు తిరుగులేని శాసనం దక్కింది. ఈ చారిత్రక సందర్భంలో.. రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం గ్రామానికి సతీసమేతంగా వెళ్లాను. దీపహారతి ఇచ్చి పుణ్యభూమికి సాష్టాంగ ప్రణామం చేశాను. ఈ సందర్భంగా నాడు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రైతులు చాలామంది నన్ను కలిసి నాటి సంగతులను గుర్తు చేశారు. ఉద్యమ శిబిరాల్లో రైతుల కన్నీళ్లు, ఉద్యమ ఘటనలు.. 1,631 రోజుల రైతులు, మహిళల వీరోచిత పోరాటాలు అన్నీ కళ్ల ముందు కదలాడాయి. రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి ఎప్పుడు వెళ్లినా... మనసంతా భావోద్వేగంతో నిండిపోతుంది.

– చంద్రబాబు నాయుడు





# 'అమరావతి' బిల్లుకు రాజ్యసభ ఆమోదం

## ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పిన రాజ్యసభ ఛైర్మన్

న్యూఢిల్లీ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. అంతకుముందు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఎంపీ రేణుకా చౌదరి చర్చ ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైకాపా వాకౌట్ చేసింది. ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో బిల్లు ఆమోదం



పొందిన సందర్భంగా రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతికి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో అమరావతి చట్టబద్ధత బిల్లు చట్టంగా మారనుంది. మొత్తం 11 పార్టీలకు చెందిన 17మంది ఎంపీలు బిల్లుపై చర్చలో పాల్గొనగా.. 10 పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.

తొలుత -ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు గురువారం ఉదయం రాజ్యసభ ముందుకొచ్చింది. దీనిపై మధ్యాహ్నం ఒంటి గంటకు చర్చ చేపట్టనున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. రెండు గంటలపాటు సభలో చర్చించనున్నట్టు ప్రకటించారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే.



## వికసిత ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం

న్యూఢిల్లీ(చైతన్య రథం): రాజధాని కోసం 29వేలమంది రైతులు 33వేల ఎకరాలు ఇచ్చారని భాజపా రాజ్యసభ ఎంపీ కె లక్ష్మణ్ అన్నారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలుగన్నారని అన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకమని స్పష్టం చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరముందని అన్నారు. "రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా. అమరావతి బిల్లు



ఆమోదం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. తెలుగువారి కోసం ఆంధ్రరాష్ట్రం రావాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగంచేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చింది. దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు. అమరావతి రాజధాని సంకల్పం తీసుకొని ముందుకెళ్లారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని ప్రకటించారు. కానీ, జగన్.. మూడు ముక్కలాట ఆడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారు" అని లక్ష్మణ్ పేర్కొన్నారు.

## చరిత్రలో ప్రజారాజధానిగా అమరావతి గుర్తుంటుంది

న్యూఢిల్లీ (చైతన్య రథం): తెలుగు ప్రజలందరికీ ఇవాళ చరిత్రాత్మకమైన రోజని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. అనంతరం చర్చకు ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అనుమతించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఏపీ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది. మరో రాష్ట్రానికి అలా లేకుండా వదిలేయడంతో సమస్య మొదలైంది. విభజనకు వ్యతిరేకం కాదు కానీ.. జరిగిన విధానం సరిగా లేదు. రాష్ట్ర



విభజన దేశంలో తొలిసారి జరగలేదు. వాజపేయి హయాంలో మూడు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అప్పుడు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విభజన జరిగింది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటుంది. 5 కోట్ల మంది ఏపీ ప్రజలు సీఎం చంద్రబాబువైపు ఆశగా ఎదురుచూశారు. తెలుగు ప్రజలకు ఆయన ఎన్నో ఆకాంక్షలు, విజన్ కల్పించారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని ముందుకెళ్లారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములిచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల నాటకమాడింది. రాజధాని అమరావతి కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారు. గర్భిణులు అని కూడా చూడకుండా లాఠీలతో కొట్టించారు. అమరావతి మహిళలకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నా. 2014లోనే అసెంబ్లీలో అమరావతిపై ఏకగ్రీవ తీర్మానం జరిగింది. చరిత్రలో ఏ రాజధాని చూసినా నదీ తీర ప్రాంతాల్లోనే విలసిల్లాయి. కృష్ణా నదితీరంలో అమరావతి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది" అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

## చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయమే

న్యూఢిల్లీ (చైతన్య రథం): అమరావతికి చట్టబద్ధత బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టడం ఆ ప్రాంత రైతుల విజయమని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. బిల్లుపై నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. "ఏపీ రాజధానిపై



పన్నెండేళ్లుగా అస్పష్టత ఉంది. దీంతో పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదు. 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదు. కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే. ఇప్పటి వరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి" అని రేణుకా చౌదరి సభలో కోరారు.

## పవిత్రభూమిలో రాజధాని వర్ధిల్లుతుంది

న్యూఢిల్లీ (చైతన్య రథం): ఏపీ రాజధానిగా అమరావతికి పూర్తి మద్దతు ఇస్తున్నట్టు భాజపా రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. ఏపీకి మధ్యలో అమరావతి ఉంటుందని, పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుందని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాజధాని అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి. తెలుగు



రాష్ట్రాలకు కేంద్రం అనేక రకాలుగా నిధులు సమకూరుస్తోంది. హైదరాబాద్‌ను చంద్రబాబు అభివృద్ధి చేయడం అందరం చూశాం. అమరావతిని అభివృద్ధి చేయాలనే తపన ప్రధాని మోదీకి కూడా ఉంది. బలహీనవర్గాల రాజధానిగా రూపుదిద్దుకుంటుందన్న నమ్మకముంది. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా చేయడంలో చంద్రబాబు విజయం సాధిస్తారు. అనుకూలమైన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి చాలా ప్రయోజనకరం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సలహాలు, సూచనలు చేయాలని కోరుతున్నా. విశాఖ, విజయవాడ, తిరుపతివంటి పవిత్ర క్షేత్రాలు అభివృద్ధికి ప్రధాని సహకరిస్తున్నారు. రాజధాని అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉంది. రాజకీయ కోణంలో చూసి విమర్శలు చేయొద్దని సూచిస్తున్నా" అని కృష్ణయ్య అన్నారు.



**గ్రహణం వీడింది..**
**దీపాల సెల్ఫీలు పెట్టండి**

రాజధాని అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజారాజధానికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు. ఈ ఆనంద సమయంలో నేటి సాయంత్రం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను #APThanksIndia హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ధన్యవాదాలు తెలిపారు.



# గ్రహణం వీడింది..!

## మీడియా ప్రశ్నలకు లోకేష్ సమాధానం



న్యూఢిల్లీ (చైతన్య రథం): 'అమరావతికి చట్టబద్ధత' బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించిన అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్.. మీడియా ప్రశ్నలకు సంతోషంగా సమాధానాలిచ్చారు. జాతీయ మీడియా ఉత్సాహంగా ప్రశ్నలు అడుగుతుంటే.. లోకేష్ సావధానంగా సమాధానమిచ్చారు.

**లోక్ సభలో చర్చ టీవీలో చూశారు. రాజ్యసభ చర్చ ప్రత్యక్షంగా చూశారు. ఎలా ఫీలయ్యారు?**

అపోహలు తొలగిపోయాయి. రైతులు, మహిళలు చేసిన పోరాటం ఫలించింది. ఇక అభివృద్ధి దిశగా ముందుకెళ్లబోతున్నాం. నాకు చాలా ఆనందంగా ఉంది. అందుకే ఎంపీలంతా నిలబడి పార్లమెంటుకు నమస్కరించారు. అమరావతిని, 5కోట్ల ఆంధ్రులను కాపాడింది పార్లమెంటే.

**దేశంలోని అన్ని పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి కాబట్టి, భవిష్యత్తులో దీనిని కదల్చడానికి అవకాశం లేదని అనుకోవచ్చా?**

నూటికి నూరుశాతం. నేను చెప్పిన మాటలను డేట్, టైమ్ రాసిపెట్టుకోండి. యావత్ భారతదేశం ఐదు కోట్ల ఆంధ్రుల కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి నినదించింది. ఇక ఎవరూ రాజధానిని తాకలేరు.

**తాామువస్తే రాజధానిని మారుస్తామని జగన్ అంటున్నారు కదా?**

నిన్న ఆయన ప్రెస్‌మీట్ చూసి నాకు డౌటొచ్చింది. నేనే కష్టపడ్డాను. పార్లమెంటుకు బిల్లు తీసుకువచ్చానని అంటాడేమోనని అనుకున్నా. ఎందుకంటే ఆయనకు క్రెడిట్ చోరీ



డిజార్డర్ అనే జబ్బుంది. ఆర్సెలర్ మిట్టల్ ప్లాంటు విషయంలో ఆయన చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనం. తొలుత ఆ పరిశ్రమ యాజమాన్యం వేరే రాష్ట్రానికి కమిట్ అయింది. లోకేష్ ప్రజలను మోసగిస్తున్నాడని నా పేరును ప్రస్తావిస్తూ చెప్పారు. అదే వ్యక్తి ఫౌండేషన్ తర్వాత దావోస్‌లో నేనే మాట్లాడి ఆ కంపెనీని తీసుకొచ్చానన్నారు. ఆయనను ఏమనాలో అర్థంకావడం లేదు. ఇక ఎట్టి పరిస్థితుల్లో ఆయన అధికారంలోకి రాడు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. సుదీర్ఘంగా ఒకేపార్టీ అధికారంలోకి ఉండటంవల్లే ఈరోజు గుజరాత్ ఎంతో అభివృద్ధి చెందింది. ఒడిశాలో కూడా అదే జరిగింది. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి కూడా ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. 21నెలల్లో ఎన్ని పరిశ్రమలు ఏపీకి తెచ్చామో చూడండి. ఇంతలా పెట్టుబడులు వస్తాయని ఎవరైనా ఊహించారా? కాగ్నిజెంట్, గూగుల్, టిసిఎస్, ఇన్ఫోసిస్, సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, ఏసీలు తయారుచేసే కంపెనీలు తీసుకొచ్చాం. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను తెచ్చాం. ఇంకా అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. ఇవన్నీ రావడానికి మాకు ఒక బ్రాండ్ ఉంది. ఆ బ్రాండ్ పేరే చంద్రబాబునాయుడు.

**జగన్ చెబుతున్న మావిగన్‌పై మీ అభిప్రాయం ఏమిటి?**

ఆయన వైజాగ్‌లో ఉందామని ఇల్లు కట్టడానికి ప్రయత్నించాడు. దానిని కూడా సరిగా



పూర్తిచేయలేక పోయాడు. కేవలం ఒక్క ఇల్లు కట్టలేని వ్యక్తి రాజధాని నిర్మిస్తారా? అయిదేళ్లలో ఆయన రాష్ట్రంలో కనీసం ఒక్క రోడ్డయినా వేశారా? కనీసం గోతులైనా పూడ్చారా? అటువంటి వ్యక్తి ప్లాన్ బి, ప్లాన్ సి, ప్లాన్ డి అంటే ఎవరు నమ్ముతారు. మాది ఒకే ప్లాన్... అది అమరావతి మాత్రమే, అది మారే ప్రసక్తే లేదు.

**పార్లమెంటులో ఇన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తాయని ఊహించారా?**

ఆ క్రెడిట్ అంతా ఎన్డీయే పార్లమెంటరీ పార్టీకే దక్కుతుంది. మా కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత కృష్ణ, హరీష్ తదితర సభ్యులంతా కలసికట్టుగా ప్రతిపార్టీతో సంప్రదించారు. అమరావతి మద్దతు ఎందుకు ఇవ్వాలో అర్థమయ్యేలా వివరించారు. అమరావతి రైతులు పడిన కష్టాలు, అవమానాలు ఇక్కడ చాలామందికి తెలియదు. మా



సభ్యులంతా మాట్లాడి పార్లమెంటులో చైతన్యం తెచ్చారు. ఇటీవల ఏ విషయంలోనూ పార్లమెంటులో ఏకాభిప్రాయం రాలేదు. కేవలం ఒకేఒక పార్టీ మినహా భారతదేశం మొత్తం మాకు అండగా నిలబడింది. టీడీపీ పార్లమెంటు సభ్యులంతా చాలా కష్టపడ్డారు.

**ఈరోజు ప్రధానిమంత్రిని కలిసి ఏం మాట్లాడారు?**

నేను ప్రధానమంత్రితో ఒక్కటే చెప్పాను. ఈరోజు అమరావతి రైతులు హాయిగా నిద్రపోగలుగుతున్నారు. ఆయన కృషి, ప్రోత్సాహంవల్ల బిల్లు ఆమోదం పొందింది. 5 కోట్ల ఆంధ్రుల తరపున ధన్యవాదాలు తెలిపాను. ప్రధాని అందిస్తున్న సహకారంవల్ల అమరావతి, పోలవరం, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్‌వంటి అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయి. ప్రధాని స్పందిస్తూ వ్యక్తులు, అధికారం శాశ్వతంకాదు, వ్యవస్థ శాశ్వతం. ఆ వ్యవస్థను మనం పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలి. వ్యవస్థలు దెబ్బతింటే దేశం దెబ్బతింటుంది. ఇది కరెక్టుకాదని చెప్పారు. భోగాపురం ఎయిర్ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. మీరు రావాలని కోరగా, తప్పనిసరిగా వస్తానని చెప్పారు. మా ఎంపిలందరితో ప్రధాని ఈరోజు ఫోటోలు



దిగారు. మీరంతా హ్యాపీగా ఉన్నారా? అని అడిగారు. ఆంధ్రరాష్ట్రం, ఆంధ్రరాష్ట్ర ప్రజలు, అమరావతి రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పాం. 2014లో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉండి ఏపీకి ప్రచారానికి వచ్చినపుడు ఆయన బిడ్డను బతికించారు. తల్లిని చంపేశారన్నారు. ఇప్పటికీ ఆయన ఆ మాటలను గుర్తుపెట్టుకున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సొంతకాళ్లపై నిలబడేవరకు ఆదుకోవాలని ఆయన భావిస్తున్నారు. చంద్రబాబు టెక్నాలజీలో వెరీ గుడ్. ఆయన అనుకుంటే ఏదైనా సాధిస్తారు. ప్రాజెక్టులన్నీ గ్రౌండ్ చేస్తే దేశానికి తిరిగి మీరు కంట్రిబ్యూట్ చేయగలుగుతారని చెప్పారు. ఎకనమిక్ యాక్టివిటీస్ వేగవంతంచేసి ముందుకెళ్లాలని సూచించారు. గతంలో అమిత్‌షాను కలిసినపుడు కూడా ఆయన నాకు ఇదే చెప్పారు.

**అమరావతిలో ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ సిటీ పనులు ఎప్పటినుంచి ప్రారంభిస్తారు?**

స్పోర్ట్స్ సిటీ పనులు వెంటనే ప్రారంభిస్తాం. ఎయిర్‌పోర్టుకు సంబంధించిన పనులపై దృష్టి సారించాం. ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసు కెళ్తాం. నరేంద్ర మోదీ స్టేడియం ఒక్కటే ఉంటుంది. దానితో ఎవరూ పోటీపడలేరు. మరో దానిని సృష్టించడం సాధ్యంకాదు. అయితే మేము కూడా ఒక వరల్డ్ క్లాస్ స్టేడియం నిర్మిస్తాం.

**పార్లమెంటు వేదికగా వైసీపీ చేసిన ఆరోపణలను ఏవిధంగా తిప్పకొట్టబోతున్నారు?**

ఆరోపణలు చేసిన వారిని నేను సూటిగా ఒక విషయం అడగాలని అనుకుంటున్నా. ఒక వ్యక్తి బతకడానికి రూ.700 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టారే. అప్పుడు వారికి అధికంగా ఖర్చుచేస్తున్నామనే ఆలోచన రాలేదా? చదరపు అడుగు 4 వేల డిస్కషన్ అప్పుడు ఏమైంది? రుషికొండ ప్యాలెస్‌కు రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు. ఎన్‌జిటి మాపై మరో రూ.200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. వారు మాకు నీతులు చెబుతారా? మేం ముఖ్యమంత్రి కోసం ఇల్లు కట్టడం లేదు. మేం రాజధాని కట్టేది వ్యక్తుల కోసం కాదు, 5 కోట్ల ఆంధ్రుల కోసం రాజధాని నిర్మిస్తున్నాం. జగన్ ఏపీకి ఒకసారి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరం. ఆయనకు ఏ విషయంపైన కనీస అవగాహన లేదు. జాతీయ రహదారి, అమరావతి రహదార్లను పోల్చి ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. 8 లైన్ల రహదార్ల నిర్మాణంలో మేం ఎన్‌హెచ్ఎఐతో సమానంగానే ఖర్చు చేస్తున్నాం. అయితే 2లైన్ల రోడ్లను అమరావతిలో 8 లైన్ల రోడ్లతో పోల్చి ఎక్కువ ఖర్చు చేస్తున్నామని ఎలా చెబుతారు?



కనీసం కామన్ సెన్స్ ఉండాలి కదా? 2014-19 మధ్య వేసిన రోడ్లపై ఒక్క గొయ్యి కూడా పడ లేదు. ముందుచూపుతో అత్యుత్తమ ప్రమాణాలతో నిర్మించాం. ప్రపంచస్థాయి రాజధాని నిర్మించి తీరుతాం. 30లక్షలమంది వచ్చి అక్కడ నివసించినా సరిపోయే విధంగా రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు నిర్మిస్తున్నాం. భవిష్యత్తులో మెట్రో పెట్టడానికి కూడా అవకాశం ఉండేవిధంగా ప్రణాళికలు రూపొందించి రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇప్పుడున్న వైసీపీ నేతలే 5 వేల ఎకరాల ఎయిర్ పోర్టు అవసరమా అని ప్రశ్నించారు. ఇప్పుడు హైదరాబాద్ ఎయిర్ పోర్టు చూడండి. ఇదే విజనరీకి, ప్రిజనరీకి మధ్య ఉన్న వ్యత్యాసం. 5 కోట్ల ఆంధ్రులు ఈ విషయాన్ని గమనించాలి.

**అమరావతి తొలిదశ పనులు ఎప్పుడు పూర్తిచేయబోతున్నారు?**

రెండేళ్లలో పూర్తిచేస్తాం. పోలవరం కూడా ముఖ్యమంత్రి చెప్పిన విధంగా నిర్ణీత సమయంలోపే పూర్తవుతుంది. ఆ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలకు ప్రధాని నరేంద్రమోదీని పిలుస్తాం. ఏం పేరు పెట్టాలన్నది ముఖ్యమంత్రి నిర్ణయిస్తారు.



దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు నిలబడింది. వైసీపీ మాత్రం మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాజధాని అమరావతికి వ్యతిరేకమని పారిపోవడం దౌర్భాగ్యం, సిగ్గుచేటు. ఐదేళ్లు అధికారంలో ఉండి.. అమరావతిని పీకనొక్కి హత్యచేసిన ఘాతుకులు.. అమరావతిని 'బజారు బతుకు'తో పోల్చి రాష్ట్ర ప్రజలనే తీవ్ర అవమానాలకు గురిచేసిన పాతకులు.. -అమరావతికి మేము వ్యతిరేకం కాదంటూ 'మడత నాల్క' మాటలు మాట్లాడితే నమ్మడానికి ఏపీవాసులు పిచ్చోళ్లు కాదు.







# అమరావతికి చట్టబద్ధత.. కేంద్రం నిబద్ధత

**ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్య రథం): ఐదుకోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజారిటీతో పార్లమెంటు ఆమోదం లభించడానికి కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ఏపీ విద్యా- ఐటీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో చేసి పంపిన తీర్మానంపై లోక్‌సభలో సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం అమరావతి బిల్లును ఆమోదించారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంవైపు నిలిపి అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీని పార్లమెంటు హాలులో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆగమేఘాలపై ఢిల్లీ వచ్చిన మంత్రి లోకేష్.. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. అనంతరం గురువారం ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభ ఆమోదంపై ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కేంద్ర ప్రభుత్వం చూపిన నిబద్ధతను మంత్రి ప్రశంసించారు.



పార్లమెంట్‌లో ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌ను కలిసిన విద్య, ఐటి మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ ఎంపీలు.



పార్లమెంట్‌లో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును కలిసిన విద్య, ఐటి మంత్రి నారా లోకేష్.



బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను కలిసి..
అమరావతికి చట్టబద్ధత కల్పించడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన లోకేష్.

# అమరావతి.. అన్ స్టాపబుల్

**ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది చారిత్రాత్మక ఘట్టం**

**ఈ ఘన విజయం అమరావతి రైతులకే అంకితం**

**సుస్థిరత, రాష్ట్ర ప్రగతి, అభివృద్ధికి.. కొత్త నాంది**

**ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు**

**ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం.. రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026' ఏకగ్రీవంగా ఆమోదం పొందటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించిందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలు నేడు దేశ రాజధానిలో ప్రతిధ్వనించాయన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. అమరావతి ప్రస్తానంలో ప్రధాని మోదీ ప్రతీ కీలక ఘట్టంలోనూ అండగా నిలిచారని గుర్తు చేశారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేయటంతోపాటు, 2025 మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులను కూడా ప్రధాని చేతుల మీదుగానే ప్రారంభించుకోవడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. అమరావతికి వెన్నుదన్నుగా నిలిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వానికి, రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, పార్లమెంటు సభ్యులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేక అనేక సవాళ్లను, అనిశ్చితిని ఎదుర్కొందని... అలాంటి క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అమూల్యమైన త్యాగం, వారి పట్టుదల, నమ్మకం రాజధాని కలను సజీవంగా ఉంచాయని కొనియాడారు. ఈ చారిత్రక విజయాన్ని అమరావతి రైతులకు అంకితం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అమరావతిని ఏకైక ప్రజా రాజధానిగా పేర్కొంటూ పార్లమెంట్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో ఒక కొత్త శకానికి నాంది పలికిందన్నారు. రాజధానిగా అమరావతి హోదా ఇక సుస్థిరం. దీనిపై ఇక ఎటువంటి అనుమానాలకు, చర్చలకు తావులేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం పేర్కొన్నారు. దేశానికే అమరావతి ఒక అద్వితీయమైన భవిష్యత్ నగరంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అమరావతి ద్వారా లభించే ఈ స్థిరత్వం ప్రతి ఆంధ్రుడిలో కొత్త విశ్వాసాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# మంగళగిరి శాలువాతో ప్రధాని మోదీకి సత్కారం..

**కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేష్!**

**అమరావతి సంస్కృతి, హస్తకళకు దేశ రాజధాని సాక్షిగా గౌరవం**

న్యూఢిల్లీ (చైతన్య రథం): "ఐదు కోట్ల ఆంధ్రుల దశాబ్దాల నిరీక్షణకు, వేలాది రైతుల త్యాగానికి ఎట్టకేలకు ఒక చట్టబద్ధమైన విజయం లభించింది. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంటులో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అధ్యాయం. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన తరుణంలో, రాష్ట్ర విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో ఒక ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. తనను గెలిపించిన రాజధాని ప్రాంతంలోని మంగళగిరి నియోజకవర్గ నేతన్నల నైపుణ్యానికి ప్రతీకగా, అత్యంత నైపుణ్యంతో నేసిన మంగళగిరి చేనేత శాలువాతో ప్రధాని మోదీని లోకేష్ ఘనంగా సత్కరించారు. మన సంస్కృతిని, హస్తకళను దేశ రాజధాని నడిబొడ్డున గౌరవించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఏపీ అసెంబ్లీ పంపిన తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరిగింది. దేశంలోని అన్ని పార్టీలను అమరావతివైపు నిలిపి, బిల్లుకు చట్టబద్ధత వచ్చేలా చేసిన ప్రధాని వ్యూహాన్ని లోకేష్ కొనియాడారు. బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి లోకేష్ హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని, కూటమి పార్టీల ఎంపీలను అభినందించారు. "ఇచ్చిన మాటకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వం అమరావతికి అండగా నిలిచింది" అని లోకేష్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గతంలో అమరావతి విషయంలో ఏర్పడిన అనిశ్చితికి ఈ బిల్లుతో తెరపడింది. పార్లమెంటు సాక్షిగా జరిగిన ఈ ఆమోదం, అమరావతి నిర్మాణానికి అడ్డంకులు తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోలేని విధంగా బలమైన పునాది వేసింది."ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరింది. అమరావతి అంటే కేవలం నగరం కాదు, అది ఆంధ్రుల ఆత్మగౌరవం. ఆ ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేసిన ప్రధానికి ధన్యవాదాలు." అని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ విజయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుందని వ్యాఖ్యానించారు.





అమరావతి చట్టబద్ధత బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన వెంటనే గ్యాలరీలో లేచి నిలబడి కృతజ్ఞతగా రాజ్యసభకు రెండు చేతులెత్తి నమస్కరించడం మంత్రి లోకేశ్ సంస్కారానికి నిలువుటద్దం. అమరావతి చట్టబద్ధతకు ఒక్క వైసీపీ తప్ప యావత్ భారత రాజకీయ పార్టీలు ఆమోదం తెలుపడంతో మంత్రి లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న సమయంలోనే అవకాశం కుదిరిన అందుబాటులోవున్న ఎంపీలను, మంత్రులను ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు చెప్పడం -రాష్ట్రం మర్యాదను శిఖరాగ్రానికి చేర్చడం.





# రాజధాని అమరావతి అజేయం

## పార్లమెంట్ ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందటం శుభపరిణామమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభలు అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో రాష్ట్ర ప్రజలందరూ సంబరాలు చేసుకొనే ఆనందకర తరుణం వచ్చిందన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఇకపై రాజధానిగా అమరావతి అజేయం. ఈ బిల్లుకు మద్దతు పలికిన పక్షాలకు, రాజ్యసభ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నా. ఎవరో వచ్చి ఏదో చేస్తారనే అనవసర అపోహలను రాష్ట్ర ప్రజలందరూ విడిచిపెట్టేయాలి. రాష్ట్రానికి రాజధాని నగరం ఉండటమే ఇష్టం లేనివాళ్ళు చేస్తున్న వ్యాఖ్యలను ప్రజాలెవరూ పట్టించుకోవలసిన అవసరం లేదు. అలాంటి వ్యాఖ్యల ద్వారా సదరు



వ్యక్తుల నైజం మరోమారు బయటపడింది. అమరావతిలో అభివృద్ధి కార్యకలాపాలు ఇప్పటికే వేగవంతం అయ్యాయి. ఈ రాజధానిని ప్రతి ఒక్కరూ తమదిగా భావించే విధంగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకొంది. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ముందుకు తీసుకువెళ్లడంతోపాటు, రాజధాని నగర అభివృద్ధికి బలమైన తోడ్పాటు ఇస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షాకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నా. పార్లమెంట్ ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదం తరుణంలో రాష్ట్రంలో కూటమి పక్షాలుచేసే సంబరాల్లో భాగస్వాములు కావాలని జనసేన నాయకులు, శ్రేణులకు పిలుపునిస్తున్నా. మన రాజధాని అమరావతి కోసం తోడ్పాటు ఇచ్చిన నరేంద్ర మోదీకి, అపార అనుభవంతో రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళ్తున్న చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియచేస్తూ -ప్రతి ఒక్కరూ తమ ఇళ్లముందు, పార్టీ కార్యాలయాలవద్ద దీపాలు వెలిగించాలని కోరుతున్నా" అని పేర్కొన్నారు.

# పోరాటాలు.. పొల్లుపోలేదు!

## 'అమరావతికి చట్టబద్ధత'పై మంత్రి మనోహర్ హర్షం

అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో తిరుగులేని శాసనం చేశారని.. ఇది ప్రజా సంకల్పానికి దక్కిన గౌరవమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం వద్ద నిర్వహించిన 'అమరావతికి దీపహారతి' కార్యక్రమంలో గురువారం రైతులతో కలిసి సతీసమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో -అమరావతిపై జనసేన నేత మనోహర్ మాట్లాడారు. ఈ ప్రాంతం ఎంతో చరిత్ర కలిగినదని, అమరావతి అభివృద్ధికి ప్రజలంతా ఆశగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి ఉండాలన్నదే పవన్ కళ్యాణ్ ఆలోచన మరియు జనసేన పార్టీ సిద్ధాంతమని స్పష్టం చేశారు. గతంలో రాజధాని కోసం రైతాంగంతో కలిసి తాము సుదీర్ఘ పోరాటం చేశామని గుర్తు



చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుండి అమరావతి కోసం నిలబడినందుకు మరియు స్ఫూర్తినిచ్చినందుకు ముఖ్యమంత్రికి, వారి సతీమణి భువనేశ్వరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం నిలబడతామన్న బాధ్యతను తాము ఎప్పటికీ వదలమని, ప్రతి రోజూ ఈ అభివృద్ధిని పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు..

అమరావతి విజయోత్సవ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ... "ఈరోజు అమరావతికి లభించిన చట్టబద్ధత వెనుక ఎందరో రైతులు, ప్రజల కష్టాలు, కన్నీళ్లు, పోలీస్ అరెస్టులవంటి త్యాగాలున్నాయి. దేశ చరిత్రలోనే ఏ రాజధాని విషయంలోనూ జరగని విధంగా, పార్లమెంట్‌లోని అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి అమరావతికి మద్దతు తెలపడం ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2019-2024 మధ్య కాలంలో అనేక అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొని కూడా రాజధాని కోసం పట్టుదలతో నిలబడ్డారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన నాటినుండి నేటివరకు అమరావతి అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర ఎమ్మెల్యేల కృషినీ ప్రశంసించారు. అమరావతి కేవలం 29 గ్రామాల ప్రజలదే కాదు, ఇది దేశవ్యాప్త పవిత్ర జలాలు, మట్టితో నిర్మితమైన "ప్రజల రాజధాని" అని, భవిష్యత్తులో ఇది పర్యాటక, పరిశ్రమల హబ్‌గా విరాజిల్లుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



# పోరాడాం! సాధించాం!!

- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించటంపై రాజధాని ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.
- రాజధానిలోని ఉద్దండరాయునిపాలెంకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు.
- నాడు అమరావతి రైతులు, మహిళల ఉద్యమ శిబిరాలకు వెళ్లిన చంద్రబాబు సతీమణి భువనేశ్వరి.
- ఉద్దండరాయునిపాలెంలోనే 2015లోనే రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ.
- చంద్రబాబు దంపతులకు అప్యాయంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు, మహిళలు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు
- ప్రజా వేదికతో విధ్వంసాన్ని మొదలుపెట్టి.. అమరావతిని ధ్వంసం చేశారు.
- దానిని అడ్డుకుంటూ రాజధాని రైతులు, మహిళలు వీరత్వం చూపారు.
- అమరావతి రైతులు, మహిళల ఉద్యమ శిబిరాలకు నాడు సతీసమేతంగా వచ్చా.
- రైతుల ఉద్యమం చూసి భువనేశ్వరి చలించిపోయారు..
- ఉద్యమానికి సంఘీభావం తెలిపి చేతికున్న రెండు బంగారు గాజులూ ఇచ్చారు.
- భువనేశ్వరీ ఒక్కరే కాదు...
  రాష్ట్ర ప్రజలు, రాష్ట్రేతరులు ఉద్యమానికి అండగా నిలిచారు
- అమరావతి ఉద్యమం కోసం నేను స్వయంగా జోలె పట్టాను.
- మీ ఉద్యమంలో పాల్గొనేందుకు ముళ్లకంచెలు దాటి పవన్ కళ్యాణ్ వచ్చారు.
- 1631 రోజులు ఉద్యమం ఓ చరిత్ర...
- వీరోచితంగా పోరాడి రాజధాని అమరావతి సాధించుకున్నాం
- న్యాయస్థానం టు దేవస్థానం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.
- 2024లో కూటమికి అద్భుత విజయం అందించారు...
- ఇప్పుడు రాజధానికి చట్టబద్ధత కలిగింది.
- ఆదర్శ రాజధాని తెలుగు జాతి గుండె, జాతి గౌరవం అమరావతే
- ఓ ప్రాజెక్టుకు రెండుసార్లు ప్రధాని రావడం అమరావతి విషయంలోనే జరిగింది.
- నిర్మాణాలు పూర్తయ్యాకు మరోమారు ప్రధాని ప్రారంభోత్సవాలకు వస్తారు.
- అమరావతికి శాశ్వతత్వం తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది.
- పార్లమెంటులో చేసిన చట్టాన్ని ఎవరూ మార్చలేరు.
- ఇప్పటి వరకు రాష్ట్రానికి అడ్రస్ లేదు.. ఇప్పుడు మనకొక అడ్రస్ వచ్చింది.
- పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ(సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవ ఆమోదం చారిత్రాత్మకం.
- ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది..
  అమరావతికి లభించిన గౌరవం ప్రతీ ఆంధ్రుడిది.
- ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు..
- 2015లో రాజధానికి శంకుస్థాపన, 2025లో పునర్నిర్మాణం...
  ప్రధాని మోదీ చేతుల మీదుగానే.
- కేంద్ర ప్రభుత్వం సహా హోంమంత్రి అమిత్‌షా పూర్తిగా సహకరించారు.
- పార్లమెంటులో ఈ బిల్లుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు.
- ఈ విజయం అమరావతి రైతులకు అంకితం.
- రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేం.
- అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని.
- రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావులేదు.
- రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు.
- ఏపీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది.
- ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్.
- దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుంది.
- అమరావతి సుస్థిరతతో నూతన శకం ఆరంభమైంది.



ఇది ఉద్విగ్న క్షణం... కలలు నిజమైన క్షణం... ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన అపురూప క్షణం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం వరకు, భారత ప్రజాస్వామ్య గొంతుకలన్నీ ఏకగ్రీవంగా అమరావతే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అంటూ ముక్తకంఠంతో నినదించిన క్షణం.

జై అమరావతి... జై ఆంధ్రప్రదేశ్... జై భారత్...



# అజేయ అమరావతి















అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో తిరుగులేని శాసనం చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మిక్కిలి సంతోషించారు. ఇది ప్రజా సంకల్పానికి దక్కిన గౌరమని హర్షం వ్యక్తం చేశారు. అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడంపై -రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా ఉత్సాహం కనిపించింది. ఈ సందర్భంగా గురువార రాత్రి -రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం వద్ద 'అమరావతికి దీపహారతి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా రైతులతో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. అమరావతి వైభోగం.. విధ్వంసం.. ఇప్పుడు రానున్న మహావైభోగ ఘట్టాలను వివరించారు. రాజధానికి శంకుస్థాపన జరిగిన పవిత్ర స్థలం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణమిల్లారు. శంకుస్థాపన శిలాఫలకాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి.. వేదపండితుల నుంచి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ సందర్భంగా దీపహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు... సాధించిన విజయంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, నారాయణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్యేలు, రైతులు -ముఖ్యమంత్రి దంపతులవెంట ఉన్నారు.













అమరావతి చట్టబద్దత బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన వెంటనే రాజ్యసభ గ్యాలరీనుంచి సభకు కృతజ్ఞతా నమస్కారం చెబుతున్న లోకేశ్.




*పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కుమారుడికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తెతో జరిగిన వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నూతన వధూవరులు జనార్ధన్‌రెడ్డి, సనాతనిని ఆశీర్వదించి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.*



# ఉద్యోగులకు జాక్‌పాట్!

- **రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్**
- **నిధుల లభ్యతమేరకు పెండింగ్ క్లియర్ చేయాలని ఆదేశం**
- **చిన్న కాంట్రాక్టర్లకు పెద్దపీట వేయాలని సీఎం సూచన**
- **ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వంనుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈమేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏమేరకు అమలు చేశారని అడిగారు. సీఎం సూచనల మేరకు కసరత్తు చేశామని... నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్లమేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని.. మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్దమొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతనుబట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈక్రమంలో గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇక ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరీయల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా సీఎం ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.



## తక్కువ సమయంలోనే
# డయాఫ్రం వాల్ నిర్మాణం

**ఇరిగేషన్ శాఖకు ప్రశంసలు**

**ఎక్స్‌లో సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తైందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించాం. డయాఫ్రమ్ వాల్ పూర్తికావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు వేగవంతమవుతాయి. ఇప్పటికే ప్రకటించినట్టు అన్ని పనులు పూర్తి చేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.



ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టీమ్-11 అనేక దుష్ప్రచారాలు చేసింది. ఇప్పుడు కూడా చేస్తుంది. మళ్లీ పొరపాటున అధికారంలోకి వస్తే మూడు రాజధానులు చేస్తామని ఇప్పుడు కూడా చెబుతున్నారు. వారి తప్పుడు ప్రచారం ఆంధ్ర రాష్ట్రానికి, అమరావతికి రావాల్సిన పెట్టుబడులు నెమ్మదించాయి. ఇప్పటికే చాలా నష్టపోయాం. మా భవిష్యత్తు ఏమిటని రైతుల్లో ఆందోళన వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ఏకైక శాశ్వత రాజధానిగా చట్టబద్ధత ఉండాలని రైతులంతా కోరారు. అందులో భాగంగా ఒక స్పెషల్ సెషన్ పెట్టుకుని, రోజంతా దీనిపై చర్చించాం. అమరావతే శాశ్వత రాజధానిగా ఉండాలని ఏకగ్రీవంగా శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు చొరవచూపారు.

– నారా లోకేష్





# అమరావతి అజేయం..

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంబరాన్ని అంటిన సంబరాలు



మంగళగిరి (చైతన్య రథం): ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ.. పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలపడంతో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు అంబరమంటాయి. పార్టీ ముఖ్య నేతలు కేక్‌లు కట్ చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. దీపాలు వెలిగించి రైతుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించడంతో మనం ఒంటరి వాళ్లం అయ్యాం. తరువాత రాజకీయ చతురత కలిగిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి అమరావతిని రాజధానిగా ప్రకటించి అనేక అభివృద్ధి పనులు చేశారు. ప్రపంచ చరిత్రలో తొలిసారిగా రాజధాని కోసం రైతులు వేల ఎకరాల భూములిచ్చి రాష్ట్ర భవిష్యత్‌కు పునాదులు వేశారు. ప్రజా రాజధాని కోసం రైతులు పోరాటం మరచిపోలేనిది. దేశంలో అన్నీ రాజకీయ పార్టీలు ఈరోజు అమరావతికి అనుకూలంగా ఉంటే.. కేవలం వైసీపీ పార్టీ మాత్రమే వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు.

కార్యక్రమంలో శాసన పరిషత్ మాజీ చైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ..



ఆనాడు మూడు రాజధానుల బిల్లు సెలక్ట్ కమిటీకి పంపడంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. వైసీపీ సభ్యులు తనను ఆనాడు మానసికంగా వేధించి, అసభ్య పదజాలంతో సభలో దూషించారని తెలిపారు. ఆనాటి సభలో ఎదుర్కొన్న ఇబ్బందులు, అవమానాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ.. భవిష్యత్‌తరాల ఉద్యోగ కల్పవల్లి అమరావతి అని కొనియాడారు. రాష్ట్ర ప్రగతికి దిక్సూచిగా ప్రజా రాజధాని నిలుస్తోందని వ్యాఖ్యానించారు. విభజన చట్టంలో కూడా ఒకే రాజధాని అనే పదం ఉందన్నారు. 2022లో ఏపీ హైకోర్టు కూడా అమరావతే ఏకైక రాజధాని ఉంటుందని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అమరావతి చట్టబద్ధతతో జగన్‌లాంటి వ్యక్తులు అమరావతిలో ఒక్క ఇటుక కూడా కదిలించలేరని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలను రెచ్చగొట్టే జగన్‌రెడ్డిలాంటి వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని ధ్వజమెత్తారు.



ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సంక్షోభంలో పడిన ప్రతీసారి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి సంక్షోభంనుంచి గట్టెక్కిస్తున్నారని పేర్కొన్నారు. 2014లో అమరావతి రాజధానికి అనుకూలంగా మాట్లాడిన జగన్మోహన్‌రెడ్డి.. 2019లో అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విద్వేషం రెచ్చగొట్టారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ.. మూడు రాజధానుల బిల్లు సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న తాను ఎదుర్కొన్న భయంకరమైన ఘటనలను గుర్తు చేసుకున్నారు. నాడు వైసీపీ సభ్యులు సభలో మైక్‌లు కట్ చేసి వీడియో ప్రచారాలు నిలిపి వేసి మూడు రాజధానుల బిల్లు చట్టం చేయాలని చూశారని పేర్కొన్నారు.



కార్యక్రమంలో మిగతా నాయకులు మాట్లాడుతూ అమరావతి రైతుల త్యాగాలు, మహిళల పోరాటాలను గుర్తు చేసుకున్నారు. చంద్రబాబు నాయుడులాంటి విజన్ ఉన్న నాయకుడితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అమరావతిలో జగన్‌లాంటి వ్యక్తులు ఒక్క ఇటుకు కూడా కదిలించలేరని తెలిపారు.

కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం, నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి, పార్టీ ఎన్నారై విభాగం చప్పిడి రాజశేఖర్, మైనారిటీ కమిషన్ చైర్మన్ షేక్ ముస్తాక్ అహ్మద్, పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









*2019 ఎన్నికలకు ముందు మేము చాలా స్పష్టంగా ప్రజలకు చెప్పాం. పొరపాటున ప్రభుత్వం మారితే అమరావతి రాజధానిగా ఉండదు, తరలిస్తారని చెప్పాం. ఆనాటి ప్రతిపక్షనేత, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ తాను ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను. రాజధానిని ఎక్కడకూ తీసుకెళ్లనని చెప్పి ప్రజలను మోసగించారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిపై అనేక ఆరోపణలు చేసి మూడుముక్కలాట మొదలుపెట్టారు. అలా అమరావతి విధ్వంసానికి పాల్పడ్డాడు. మళ్లీ మనం అమరావతిని సాధించుకున్నాం. శాశ్వత రాజధానిగా గెలుచుకున్నాం. ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలు గెలిచిన రోజు. అమరావతి రైతులు అసాధారణ విజయం సాధించిన రోజు... అమరావతి మహిళల అద్వితీయ గెలుపు రోజు..*

*– నారా లోకేశ్*







# ‘అమరావతి’ దీపాలు వెలిగించిన పల్లా

### కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి సంబరాలు

గాజువాక (చైతన్య రథం): అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి సామూహిక ఆనందోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని–ఒకే రాజధాని, ఒకే నినాదం” అని ఉద్ఘాటించారు. తద్వారా ఏకీకృత రాజధానిపై పార్టీకి ఉన్న అచంచలమైన వైఖరిని నొక్కి చెప్పారు. అమరావతి తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, ఆకాంక్షలకు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. ప్రజాభావానికి న్యాయం చేకూర్చే ఈ శాసనపరమైన ఆమోదాన్ని ఒక చారిత్రాత్మక మైలురాయిగా ఆయన పేర్కొన్నారు. నూతన నిబద్ధతకు పిలుపునిస్తూ, ఆశయం, పరిపాలనా దార్శనికత రెండింటినీ ప్రతిబింబించేలా అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని శ్రీనివాసరావు కోరారు. ‘అమరావతికి చట్టబద్ధత’ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందేందుకు సహకరించిన ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, ఎంపీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్, తెలుగుదేశం పార్లమెంటరీ కమిటీ చేసిన కృషికి అభినందనలు తెలిపారు.

## రైతుల పోరాటం గెలిచింది..

# అమరావతి శాశ్వతంగా నిలిచింది

### అనకాపల్లిలో మంత్రి కొల్లు రవీంద్ర సారధ్యంలో భారీ ర్యాలీ



అనకాపల్లి (చైతన్య రథం): పార్లమెంటు ఉభయ సభలు అమరావతి బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం రాష్ట్ర ప్రజలు, రైతుల విజయమని గనులు, భూగర్భ వనరులు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి పట్టణంలోని జనసేన కార్యాలయం నుంచి మహిళలు, యువత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...“ఆంధ్రుల కల అమరావతికి చట్టబద్దత రావడంపట్ల రాష్ట్ర ప్రజలంతా పండుగ చేసుకుంటున్నారు. ప్రధానంగా అమరావతి ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహిళలకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని విడగొట్టి రాజధాని కూడా లేని పరిస్థితుల్లో శివరామకృష్ణన్ కమిషన్ నివేదిక మేరకు విజయవాడ గుంటూరు మధ్య అమరావతిని రాజధానిగా ప్రకటించాం. చంద్రబాబుపై నమ్మకంతో 29 వేలమంది రైతులు 34 వేల ఎకరాల భూములిచ్చారు. దేశవ్యాప్తంగా పుణ్య నదులనుంచి నీరు, పుణ్యక్షేత్రాల నుంచి మట్టి తీసుకొచ్చి ప్రధానమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసాం. ఢిల్లీని మించిన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దామని ఆరోజు హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా సచివాలయం అసెంబ్లీ హైకోర్టు సహా అనేక భవనాలను నిర్మించాం. ఫేక్ హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేయాలనుకున్నాడు. మూడు రాజధానులు పేరిట ప్రజలను దగా చేశాడు. ఐదేళ్లు అమరావతిలో రైతుల్ని హింసించాడు. దేవాలయాలకు వెళ్ళే మహిళా రైతులని అవమానించాడు. బూటు కాళ్ళతో మహిళల పొత్తికడుపులో తన్నించాడు. అమరావతి రాజధాని అని కోర్టులు తేల్చి చెప్పినా వినకుండా మూర్ఖంగా ప్రవర్తించాడు. 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఏకమై జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పి... అమరావతి రాజధాని అని నినదించారు. ఐదేళ్లు అమరావతిపై కాల కూటవిషం చిమ్మిన జగన్.. నిన్న మావిగన్ అనే కొత్త పేరు చెప్పాడు. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్నాడు. ఇప్పుడు మావిగన్ అంటున్నాడు. రాష్ట్ర అభివృద్ధిపట్ల విషం చిమ్ముతున్న జగన్‌రెడ్డికి అతని పార్టీ వైసీపీకి రాష్ట్రంలో పుట్టగతులుండవు. రాబోయే పాతికేళ్ళ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, పి.వి.జి.కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్ తదితర నాయకులు కార్యకర్తల భారీగా పాల్గొన్నారు.

## ఏకగ్రీవ ఆమోదం..

# శుభపరిణామం



అనకాపల్లి (చైతన్య రథం): ప్రజా రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడంపట్ల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత సమక్షంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బిల్లుకు పార్లమెంట్ ఉభయసభలు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం శుభపరిణామమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అమరావతి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ప్రజా విజయంగా అభివర్ణించారు. గత ఐదేళ్లు ఎన్నో అవస్థలు ఎదురొడ్డి పోరాడిన అమరావతి రైతులకు ఈ విజయం అంకితమని నేతలు ప్రకటించారు.

# రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయం

### ఆంధ్రుల రాజధాని ఇక ఎన్నటికీ అమరావతే

### మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



కొండపి/ ఒంగోలు (చైతన్య రథం): ఆంధ్రుల కలల రాజధాని ఎన్నటికీ అమరావతేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్దత బిల్లు ఆమోదంతో కొండపిలో మంత్రి డా.స్వామి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని కూటమి నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాత్రి ఒంగోలులో జిల్లా ప్రజా ప్రతినిధులతో కలసి అమరావతికి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీలో మంత్రి స్వామి పాల్గొన్నారు. “నేడు రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయం.

అమరావతి చట్టబద్ధతకు కృషి చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు. ఆంధ్రుల రాజధాని ఇక ఎన్నటికీ అమరావతే. అమరావతితోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. అమరావతిపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు సభను వాకౌట్ చేయడం దుర్బుద్ధికి అద్దం పడుతోంది. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో అమరావతిని విచ్ఛిన్నం చేసేందుకు జగన్ కుట్రలు పన్నారు. నాడు జగన్ అమరావతి మహిళలపై అక్రమ కేసులు మోపి హింసించారు. ఈ పాపం జగన్‌కి ఊరికే పోదు. ప్రజలు తిరగబడి బుద్ధి చెప్పినా అమరావతిపై వైసీపీ విషం చిమ్మడం మానలేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు.



ఐదు కోట్ల ఆంధ్రుల తరపున ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపాను. ప్రధాని అందిస్తున్న సహకారంవల్ల అమరావతి, పోలవరం, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్‌వంటి అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయి. ప్రధాని స్పందిస్తూ 'వ్యక్తులు, అధికారం శాశ్వతంకాదు, వ్యవస్థ శాశ్వతం. ఆ వ్యవస్థను మనం పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలి. వ్యవస్థలు దెబ్బతింటే దేశం దెబ్బతింటుంది' అని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పూర్తవుతున్నాయి. మీరు రావాలని కోరాను. తప్పక వస్తానన్నారు. మా ఎంపిలందరితో ప్రధాని ఈరోజు ఫోటోలు దిగారు. 'మీరంతా హ్యాపీగా ఉన్నారా?' అని అడిగారు.

– నారా లోకేష్







# ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతి

## హర్షం వ్యక్తం చేసిన మంత్రి ఆనం

ఆత్మకూరు (చైతన్య రథం): భారత పార్లమెంటులో అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధం చేస్తూ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1ని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజుగా నిలిచిపోతుందన్నారు. ఏప్రిల్ 2.. రాష్ట్ర చరిత్రలో కొత్త యుగానికి నాంది పలికిందని వ్యాఖ్యానించారు. అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధం చేయడంతో కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయన్నారు. దేవతలు పాలించిన పుణ్యభూమి అమరావతి ఇక రాష్ట్ర శాశ్వత రాజధానిగా రూపుదిద్దుకోవడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత నారా లోకేష్‌ల దూరదృష్టి, ఆలోచనల మేరకు ఈ చారిత్రాత్మక నిర్ణయం సాధ్యమైందని మంత్రి తెలిపారు. బిల్లును భారత పార్లమెంటులో ఆమోదించేందుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఎన్డీఏ కూటమి నాయకులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తూ, రాష్ట్రాన్ని విభజించేందుకు చేసిన ప్రయత్నాలకు ఇది గట్టి సమాధానమన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను తిప్పికొడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అహర్నిశలు కృషి చేస్తోందని మంత్రి ఆనం ఆనందం వ్యక్తం చేశారు.

# జయహో అమరావతి....

## -మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి (చైతన్య రథం): "ఐదున్నర కోట్ల ఆంధ్రుల కలలు సాకారమయ్యాయి. ఎవరైనా మీ రాష్ట్ర రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితుల్లో నుండి.... మా రాజధాని "అమరావతి" అని సగర్వంగా చెప్పే పరిస్థితి వచ్చింది. తెలుగు ప్రజల కలల రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడం తెలుగు ప్రజల విజయం' అని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని 44ఏళ్లుగా నిలబెడుతూ వస్తున్న ఘనత తెలుగుదేశంపార్టీ సొంతమని, అది నేడు మరోసారి రాజధాని అమరావతికి చట్టబద్ధత సాధించడంతో నిరూపితమైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుసడలని సంకల్పం, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, రాష్ట్రంలోని కూటమి పార్టీల మద్ధతు, యువ మంత్రి నారా లోకేష్ కఠోర శ్రమ వెరసి నేడు తెలుగు ప్రజలకు గర్వకారణమైన రాజధాని చట్టబద్ధ ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఏపీ ప్రజల చిరకాల వాంఛ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన పార్లమెంట్, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగువారంతా గర్వించేలా రాజధానిని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

### అమరావతి రాజధాని బిల్లు ఆమోదం...

## రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహం

### ప్రజలతో కలిసి హర్షం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి

రాయచోటి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాయచోటి ఎస్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మంత్రి పటాకులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు.



అమరావతి రాజధాని బిల్లు ఆమోదం రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మలుపుగా మంత్రి అభివర్ణించారు. అమరావతి అభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతి, ఉద్యోగావకాశాలు పెరిగి రాష్ట్రానికి కొత్త దిశ లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, నిర్ణయానికి మద్దతు తెలిపిన అందరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### రాజధానిపై జగన్‌ది విధానంలేని వైఖరి...

## మాట మార్చడం జగన్ అలవాటు...

### - ఎమ్మెల్యే యార్లగడ్డ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రాజధాని అంశంలో జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన విధానం లేకుండా గందరగోళ నిర్ణయాలు తీసుకుంటున్నారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తీవ్రంగా విమర్శించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా ఒంటిమెట్టలో జరుగుతున్న సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంవంటి శుభసందర్భంలో, అమరావతి రాజధానికి చారిత్రకంగా మరింత బలం చేకూరుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా, కేంద్రస్థాయిలో అమరావతి బిల్లుకు ముందడుగు పడుతుండటం రాష్ట్రానికి శుభపరిణామమని అన్నారు.

### మాట మార్చడం జగన్ నైజం...

"ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమరావతిని అంగీకరించి, అన్ని విధాలా అనుకూలమని చెప్పిన జగన్.. తర్వాత మూడు రాజధానుల పేరుతో మాట మార్చాడు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా?" అని ప్రశ్నించారు.




ఒక రోజు ఒక మాట, మరుసటి రోజు మరో మాట మాట్లాడటం జగన్ రాజకీయాల అసలు స్వరూపం అని విమర్శించారు. "అమరావతి సాధారణ ప్రదేశం కాదు. ఇది శాతవాహనుల రాజధాని. బౌద్ధ కేంద్రం. గౌతమ బుద్ధుడు సంచరించిన పవిత్ర స్థలం. అలాంటి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాన్ని రాజధానిగా నిర్ణయించడం చంద్రబాబు దూరదృష్టి. కానీ జగన్ ఆ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేశారు" అని దుయ్యబట్టారు. "దేశంలో ప్రతి రాష్ట్రానికి ఒక రాజధాని ఉంటే... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే మూడు రాజధానుల పేరుతో వైసీపీ గందరగోళం సృష్టిస్తోంది. ఇది ప్రజల అభివృద్ధి కోసం కాదు... జగన్ రాజకీయ లబ్ధి కోసం తీసుకున్న నిర్ణయం" అని దుమ్మెత్తిపోశారు.

### ప్రజా తీర్పే సమాధానం...

### అమరావతి శాశ్వత రాజధాని

"151 సీట్లు ఇచ్చిన ప్రజలను మోసం చేసిన వైసీపీని, అదే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు. ఇదే జగన్ వైఖరికి ప్రజలు ఇచ్చిన గట్టి సమాధానం" అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో అమరావతి బిల్లుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడం, కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఒకే రాజధాని అవసరమని అంగీకరించడం... అమరావతిపట్ల దేశం చూపిన విశ్వాసం" అని తెలిపారు. "వైసీపీ ఎంపీలు వాక్‌అవుట్ చేయడం ద్వారా ప్రజల ఆకాంక్షలను అవమానించారు. ఇది బాధాకరం" అని అన్నారు. "ఇక అమరావతిని ఎవరూ కదలించలేరు. కేంద్రం, రాష్ట్రం కలిసి చట్టబద్ధత కల్పిస్తున్నాయి. అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది" అని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.



*పవిత్రమైన రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేయడమే –జగన్ చేసిన అత్యంత మహాపాపం. ఐదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్ర రాజధానిని ఎంతటి యాతన పెట్టాడో ప్రజలకు తెలీంది కాదు. వైజాగ్‌లో ఉందామని ఇల్లు కట్టడానికి ప్రయత్నించాడు. కాని, పూర్తిచేయలేక పోయాడు. కేవలం ఒక్క ఇల్లు కట్టలేని వ్యక్తి రాజధాని నిర్మిస్తారా? మూడు రాజధానులు నిర్మిస్తానంటే నమ్మాలా? అయిదేళ్లలో ఆయన రాష్ట్రంలో కనీసం ఒక్క రోడ్డయినా వేశారా? కనీసం గోతులైనా పూడ్చారా? అటువంటి వ్యక్తి ప్లాన్ బి, ప్లాన్ సి, ప్లాన్ డి అంటే ఎవరు నమ్ముతారు. మాది ఒకే ప్లాన్... అది అమరావతి మాత్రమే, అది మారే ప్రసక్తే లేదు.*

*–నారా లోకేష్*





# ప్రజా రాజధానిగా అమరావతి

- రైతుల త్యాగాలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టం
- 1600 రోజుల పోరాటం... రైతులు, మహిళల దీక్షకు గౌరవం
- మూడు రాజధానుల గందరగోళం... రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిన గత పాలన
- సీఎం చంద్రబాబు దూరదృష్టి... ప్రపంచ స్థాయి నిర్మాణం
- పీఎం మోదీ సంకల్పం... వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది
- రాజధానిగా అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం

అమరావతి (చైతన్యరథం): ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించడంపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతుల త్యాగాలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రజా రాజధాని అమరావతి కోసం 29వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33వేల ఎకరాల భూమి ఇవ్వడం దేశంలోనే అరుదైన సంఘటన అన్నారు. 1600 రోజుల పాటు పోరాటం చేసిన రైతులు, మహిళల ఉద్యమానికి ఆయన సెల్యూట్ చేశారు. ఉద్యమ సమయంలో మహిళలు అని కూడా చూడకుండా చేసిన దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయన్నారు. గత 12 ఏళ్లుగా రాజధానిపై కొనసాగిన అస్పష్టత రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన గత ప్రభుత్వ విధానాలను ప్రజలు తిరస్కరించారన్నారు. ఎన్నికల ముందు అమరావతికి మద్దతు ఇచ్చిన వైసీపీ



అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన వైఖరిని ప్రజలు గట్టిగా ప్రశ్నించారన్నారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. ముఖ్యమంత్రి నాయుడు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందేందుకు పునాది పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పం రాష్ట్ర అభివృద్ధికి బలమైన దిశ చూపుతుందన్నారు.

అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదు... ఇది ఐదుకోట్ల ఆంధ్రుల గుండెచప్పుడు, రైతుల త్యాగాలకు ప్రతీక అని స్పష్టం చేశారు. రాజధానిపై ఎమ్మెల్యే జగన్ వక్రబుద్ధి ఎప్పటికీ మారదని, రాష్ట్రానికి న్యాయం చేస్తారనే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శిస్తూ, 'మావిగన్' వంటి ప్రతిపాదనలు ఆయన చంచల వైఖరికి నిదర్శనమన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం గత ప్రభుత్వ వైఫల్యాలకు గట్టి సమాధానంగా నిలిచిందన్నారు. అమరావతి గ్రామాలైన తుళ్లూరు, వెంకటాయపాలెం, మందడం, వెలగపూడిల్లో రైతులు, మహిళలు బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సువర్ణ భవిష్యత్తు అందిస్తుందని, అమరావతి నిత్య శాశ్వత రాజధానిగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

**రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**

**పెనుకొండలో అంబరాన్నంటిన సంబరాలు**



పెనుకొండ/శ్రీసత్యసాయి (చైతన్య రథం): పార్లమెంట్‌లో అమరావతి బిల్లు పాస్ కావడంతో, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చు కోదగిన రాజధాని నిర్మాణం కాబోతోం దని, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు బలమైన పునాదులు పడుతున్నాయని బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత ఆనందంగా ప్రకటిం చారు. అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి, కేంద్రమంత్రులు అమిత్ షాకు, నిర్మలా సీతారామన్‌కు, పార్లమెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జగన్ మైండ్ పని చేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ ... నేడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చోడి చేతికి అధికారం ఇస్తే ఏంజరిగిందో ప్రజలంతా గమనించారని, భవిష్యత్తులో జగన్‌కు ప్రజలు అధికారం ఇవ్వడం కల్లని వ్యాఖ్యానించారు. రాజ్యసభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో, మంత్రి సవిత నేతృత్వంలో గురువారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పట్టణ ప్రజలను, కూటమి నాయకులను, కార్యకర్తల నుద్దేశించి మాట్లాడారు. నేడు నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభ దినమన్నారు. ప్రజా రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులు, ఉద్యమాలు సాగించిన మహిళల పోరాటాల వృధాపోలేదని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

**పెనుకొండలో అంబరాన్నంటిన సంబరాలు**

పెనుకొండ పట్టణంలో మంత్రి సవిత నేతృత్వంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ ర్యాలీగా వెళ్లారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సర్కిల్‌వద్ద అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేశారు. బాణాసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలతో మంత్రి సవిత నృత్యం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పట్టణ ప్రజలు తరలొచ్చారు.

# మన రాజధాని.. మన అమరావతి

**హోంమంత్రి అనిత సారథ్యంలో పెద్దఎత్తున సంబరాలు**




నక్కపల్లి (చైతన్య రథం): అమరావతి చట్టబద్ధత బిల్లును ఉభయసభలు ఆమోదించడంతో నక్కపల్లిలో హోంమంత్రి అనిత నివాసం వద్ద సంబరాలు చేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి అనిత కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. జై అమరావతి అంటూ నినాదాలు చేసిన హోంమంత్రి, 'మన రాజధాని.. మన అమరావతి' అంటూ ప్రకటించారు. సారిపల్లిపాలెంలోని మంత్రి నివాసం నుంచి నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు మంత్రి అనిత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ సాగింది. బైక్ ర్యాలీలో హోం మంత్రి అనిత, వందలాది నాయకులు, కార్యకర్తలు... జాతీయ జెండాలు, జై అమరావతి అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. నక్కపల్లిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి మంత్రి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. "ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు. గత ఐదేళ్లలో అమరావతి ఎంతో అణిచివేతకు గురైంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతికి పునర్జీవం వచ్చింది. పదేళ్ల నిరీక్షణ తర్వాత ఈరోజు అమరావతి రాజధానికి చట్టబద్ధత కలిగింది. అమరావతి రాజధానికి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు" అన్నారు.

# అమరావతి శంకుస్థాపన ప్రాంతంలో పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి (చైతన్య రథం): అమరావతి చట్టబద్ధతకు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంపట్ల మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. రాజధాని శంకుస్థాపన ప్రాంతంలో పనులను పరిశీలించిన నారాయణ.. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'అమరావతికి చట్ట బద్ధత'కు సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. "రాజధాని రైతుల పోరాటం నేడు ఫలించింది. 11 సీట్లకు జగన్ పరిమితమైనా మార్పు రాలేదు. ఇప్పటికీ అమరావతి పేరు పలకటానికి జగన్ ఇష్టపడట్లేదు. జగన్ మావిగన్ అంటే చిన్నపిల్లల సైతం నవ్వుకుంటున్నారు. కేంద్రం చేసే చట్టాలు రాష్ట్రాలు పాటించాల్సిందే. కొత్తగా వచ్చిన వారు మేము మారుస్తామంటే కుదరదు. ఇక అమరావతిని కదిలించడం ఎవరి వల్లా కాదు. అమరావతికి చట్టబద్ధత కల్పించేందు కు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేసిన కృషికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ విజయం రాజధాని రైతుల, మహిళల విజయంగా అభివర్ణించారు.





*బిల్లుకు ఇన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం వెనుక -ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ కృషివుంది. మా కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత కృష్ణ, హరీష్ తదితర సభ్యులంతా కలసికట్టుగా ప్రతిపార్టీతో సంప్రదించారు. అమరావతికి మద్దతు ఎందుకివ్వాలో అర్థమయ్యేలా చెప్పారు. అమరావతి రైతులు పడిన కష్టాలు, అవమానాలు ఇక్కడ చాలామందికి తెలియదు. మా సభ్యులంతా మాట్లాడి పార్లమెంటులో చైతన్యం తెచ్చారు. ఇటీవల ఏ విషయంలోనూ పార్లమెంటులో ఏకాభిప్రాయం రాలేదు. కేవలం ఒకేఒక పార్టీ మినహా భారతదేశం మొత్తం మాకు అండగా నిలబడింది.*

*-నారా లోకేష్*



# అంబరాన్నంటిన సంబరాలు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ భారత పార్లమెంట్ ఉభయ సభలు చట్టబద్ధ ఆమోదం తెలపడం రాష్ట్ర చరిత్రలో మహత్తర ఘట్టంగా నిలిచింది. చారిత్రాత్మక ఘట్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సమక్షంలో రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయాన్ని వేడుక చేసుకున్నారు. ఈ వేడుకలు రాష్ట్ర ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలు నెరవేరిన ఆనందానికి ప్రతీకగా నిలిచాయి. విభజన అనంతరం రాజధాని అంశంపై నెలకొన్న అనిశ్చితి పూర్తిగా తొలగిపోవడంతో ప్రజల్లో అపూర్వమైన ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామాలనుంచి పట్టణాల వరకు పండుగ వాతావరణం నెలకొని, మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులు వేసి దీపాలు వెలిగించారు.

యువత భారీ ర్యాలీలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు సమష్టిగా పాల్గొని రాష్ట్ర ఐక్యతను ప్రతిబింబించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విస్తృతస్థాయిలో సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతపురం జిల్లాలో "జయహో అమరావతి" పేరిట భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రివేళ దీపాలంకరణలు, రంగవల్లులతో నగరం కళకళలాడింది. తిరుపతి జిల్లాలో పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు అమరావతి ప్రాముఖ్యతపై ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.




బాపట్ల జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్, బెలూన్ల ఎగరవేత కార్యక్రమాలు నిర్వహించారు. "జై అమరావతి" నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్ కడప జిల్లా రాజంపేటలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు రంగవల్లులు వేసి దీపాలు వెలిగిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకోగా, మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడులో భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయాల్లో అధికారులు కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. విశాఖపట్నం జిల్లాలో క్యాండిల్ ర్యాలీలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా జరిగాయి. అనకాపల్లి జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో అధికారులు కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు నిర్వహించారు. ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సామాజిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విజయనగరం జిల్లాలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ విజయమని పేర్కొన్నారు. అమరావతి రైతుల దీర్ఘకాల పోరాటానికి ఇది గొప్ప గుర్తింపుగా ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర జిల్లాల్లో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించి, కేక్ కటింగ్ కార్యక్రమాలు, దీపాలంకరణలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, అమరావతి శాశ్వత రాజధానిగా అభివృద్ధి చెందడం ద్వారా పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు విస్తరించి, రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అమరావతికి శాశ్వత రాజధాని హోదా లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక స్వర్ణాక్షర ఘట్టంగా నిలిచి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేసిన చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సంబరాలు ప్రజల ఐక్యతను, ఆనందాన్ని, భవిష్యత్తుపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

## గ్రహణం వీడింది..

## దీపాల సెల్ఫీలు పెట్టండి



*రాజధాని అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజారాజధానికి చట్టబద్ధత వచ్చిందని చెప్పారు. ఈ ఆనంద సమయంలో నేటి సాయంత్రం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లముందు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు ఇద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. వెలిగించిన దీపంతో సెల్ఫీ తీసుకుని, ఆ ఫొటోను #APThanksIndia హ్యాష్ ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ధన్యవాదాలు తెలిపారు.*



నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో..



ఒంగోలులో రాష్ట్రమంత్రులు డోలా, ఆనం, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో..



విశాఖ పార్టీ శ్రేణులతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంబరాలు



విజయనగరం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న అదితి



అనంతపురం జిల్లా ములకలచెరువులో టీడీపీ శ్రేణుల సంబరాలు..



నంద్యాల జిల్లా నందికొట్కూరులో కూటమి నేతల ఆనందం



తూర్పు గోదావరి జిల్లాలో..




తునిలో ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో కూటమి సంబరాలు




పత్తికొండ పరిధిలో ఉన్న అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో దీపాలు వెలిగించి సంఘీభావం ప్రకటించిన విద్యార్థినులు



రాజధాని పరిధిలోని వెంకపాలెంలో...

# హెచ్ఐవీ వ్యాప్తి నియంత్రణలో 'ఏపీ శాక్స్' పనితీరు భేష్

- 2025-26లో 9 నెలల పనితీరులో దేశంలోనే ఫస్ట్-న్యాకో వెల్లడి
- జైళ్లలో ఉండే ఖైదీలు, నిందితులకు హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం) హెచ్ఐవీ కేసుల నియంత్రణ, బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ-ఏపీ శాక్స్) ఉత్తమ పనితీరు కనబరిచి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబరు (9 నెలలు) వరకు దేశంలోని ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును నాక్కో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) మదింపుచేసి ఏపీ శాక్స్ తొలి స్థానంలో ఉందని తాజాగా ప్రకటించిందన్నారు. మొత్తం నిర్దేశించిన 33 ఇండికేటర్లకు కలిపి 141కు 107 (75.9%) స్కోర్ సాధించి రాష్ట్ర శాక్స్ మిగిలిన రాష్ట్రాలను మించి తొలి స్థానానికి ఎగబాకిందన్నారు. 2024-25లో ఇదే సమయంలో (ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు) రాష్ట్ర ఎయిడ్ నియంత్రణ సంస్థల పనితీరు పరిశీలించినప్పుడు ఏపీ ఏడో స్థానంలో ఉందని వెల్లడించారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి ఏపీ శాక్స్ 12వ స్థానంలో ఉందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి త్రైమాసిక ర్యాంకింగ్ లో ఏపీ ముందంజలో ఉందని చెప్పారు.

**2025-26 నుంచీ దూకుడే...**

2025-26 నుంచి రాష్ట్రంలో హెచ్ఐవీ కేసుల నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీ శాక్స్ పనితీరుకు నాక్కో నుంచి గుర్తింపు మొదలైంది. 2025-26లో తొలి త్రైమాసికం (ఏప్రిల్ నుంచి జూన్)లో ఏపీ శాక్స్ రెండో స్థానంలో ఉంది. రెండో (జూన్ నుంచి సెప్టెంబరు) త్రైమాసికంలో మాదిరిగానే మూడో త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లోనూ ఏపీ శాక్స్ తొలి స్థానంలో ఉంది. స్థూలంగా తొలి 9 నెలల ర్యాంకింగ్లో ఆంధ్రప్రదేశ్ పేరు తొలిస్థానంలో ఉంది. నాక్కో మార్గదర్శకాల ప్రకారం ప్రతి మూడునెలలకోసారి దేశంలోని ఎయిడ్స్ నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించి స్కోరు కార్డును క్యూములేటివ్ (అంతకుముందు నెలల పనితీరుతో కలిపి) విధానంలో ప్రకటిస్తోంది. ఈ క్రమంలో 2025-26లో ఏపీ శాక్స్ గడిచిన 9 నెలల్లో ఉత్తమ పనితీరు కనబరిచి మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

**33కి 25 ఇండికేటర్లలో ఏపీ ముందంజ!**

సెంట్రల్, జిల్లా, సబ్-జైళ్లలో ఉండే ఖైదీలకు హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడంలో ఏపీ ముందంజలో ఉంది. అనాథ ఆశ్రమాలు, ట్రాఫికింగ్కు గురైన మహిళలు, జువైనల్ హోమ్స్ (బాలల సంరక్షణ గృహాలు)లో ఉండే వారికి కూడా క్రమం తప్పకుండా హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలను ఏపీ శాక్స్ నిర్వహిస్తోంది. వీటి విషయంలో ఏపీ శాక్స్ నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించిందని నాక్కో ప్రకటించింది.

హెచ్ఐవీ సోకేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్న హైరిస్కు గ్రూపులతో పనిచేసే 36 స్వచ్ఛంద సేవా సంస్థలతో సమర్థంగా కార్యకలాపాలు నిర్వహింపచేయడంలో, మత్తు ఇంజక్షన్లు వాడే వారికి చికిత్స అందించేందుకు డి-అడిక్షన్ కేంద్రాల నిర్వహణలో, జిల్లాల్లో ఉండే దిశ (పర్యవేక్షణ కేంద్రాలు) పనితీరు ప్రతిపాదికలోనూ ఉత్తమ స్కోరు లభించిందని ఏపీ శాక్స్ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు.

హెచ్ఐవీ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా (76.9% తగ్గుదల) చూడడంలో ఏపీ మరింత ముందంజలో ఉందని ఆయన చెప్పారు. కాగా 2010-2025 మధ్య హెచ్ఐవీ కేసులు వ్యాప్తి చెందకుండా నియంత్రించడంలో జాతీయ స్థాయిలో 48% తగ్గుదల ఉంది. ఇది రాష్ట్రంలో 76.9% వరకు ఉండడం గమనార్హం.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే సస్పెండే

*- మంత్రి సవిత హెచ్చరిక*



అమరావతి (చైతన్యరథం): సింహాచలం ఎంపీజే గురుకుల పాఠశాలలో పది మంది విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తక్షణం వైద్య సేవలందించాలని ఆదేశించారు. విద్యార్థులను కన్న బిడ్డల్లా సాకాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీజే గురుకుల పాఠశాల కార్యదర్శి మాధవీలతతో మంత్రి మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గాయం తగ్గేదాకా వైద్య సేవలు అందించాలని ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉంటున్న గదిలోకి ఎలుకలు ఎలా ప్రవేశించాయని ప్రశ్నించారు. విద్యార్థుల గదుల్లోకి దోమలు, ఎలుకలు, ఇతర ప్రాణాంతక జీవాలు, విషపూరిత కీటకాలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూలు కార్యదర్శి మాధవీలత మాట్లాడుతూ... హాస్టల్లో మరమ్మతులు చేయడం వల్లే కిటికీ మెస్లను తొలగించారని, అందువల్లే ఎలుకలు గదిలోకి ప్రవేశించాయని వివరణ ఇచ్చారు. విద్యార్థులను వేరే గదిలోకి తరలించామన్నారు. ఎలుకలను పట్టుకోవడానికి బోనెలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్యసేవలందిస్తున్నామని వివరించారు.

మంత్రి సవిత మాట్లాడుతూ... ప్రస్తుతం గురుకులంలో ఉన్న ఎలుకలను పారదోలాలన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందికి మెమోలు ఇవ్వాలని ఆదేశించారు. తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో తమ బిడ్డలను హాస్టళ్లు, గురుకులాల్లో చేర్పిస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులను కన్నబిడ్డల మాదిరి చూసుకోవాలన్నారు. బీసీ బిడ్డలపై నిర్లక్ష్యం చూపితే సహించేది లేదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందన్నారు. తరగతి గదులు, విశ్రాంతి గదుల్లోకి దోమలు రాకుండా ద్వారాలకు, కిటికీలకు మెస్లు ఏర్పాటు చేస్తున్నారు. పరిశుద్ధమైన తాగునీరు అందించడానికి ఆర్వో ప్లాంట్లు, రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ బిడ్డల కోసం రూ.కోట్లు వెచ్చించి రక్షణ చర్యలు చేపడుతుంటే, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పొరపాట్లు దొర్లడం క్షమించరాని నేరమన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతమైతే విధుల నుంచి తొలగించడానికి వెనుకాడబోమని మంత్రి సవిత ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# రాష్ట్ర హజ్ కమిటీ నియామకం

*వెల్లడించిన మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి చిట్టూరి శ్రీధర్*

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర మైనారిటీస్ వెల్ఫేర్ (విజిలెన్స్) విభాగం ఆధ్వర్యంలో హజ్ కమిటీ చట్టం-2002 ప్రకారం రాష్ట్ర హజ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి చిట్టూరి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ముస్లిం వేదాంత శాస్త్ర (థియాలజీ) నిపుణులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇందులో ప్రాతినిధ్యం కల్పించారన్నారు. రాష్ట్ర హజ్ కమిటీలో సభ్యులుగా శాసనసభ్యుడు మొహమ్మద్ నసీర్ అహ్మద్, స్థానిక సంస్థల ప్రతినిధులు ఎస్.రేష్మా పర్వీన్, షేక్ అబ్దుల్ హుస్సేన్, షేక్ జబీన్, ముస్లిం వేదాంత శాస్త్ర నిపుణులు మౌలానా అబ్దుల్ అలీమ్ జునైద్, సయ్యద్ షాజీ సుల్తాన్ మూసవి, మౌలానా షేక్ అబీద్, సామాజిక కార్యకర్తలు షేక్ హసన్ బాషా, మీరాసాహెబ్ షేక్, మీర్జా అబీద్ హుస్సేన్ బేగ్, ఎన్.బాబా ఫక్రుద్దీన్, సూరి మన్సూర్ అలీ ఖాన్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సభ్యులుగాను, ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కన్వీనర్గా ఉంటారన్నారు.

కమిటీ సభ్యుల పదవీకాలం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఉంటుందని, అయితే ముస్లిం వేదాంత శాస్త్ర నిపుణులుగా నియమితులైన మౌలానా అబ్దుల్ అలీమ్ జునైద్, మౌలానా షేక్ అబీద్ల పదవీకాలం ఈ గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో ఈ కమిటీ పని చేస్తుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొందని కార్యదర్శి చిట్టూరి శ్రీధర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

# పోలవరంలో మరో మైలురాయి

*440 రోజుల్లోనే డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తి : ఇంజనీర్లకు మంత్రి నిమ్మల సన్మానం*



పోలవరం (చైతన్యరథం): ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన డయాఫ్రంవాల్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజనీర్లను, సిబ్బందిని అభినందించి, వారికి స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించారు.

**440 రోజుల్లో రికార్డు స్థాయి నిర్మాణం**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న పాత డయాఫ్రం వాల్ స్థానంలో కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా కొత్త నిర్మాణాన్ని చేపట్టింది. 2025 జనవరి 18న ప్రారంభమైన ఈ పనులు కేవలం 440 రోజుల్లోనే పూర్తయ్యాయి. మొత్తం 1372 మీటర్ల పొడవునా ఈ గోడను పటిష్టంగా నిర్మించారు.

అదనపు వ్యయం: జగన్ ప్రభుత్వ తప్పిదాల వల్ల దెబ్బతిన్న డయాఫ్రంవాల్ను మళ్లీ నిర్మించడానికి అదనంగా 1000 కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చయింది. ఈ సందర్భంగా మంత్రి గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు:

"గత టీడీపీ హయాంలో 18 నెలల పాటు ఎంతో శ్రమించి నిర్మించిన డయాఫ్రంవాల్ను జగన్ ప్రభుత్వం తన అవగాహన రాహిత్యంతో విధ్వంసం చేసింది. 2020 వరదల సమయంలో అది దెబ్బతింటే 2021 జూన్, డిసెంబరు, 2022 జూన్లోగా పూర్తి చేస్తానని అసెంబ్లీ సాక్షిగా జగన్ అబద్ధాలు చెప్పారు. అసలు డయాఫ్రం వాల్ ఉందో లేదో కూడా తెలియని స్థితిలో నాటి ముఖ్యమంత్రి ఉండేవారు."

**2027 నాటికి ప్రాజెక్టు పూర్తి లక్ష్యం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టగానే పక్కదారి పట్టిన పోలవరం పనులను మళ్లీ గాడిలో పెట్టారని మంత్రి తెలిపారు. డయాఫ్రంవాల్ పూర్తి కావడంతో మెయిన్ డ్యామ్ పనులు వేగవంతమవుతా యని, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరాలన్న పట్టుదలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# 'ఎదురీది గెలిచిన' రాజధాని అమరావతి!




రాష్ట్ర విభజన అనంతరం అనేక ఒడిదుడుకులు, సవాళ్లు ఎదుర్కొన్న తరుణంలో ఆంధ్రుల కలల రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఒక చారిత్రక మలుపు. గత కొన్నేళ్లుగా రాజధాని విషయంలో నెలకొన్న అనిశ్చితికి, సందేహాలకు, కుట్రలకు, వికృత రాజకీయాలకు తెరదించుతూ చట్టబద్ధత కల్పించి అమరావతి రాజధానిపై ముగింపు పలికింది కేంద్ర ప్రభుత్వం. ఎదురీది గెలిచిన రాజధాని అమరావతి రాబోయే తరాలకు ఒక గొప్ప పాఠం. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని అమరావతి చాటిచెప్పింది. ఆంధ్రుల ఆశల సౌధంగా రూపుదిద్దుకుంటున్న రాజధాని అమరావతి. కృష్ణమ్మ పరవళ్ల సాక్షిగా, శాతవాహనుల చారిత్రక వైభవాన్ని పుణికిపుచ్చుకుని రేపటి తరం కోసం ఆధునిక హంగులతో నిర్మితమవుతున్న నగరం ఇది. అమరావతి ప్రస్థానం పూలబాట కాదు. ముళ్ల కంచెలను దాటుకుంటూ, రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటూ ఐదేళ్ల సుదీర్ఘ అంధకారాన్ని ఛేదించుకుని వెలుగులోకి వచ్చింది. ఓటమి అంచున నిలబడి కూడా ఆత్మవిశ్వాసంతో ఎదురీది గెలిచిన ఒక అద్భుత ప్రజా రాజధాని అమరావతి. రైతులు, మహిళల పోరాటం, న్యాయస్థానాల తీర్పులు, పార్లమెంటులో చట్టబద్ధత ఇవ్వన్నీ అమరావతికి దక్కిన గుర్తింపు. అమరావతి రాజధానిని ఒక విశ్వనగరంగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు కల ఇప్పుడు సాకారం కాబోతోంది.




**రాజ్యాంగబద్ధ విజయం...**

ఐదు కోట్ల ఆంధ్రుల ఆశల రాజధానిపై నిన్నటివరకు కమ్ముకున్న అనిశ్చితి మేఘాలను తొలగిస్తూ భారత పార్లమెంటు వేదికగా నవ్యాంధ్ర తలరాతను మార్చే అడుగు పడింది. అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టబద్ధ బిల్లు, కేవలం ఒక ప్రాంత అభివృద్ధికి సంబంధించింది కాదు... ఒక జాతి ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు దక్కిన రాజ్యాంగబద్ధమైన విజయం. అమరావతి కేవలం భవనాల నిర్మాణం కాదు. ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆశయం. పార్లమెంటు సాక్షిగా దక్కిన చట్టబద్ధ గుర్తింపు. గతం వైభవం, వర్తమాన పోరాటం, భవిష్యత్తు విజయం అన్న విధంగా అమరావతి వెలుగులీనబోతోంది. తమ భూములను స్వచ్ఛందంగా ధారపోసిన రాజధాని రైతుల పోరాటం ప్రపంచ చరిత్రలోనే అరుదైనది. దాదాపు 1,630 రోజులకు పైగా సాగిన వారి శాంతియుత ఉద్యమానికి పార్లమెంటు వేదికగా నేడు అంతిమ న్యాయం దక్కింది. అమరావతి రాజధాని అంశం ఇప్పుడు దేశ అత్యున్నత పార్లమెంట్ వేదికగా చట్టబద్ధతను పొందడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు, రైతుల త్యాగాలకు, భవిష్యత్తు తరాల ఆశయాలకు ఒక గౌరవప్రదమైన గుర్తింపు అని చెప్పాలి.

రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం ఒక పెద్ద సవాలుగా మారిన సమయంలో నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన మొదటి ప్రభుత్వం అమరావతిని ఎంపిక చేసి కృష్ణా నది తీరాన, గుంటూరు-విజయవాడ మధ్యలో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని నిర్మించాలని తీసుకున్న నిర్ణయానికి వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా 34వేల ఎకరాల భూములు ఇచ్చి ల్యాండ్ పూలింగ్ అనే వినూత్న నమూనాతో ప్రభుత్వానికి అండగా నిలిచారు. వారి త్యాగం వల్లే అమరావతి కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ప్రజల భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న ప్రజా రాజధానిగా నిలిచింది. కానీ తర్వాత ప్రభుత్వం మార్పు కారణంగా అమరావతి నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసి మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చి మూడు ముక్కలాట ఆడి రాష్ట్రంలో గందరగోళాన్ని సృష్టించారు స్వార్ధ పాలకులు.

**రాష్ట్ర ప్రగతికి పునాది**

ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత కల్పించడం, రాష్ట్ర భవిష్యత్తును స్పష్టంగా నిర్వహించే కీలక మలుపు. ఈ చట్టబద్ధతతో అమరావతి రాజధానికి స్థిరత్వం లభిస్తుంది. ప్రభుత్వాలు మారినా రాజధాని మారదు. పార్లమెంటు లో చట్టం తర్వాత, రాజధాని మార్పు అనేది అంత సులభం కాదు. ఇది రాష్ట్ర ప్రగతికి ఒక స్థిరమైన పునాది కూడా. విభజన తర్వాత లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రానికి ఆదాయాన్ని ఇచ్చే వనరుగా అమరావతి నిలుస్తుంది. హైదరాబాద్ తరహాలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఒక గ్రోత్ ఇంజిన్ కానున్నది. 34 వేల ఎకరాలకు పైగా భూమిని ఇచ్చిన రైతుల నమ్మకానికి దక్కిన విజయం కూడా. ల్యాండ్ పూలింగ్ విధానం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద భూసేకరణ ప్రయోగం అని చెప్పాలి. దేశ, విదేశీ పెట్టుబడిదారులకు నమ్మకం పెరుగుతుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతమవుతుంది. ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయి.

**సమతుల్య రాజధాని ఇది...**

పార్లమెంట్ చట్టబద్ధ ముద్రతో అమరావతి మరింత బలంగా, మరింత న్యాయబద్ధంగా, మరింత ప్రజాస్వామ్యంగా నిలవబోతోంది. అమరావతి ఇది క్వాంటమ్ వ్యాలీ, ఐటీ హబ్‌లు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఎడ్యుకేషన్ సెంటర్లకు నిలయం. గతంలో కుదిరిన ఒప్పందాలు సింగపూర్ వంటి దేశాల సహకారం మళ్లీ పట్టాలెక్కితే, దక్షిణ భారతదేశంలోనే అమరావతి అత్యంత శక్తివంతమైన ఆర్థిక శక్తిగా నిలుస్తుంది. రాష్ట్రం మధ్యలో రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అందరికీ అందుబాటులో, సమాన దూరంలో ఉండే సమతుల్య రాజధాని ఇది. ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందడానికి అమరావతి కేంద్ర బిందువుగా మారనున్నది. చారిత్రక ప్రాధాన్యత ఉన్న అమరావతి పేరుతో ఆధునిక నగరాన్ని నిర్మించడం ఒక గొప్ప అవకాశం. బౌద్ధ సంస్కృతి, శాతవాహనుల చరిత్ర ఉన్న నేలపై అత్యాధునిక సాంకేతికతతో నిర్మించే ఫ్యూచర్ సిటీ అమరావతి. ఈ చారిత్రాత్మక సందర్భంలో 'జయహో అమరావతి' అనే నినాదం ఇప్పుడు ఒక భావోద్వేగం మాత్రమే కాదు చరిత్రను సాక్షిగా చెప్పుకొనే విజయం కూడా. అమరావతికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం. రాజధాని కోసం భూములిచ్చిన వేలాది మంది రైతులకు ప్రభుత్వంపై నమ్మకాన్ని కలిగించడం ప్రభుత్వాలు మారినా, రాజధాని నిర్మాణ ప్రక్రియకు, విధానపరమైన నిర్ణయాలకు ఆటంకం కలగకుండా చట్టపరమైన రక్షణ కల్పించడం, అంతర్జాతీయ సంస్థలు, ప్రైవేట్ పెట్టుబడిదారులు ముందుకు రావాలంటే, ఆ ప్రాజెక్టుకు పటిష్టమైన చట్టపరమైన పునాది ఉండటం అత్యవసరం.



**రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు**

ఏది ఏమైనా రాజధాని అమరావతికి చట్టబద్ధమైన హోదాను కల్పించడం ద్వారా ఏపీ ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయడమే కాకుండా రాబోయే తరాలకు ఒక సుస్థిరమైన, ఆధునిక మహా నగరాన్ని అందించే దిశగా అడుగులు వెయ్యడం అభినందనీయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి కావాలని పట్టుపట్టిన సీఎం చంద్రబాబునాయుడు ఆశయం నెరవేరింది. ప్రతిపక్ష వైసీపీ అమరావతికి అడుగడుగునా మోకాలడ్డుతూ ఆడిన మూడుముక్కలాట ముగిసింది. దేవతల రాజధాని అమరావతి పేరు పెట్టడం వల్ల అది భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా, ప్రజల హృదయాల్లో ముద్ర వేసింది. వైసీపీ నాయకులు ఎన్ని ఆరోపణలు చేసినా పట్టువదలని విక్రమార్కుడిలా చంద్రబాబు అడుగు ముందుకేసి విజయం సాధించారు.

**అయోమయం సృష్టించిన మారీచుడు**

విజయవాడ-మచిలీపట్నం-గుంటూరు కలిపి 'మావిగన్' పేరుతో రాజధాని ప్రతిపాదన చేయడం దుర్మార్గం. మొదటి నుంచీ అమరావతిపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నాడు జగన్ రెడ్డి. అమరావతిని రాష్ట్ర రాజధానిగా నిర్ణయించి దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి వేలాది ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా సమకూర్చింది వాస్తవం. ఆ త్యాగాలు, ఆ విశ్వాసంతో నిర్మాణ సమయంలో 'మావిగన్' వంటి కొత్త నామకరణం చెయ్యడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే. ముఖ్యంగా పెట్టుబడిదారుల దృష్టిలో ఈ విధమైన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరం. ఒక రాష్ట్రం రాజధాని విషయంలోనే స్పష్టత లేకపోతే, దీర్ఘకాలిక పెట్టుబడులు ఎలా వస్తాయి? అభివృద్ధి ప్రాజెక్టులు ఎలా ముందుకు సాగుతాయి? 'మావిగన్' వంటి నినాదాలు వినడానికి కొత్తగా ఉండొచ్చు. కానీ రాష్ట్రానికి అవసరమయ్యేది నినాదాలు కాదు నిర్దిష్ట దిశ, స్పష్టమైన విజన్, నమ్మకం కలిగించే పాలన. రాజధాని విషయంలో జగన్ రెడ్డి మరోసారి విషం కక్కడాన్ని మించిన విషాదం ఏముంటుంది?. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం పార్లమెంటులో చట్టసవరణ బిల్లు తేవడంపై జగన్ రెడ్డి అక్కసు వెళ్లగక్కాడు. ఆంధ్రుల భవితకి ఆలంబనగా నిలిచే అమరావతిని ఆదిలోనే అంతం చేసి స్వర్ణాంధ్రకు సమాధి కట్టిన జగన్ రెడ్డి అధికారానికి ఆంధ్రులే సమాధి కట్టారు. అయినా అమరావతి రాజధాని విషయంలో ఆయన వైఖరి మారలేదు. తద్వారా రాజధానిపై జగన్ కడుపులో ఎంత విషం, విద్వేషం ఉందో తేటతెల్లమవుతోంది.

నాదెండ్ల బ్రహ్మం
(కమ్మ కార్పొరేషన్ చైర్మన్, అమరావతి)

# ఏపీ పర్యాటక రంగానికి కేంద్రం భారీ ఊతం

## మంత్రి కందుల దుర్గేష్ ఢిల్లీ పర్యటన సక్సెస్



అమరావతి/న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక రంగాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన ఢిల్లీ పర్యటన విజయవంతమైంది. గురువారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో భేటీ అయిన దుర్గేష్ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. ఈ భేటీలో సుమారు రూ.915కోట్లు విలువైన 9 కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనల ను కేంద్రానికి సమర్పించారు.

పర్యాటక రంగంపై వరాల జల్లు: ఏపీ ప్రతిపాదనలపట్ల కేంద్ర మంత్రి షెకావత్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆధ్యాత్మిక, బీచ్, ప్రకృతి పర్యాటక అభివృద్ధి కోసం కొత్త ప్రతిపాదనలు.

పెండింగ్ నిధుల విడుదల: గతంలో మంజూరైన 8 ప్రాజెక్టులకు రావాల్సిన రూ.430 కోట్ల నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

గ్లోబల్ డెస్టినేషన్లు: తిరుపతి, విశాఖపట్నం నగరాలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు, దేశంలోని టాప్ 50 పర్యాటక కేంద్రాల జాబితాలో వీటిని చేర్చేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది.



**ఆధ్యాత్మిక పర్యాటకం (ప్రసాద్ పథకం కింద):**

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి భారీ నిధులు కోరారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం–రూ. 95.18 కోట్లు, అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం–రూ.213.72 కోట్లు, వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం: రూ.120 కోట్లు, కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం–రూ.36 కోట్లు, నెల్లూరు గృహ మల్లేశ్వరస్వామి ఆలయం–రూ. 48.95 కోట్లు.

**సాంస్కృతిక పునరుజ్జీవం - కీలక నిర్ణయాలు:**

రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కేంద్రం అంగీకారం.

డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచన మేరకు, చారిత్రాత్మక 'సూర్యరాయాంధ్ర నిఘంటువు'ను ఆధునిక సాంకేతికతతో పునర్ముద్రించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

విశాఖలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఏపీలో సాహిత్య అకాడమీ ప్రాంతీయ కేంద్రం, ఐసీసీఆర్ బ్రాంచి ఏర్పాటుకు సానుకూల స్పందన.

అమరావతిలో పర్యాటక భవన్: అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ (పర్యాటక భవన్) ఏర్పాటుకు రూ.100 కోట్లు కోరగా కేంద్రం సానుకూలంగా స్పందించింది.

**క్షేత్రస్థాయి అమలుపై దృష్టి:**

కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి దుర్గేష్ కేంద్ర పర్యాటక శాఖ అదనపు కార్యదర్శి సుమన్ బిల్లా, సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు. త్వరలో భువనేశ్వర్‌లో జరిగే 'చింతన్ శిబిర్' ఉన్నత స్థాయి సమావేశానికి ఏపీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తామని, అక్కడ ప్రాజెక్టులకు తుది ఆమోదం లభిస్తుందని అధికారులు తెలిపారు.



"ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచనల మేరకు ఏపీని అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా మారుస్తాం. కేంద్రం నుంచి లభిస్తున్న ఈ మద్దతు రాష్ట్ర పర్యాటక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

# బడ్జెట్ గురించి ప్రజలందరికీ తెలియాలి

- **జిల్లాకు శాఖల వారీగా కేటాయింపులు తెలియజేయాలి**
- **సంక్షేమానికి, అభివృద్ధికి వచ్చిన నిధుల వివరాలపై అవగాహన కలగాలి**
- **అనకాపల్లి జిల్లా బడ్జెట్ ఔట్ రీచ్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**

అనకాపల్లి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ గురించి, అందులో శాఖలకు, అభివృద్ధి పథకాలకు కేటాయించిన నిధుల వివరాలు ప్రజలందరికీ తెలియాలి.... అందుకే ప్రతి జిల్లాలో బడ్జెట్ ఔట్ రీచ్ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ విజయకృష్ణన్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఫైనాన్స్ సెక్రటరీ రోనాల్డ్ రాస్ ఆధ్వర్యంలో బడ్జెట్ ఔట్ రీచ్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వార్షిక బడ్జెట్లో జిల్లాల వారీగా కేటాయింపులు, శాఖలకు కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 'గత ఐదేళ్ల విధ్వంసం నుంచి బయటపడుతూ రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం. జిల్లాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు, కేంద్ర పథకాలు అన్నింటి గురించి సమగ్రంగా చర్చించాం. ప్రధానంగా జిల్లాకు నియోజకవర్గాల వారీగా కేటాయించిన అభివృద్ధి, సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై చర్చించాం. 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆస్తులు, అప్పుల కేటాయింపులో ఏపీకి కొంత మేర అన్యాయం జరిగింది. ఆదాయం తెలంగాణకు, అప్పులు ఏపీకి కేటాయించారు. అయినప్పటికీ అన్ని సమస్యలనూ ఎదురొడ్డి ముందుకు నడుస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 99శాతం జీతాలు, వడ్డీలు, పెన్షన్లకే సరిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తొలి రోజు నుంచీ పని చేస్తోంది. అందులో భాగంగానే అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలను ఏపీకి తీసుకొచ్చాం. ఇప్పటివరకు సుమారు రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. అదే సమయంలో డీఎస్సీ ద్వారా 16,800, కానిస్టేబుల్, గ్రూప్స్ ద్వారా సుమారు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు సహా రెండేళ్లలోనే 6.50 లక్షల ఉద్యగాలు కల్పించాం.' అన్నారు.



ప్రస్తుతం తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.87 లక్షల కోట్లుగా ఉంటే ఏపీ తలసరి ఆదాయం రూ.2.60 లక్షల కోట్లు మాత్రమే. ఆదాయం పెంచుకోవడంపై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టింది. మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడడం కూడా ఆందోళన కలిగిస్తోంది. సేవా రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తుంది. అందుకే జిల్లాల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని మరీ ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలోని జిల్లాల వారీగా తలసరి ఆదాయంలో అనకాపల్లి జిల్లా 13వ స్థానంలో ఉంది.

అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వెళ్తే.. సాధించలేనిదంటూ ఏమీ లేదు. వ్యవసాయ రంగం ఎక్కువగా విస్తరించి ఉన్నందున వ్యవసాయ రంగం ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ అధికంగా అవకాశాలున్నాయి. మనకు అంది వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపేందుకు అవకాశం పుష్కలంగా ఉందని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ రాజు, బండారు సత్యన్నాయణమూర్తి, సుందరపు విజయ్ కుమార్, కార్పొరేషన్ల చైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, ప్రగడ నాగేశ్వరరావు, మళ్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీపీపీలో రికార్డు స్థాయి విద్యుదుత్పత్తి

- **సమిష్టి కృషితో తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ సరఫరా**
- **ఏపీ జెన్కో ఇంజనీర్లకు అభినందనలు తెలిపిన ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో ఏపీ జెన్కో మరో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు అత్యధిక విద్యుత్ ఉత్పత్తి సాధించింది. 1,650 మెగావాట్ల ఆర్టీపీపీ మొత్తం సామర్థ్యానికి గాను బుధవారం 1,643 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించింది. ఆర్టీపీపీ తొలిసారి ఈ రికార్డు సాధించడంపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీపీపీ ఇంజనీర్లను, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్లాంట్ చరిత్రలో తొలిసారిగా 99.58 శాతం ప్లాంట్ లోడింగ్ ఫ్యాక్టర్ నమోదు చేయడం ఏపీ జెన్కో సాధించిన ఘన విజయమని మంత్రి గొట్టిపాటి కొనియాడారు. సీఎం ఆశయ సాధన దిశగా అహర్నిశలూ శ్రమిస్తున్న జెన్కో ఇంజనీర్ల అంకితభావం వల్లే ఈ రికార్డు సాధ్యమైందని మంత్రి స్పష్టం చేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కేవలం విద్యుత్ ఉత్పత్తిలోనే కాకుండా, వినియోగదారులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు డిస్కంలు, ట్రాన్స్‌కో ఇంజనీర్లు సమిష్టిగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు ప్రతిష్ఠాత్మక 'స్కాచ్' గోల్డ్ అవార్డు

***అధికారులను అభినందించిన చైర్మన్ పట్టాభిరామ్***

మరావతి (చైతన్యరథం) స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు 2025 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక స్కాచ్ గోల్డ్ అవార్డు లభించింది. అమరావతిలోని సచివాలయాన్ని అత్యుత్తమ పనితీరుతో దేశంలోనే మొదటి సారిగా ప్లాస్టిక్ ఫ్రీగా మార్చినందుకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ డి.దశరథరామిరెడ్డి ఈ అవార్డు అందుకున్నారు. ఆ అవార్డును కార్పొరేషన్ ఎండీ బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఈడీ అర్జునరావు గురువారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌కు అందజేశారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీగా మార్చడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని పట్టాభిరామ్ అభినందించారు. గత సంవత్సరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఐదు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ.. ఈ ఏడాది కూడా ఇదే ఉత్సాహంతో ఇంకా ఇటువంటి అవార్డులు ఎక్కువ సాధించాలన్నారు. రాష్ట్రాన్ని ఆదర్శప్రాయంగా నిలపాలని పట్టాభిరామ్ ఆకాంక్షించారు.



# వైసీపీ నాయకుల భూ కబ్జా యత్నంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూమిని కొట్టేసిన వైసీపీ సర్పంచ్.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- సర్వే పేరుతో భూమిని ఆక్రమించేందుకు వైసీపీ నేత యత్నం.. చర్యలు తీసుకోవాలంటూ వినతి
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్ పేట గ్రామానికి చెందిన సోమేజు వెంకటేశ్వర్లు అర్జీ ఇది... నాకు వారసత్వంగా వచ్చిన 1.52 సెంట్ల భూమిని గ్రామంలో కొందరు వైసీపీ నాయకులు కబ్జా చేయాలని చూస్తున్నారు. వైసీపీ హయాంలో అధికారం అడ్డం పెట్టుకుని ఇబ్బంది పెట్టారు. నాకు ఐదుగురు ఆడ పిల్లలు ఉన్నారు. భార్య అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకుని నా సమస్యను పరిష్కరించండి.

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన గంగవరం నాగరాజు వినతి... మా గ్రామంలో సర్వే నెం.141లోని 1.42 సెంట్లు భూమిని మా తాతల కాలం నుంచీ సాగు చేస్తున్నాం. 1994లో పట్టా కూడా ఇచ్చారు. కానీ వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తరువాత ఆ భూమి మా గ్రామ సర్పంచ్ పేరు మీద చూపిస్తోంది. అప్పటి నుంచి ఆ భూమిని ఆ సర్పంచ్ భూమి కొట్టేయాలని చూస్తున్నాడు. మేము ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నాడు. అధికారులంతా అతడికే అనుకూలంగా మాట్లాడుతున్నారు.

పల్నాడు జిల్లా అమరావతి మండలం యండ్రాయి గ్రామానికి చెందిన కర్రి అశోక్ విన్నపం... మా తల్లి మేరి జయంతి పోట్లూరు గ్రామంలో ఎకరా భూమి కొంది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం సర్వే చేసిన తర్వాత 0.80 సెంట్లు మాత్రమే చూపిస్తోంది. గ్రామ స్థాయి అధికారుల సహాయంతో వైసీపీ కి చెందిన ఓ వ్యక్తి మా భూమిని కొట్టేయాలని చూస్తున్నారు. నా భూమిని రికార్డులో ఎక్కించాలి.

గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన వై.హిమబిందు విజ్ఞప్తి... తూర్పు గోదావరి జిల్లా అయినల్లి మండలం కొండుకుదురు గ్రామానికి చెందిన యాళ్ల రామ్‌కుమార్‌తో 2015లో పెద్దలు కుదిర్చిన పెళ్లి జరిగింది. 2016లో పాప పుట్టింది. అనంతనం నాకు కట్నం వేధింపులు ఎక్కువయ్యాయి. నాకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని మా అమ్మ, నాన్నలను నమ్మించి బంగారం, నగదు, భూ డాక్యుమెంట్స్ తీసుకెళ్లిపోయాడు. నన్ను మా పుట్టింటి దగ్గర వదిలి పెట్టి వెళ్లిపోయాడు. పెద్దలతో మాట్లాడి ఎంత ఒప్పించినా నా మాట వినట్లేదు. న్యాయం చేయాలని వేడుకున్నాడు..

గుంటూరు జిల్లా తెనాలి మండలం పిన్నపాడు గ్రామానికి చెందిన పేనుమర్తి బాలకోటేశ్వరి విన్నపం... మా తాత పెనుమర్తి సుబయ్య మాజీ సైనికుడు కావడంతో ప్రభుత్వం ఎకరా భూమి ఇచ్చింది. ఆ తర్వాత అది నా భర్త వెంకటేశ్వర్లుకి వారసత్వంగా వచ్చింది. ఆయన మరణానంతరం ఐతానగర్‌కు చెందిన కొందరు ఆ భూమిని కబ్జా చేశారు. ఆ స్థలంలో చర్చి, రేకుల షెడ్ కూడా వేశారు. ఇందులో మండల స్థాయి అధికారులు చేతి వాటం ప్రదర్శించారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# ఐదు కోట్ల ఆంధ్రుల కల నెరవేరింది

- అమరావతి రాజధానికి చట్టబద్ధత
- రామచంద్రపురంలో భారీ బైక్ ర్యాలీ
- స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు
- ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణమే లక్ష్యం -మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్య రథం): అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపట్ల రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై బైపాస్ రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు హుషారుగా సాగింది. అనంతరం మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ నిజం కోసం నిలబడే నాయకుడు, రాష్ట్ర రథసారథి సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచస్థాయి రాజధాని అమరావతిని నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకున్నారని విమర్శించారు. రాజధాని కోసం సుమారు 34 వేల ఎకరాలు భూములిచ్చిన రైతుల మనోభావాలను కూడా దెబ్బతీశారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఒక చేత్తో తెలుగుదేశం పార్టీ జెండా, మరో చేత్తో జాతీయ జెండా పట్టుకుని బైక్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు.

# అమరావతి ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్య సౌధం

**మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంపై మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. అమరావతికి లభించిన ఈ చట్టబద్ధత తెలుగు ప్రజల భవిష్యత్తుకు భరోసా అని... ఇది ప్రపంచమే గర్వించే ప్రజాస్వామ్య సౌధంగా నిలుస్తుందన్నారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.

అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షల ప్రతిరూపమని పత్తిపాటి అభివర్ణించారు. భూములిచ్చిన రైతుల స్వేదం, మహిళల కన్నీళ్లు, యువత లక్ష్యాల పునాదులపై ఈ నగరం నిర్మితమవుతోంద న్నారు. కూటమి ప్రభుత్వం అమరావతిని నిర్మిస్తుంటే గత 12 ఏళ్లుగా ప్రజలు అనుభవిస్తున్న వేదనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం ఒక పరిష్కారంగా నిలిచిందని తెలిపారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అమరావతిపై జరిగిన దాడులను పత్తిపాటి తీవ్రంగా విమర్శించారు. అమరావతి విధ్వంస మే లక్ష్యంగా సాగిన జగన్ పాలన, ప్రజలకు రక్తపు గాయాలను మిగిల్చిందని మండిపడ్డారు. భూములిచ్చిన రైతులను చిత్రహింసలకు గురిచేసి, రాజధాని మహిళలను అవమానించిన తీరు చరిత్రలో ఒక నల్లటి అధ్యాయమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ఓడిపోయాక మరోలా మాట్లాడటం జగన్ నైజమని విమర్శించారు. రాజధానిపై జగన్ వైఖరి 'ఏటి మల్లన్న.. బోడి మల్లన్న' అన్నట్లుగా ఉంది. కేంద్రం చట్టబద్ధత కల్పించాక ఇప్పుడు కొత్త రాగాలు తీస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. రాజధానిపై ఇప్పుడు కొత్త ప్లాన్లు, ప్రతిపాదనల గురించి మాట్లాడుతున్న జగన్ ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గతంలో రైతుల ప్లాట్లను ఇతరులకు కేటాయించడమే జగన్ దృష్టిలో అభివృద్ధి అని నిలదీశారు. ఇప్పుడు అమరావతి నిర్మాణ ఖ్యాతిని తన ఖాతాలో వేసుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి జగన్నాటకాలను ప్రజలు ఎప్పటికీ నమ్మరన్నారు. అమరావతిని కేవలం రాజధానిగానే కాకుండా, రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసే గొప్ప నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని పత్తిపాటి పుల్లారావు పునరుద్ఘాటించారు.

# బాలల హక్కులకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

**- కమిషన్ చైర్మన్ వేటుకూరి**



మంగళగిరి (చైతన్యరథం): బాలల హక్కులకు విఘాతం కల్పిస్తే సహించేది లేదని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణరాజు హెచ్చరించారు. శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో జరిగిన ఘటనలపై గురువారం ఆయన సమీక్షించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో బాలికపై అత్యాచారం, ఆ తర్వాత హత్య జరిగిన ఘటన... అన్నమయ్య జిల్లా పుంగనూరులోని మునిసిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని ఐదుగురు బాలికలు అస్వస్థతకు గురైన ఘటనలపై వేటుకూరి ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులైన పేద బాలికలను, వారి తల్లితండ్రులను మోసం చేసి ఎందరో పసిమొగ్గలను చిదిమేసిన నిందితుడు కలవల వెంకటేశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారని తెలిపారు. పోక్సో, అత్యాచారం, హత్యా నేరాల కేసులు నమోదు చేశారని వివరించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని మదనపల్లి జిల్లా అధికారులను ఆదేశించామని వివరించారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా తాను నాలుగు బాధ్యతలు చేపట్టానని, తనతో పాటు ఆరుగురు సభ్యులతో కమిషన్ రాష్ట్రంలో బాలల హక్కుల కోసం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం ఘటనపై కమిషన్ సభ్యులు పి.నాగమానస, చల్లా మధుసూదనరావు, ఎం.గంగ సూర్యనారాయణ, చిత్తూరు జిల్లాలో కమిషన్ సభ్యులు పి.పద్మలత, ఉండవల్లి గాంధీబాబు అక్కడకు వెళ్లి నివేదిక సమర్పించాలని వేటుకూరి కోరారు.

**బాల సంరక్షణ కేంద్రాలకు గ్యాస్ కష్టాలు**

**నిరంతర ఎల్పీజీ సరఫరా కల్పించాలని విజ్ఞప్తి**

రాష్ట్రంలోని బాల సదనాలు, శిశు గృహాలు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్, సంక్షేమ వసతి గృహాలు, జూనియర్ కాలేజీలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు వంట గ్యాస్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వేటుకూరి తెలిపారు. ఈ మేరకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కమిషనర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. వంట గ్యాస్ సరఫరాలో అంతరాయం వల్ల ఈ సంస్థల్లో ఆహార తయారీ కార్యక్రమాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. పిల్లలకు సమయానికి భోజనం అందించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. అందువల్ల రాష్ట్రంలోని కలెక్టర్లు అందరూ సంబంధిత సంస్థలను గుర్తించి, గృహ వినియోగం కేటగిరీలో తక్షణం నిరంతర ఎల్పీజీ సిలిండర్ సరఫరా కల్పించాలని, ఆహార సేవలు అంతరాయం లేకుండా కొనసాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

## అమరావతి చట్టబద్ధం చరిత్రాత్మకం... ఏ దుష్ట శక్తి ఆపలేదు : ఎమ్మెల్యే చింతమనేని



అమరావతి (చైతన్యరథం): అమరావతి రాజధాని బిల్లుపై రాజ్యసభలో ఆమోదింపు పొందిన నేపథ్యంలో గురువారం ఉదయం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం రామసింగవరం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన భారీ బైక్ ర్యాలీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండాను చేతపట్టి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరావతి రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ గారి, అమరావతి రాజధానికి అన్ని విధాల సహకారం అందిస్తూ ఈనాడు రాజధాని చట్టబద్ధత బిల్లును సత్వరమే ఆమోదించేలా చర్యలు చేపట్టిన భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి బీజేపీ పెద్దలకు ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలవరం గడ్డపై అమరావతి సంబరాలు: హోరెత్తిన బైక్ ర్యాలీ



పోలవరం (చైతన్యరథం): పోలవరం మండలం పోలవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, పోలవరం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ శుభ పరిణామాన్ని ఆహ్వానిస్తూ పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. బొరగం శ్రీనివాసులు స్వయంగా సామాన్య ప్రజలను, కార్యకర్తలను కలుపుకుని ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. రాజధాని నిర్ణయం పట్ల ప్రజల్లో ఉన్న ఆనందాన్ని పంచుకుంటూ వారితో మమేకమయ్యారు. పోలవరం మండల కేంద్రంలో దాదాపు 2 కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకుల నినాదాలతో పోలవరం వీధులు మార్మోగాయి బాణసంచా వెలుగులు, ర్యాలీ పొడవునా టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుతూ కార్యకర్తలు, ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు: ర్యాలీ అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న శ్రీనివాసులు, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా రాజధాని అభివృద్ధికి బాటలు పడటం పట్ల ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు."

## ఆంధ్రుల కలల రాజధానిగా అమరావతి : ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంటు వేదికగా చట్టబద్ధత లభించడం ఐదు కోట్ల ఆంధ్రుల కల నెరవేరిన తరుణంలో భూములిచ్చిన రైతుల మహా త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ ఈ విజయాన్ని ఊరూరా పండుగలా.. అమరావతి కేంద్రంగా రాష్ట్రంలోని 26 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని నిజం చేస్తూ ఈరోజు అమరావతిని రాజధానిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పాస్ చేసినందుకు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి కొవ్వూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి విజయ విహార్ సెంటర్ మీదుగా బస్ స్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాగంగా మహిళలు 1800 అడుగుల పొడవు గల జాతీయ జండా ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, AMC ఛైర్మన్ నాదేళ్ల శ్రీరామ్, పార్లమెంటు కమిటీ, క్లస్టర్-బూత్ ఇన్‌ఛార్జ్‌లు, మండల-గ్రామ కమిటీ సభ్యులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని

- భవిష్యత్తులోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం
- రాష్ట్రం పట్ల, రాష్ట్ర ప్రజల పట్ల జగన్‌కు ఏమాత్రం అవగాహన లేదు
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ చట్టం లోక్‌సభలో ఆమోదం పొందడంతో రాజధాని రైతుల త్యాగాలకు సరైన న్యాయం జరిగిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపాలెంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. అమరావతి విషయంలో జగన్ విధానాలను తూర్పారబట్టారు. ప్రపంచంలో ఎక్కడైనా రాజధాని అవసరం లేదన్న నాయకుడు ఉన్నాడా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పై ఉన్న నమ్మకంతో రాజధానికి ఒక్క రూపాయి కూడా పెట్టుబడి లేకుండా వేల మంది రైతులు స్వచ్ఛందంగా భూమిని అందించారని, వైసిపి హయాంలో పాడు పెట్టకుండా ఆ భూమిని అభివృద్ధి చేసి ఉంటే ఎన్నో కంపెనీలు వచ్చి ఉండేవని, యువతకు ఉపాధి దక్కేదన్నారు. నాడు రాష్ట్రానికి బంగారు బాతులాంటి అమరావతిని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మరలా ఆ రాజధానికి పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేస్తుంటే పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. జగన్ మాటలు వింటుంటే అతన్ని అర్జెంటుగా మానసిక వైద్యులకు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో పొరపాటున పిచ్చి తుగ్లక్ లు ఎవరు వచ్చినా అమరావతికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మరింత పటిష్టమైన చట్టబద్ధత కల్పించాలని మల్టీ నేషనల్ కంపెనీలు సైతం కోరుతున్నాయని దానికి తగినట్లుగా నేడు బిల్లు పాస్ అయిందన్నారు. రాజధాని మరలా మార్చలేమా? అసెంబ్లీలో తీర్మానం పెట్టలేమా? అంటూ జగన్ మాట్లాడుతున్నారని, జగన్ కు అసలు రాష్ట్ర ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల ఏమాత్రం అయినా బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. మావిగన్ పెట్టాలని ఏదేదో పనికిమాలిన ప్రతిపాదనలు తేవడం చూస్తుంటే ఇక భవిష్యత్తులో ఎన్నటికీ అధికారంలోకి రాలేమని, ప్రజలు అధికారంలోకి రానివ్వరని తెలిసి మతిభ్రమించి ఈ విధంగా మాట్లాడుతున్నారని అర్థమవుతుందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల సారధ్యంలో అమరావతిలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

## ఏపీ పునర్విభజన చట్టసవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం నేడు చారిత్రాత్మక దినం

- రాజధాని అమరావతికి పట్టిన వైసీపీ గ్రహణం నేటితో వీడింది
- విజయోత్సవ సంబరాలలో వనమాడి మోహన వర్మ, మల్లిపూడి వీరు



కాకినాడ (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతి విషయంలో నేడు మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఈరోజు ఒక చారిత్రాత్మక దినంగా నిలిచిపోతుందని కాకినాడ జిల్లా ప్రొఫెషనల్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం లభించిన సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్, టౌన్ హాల్ సెంటర్ నందు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముందుగా సర్వ మత ప్రార్థనలు నిర్వహించి, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి దారి పొడవునా నగర ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌వర్మ మల్లిపూడి వీరు మాట్లాడుతూ... అమరావతి బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందుదని, కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఇది సాధ్యమైందని, ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ళు రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేశారని, అమరావతి అంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్ అనీ, అమరావతి పేరు వింటే జగన్‌కు కంపరంగా ఉంటుందని, అందుకే నిత్యం ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు.

## వెలమకొత్తూరు హైస్కూల్‌లో మిడ్డే మీల్స్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే యనమల దివ్య



తుని (చైతన్యరథం): తుని మండలం వెలమ కొత్తూరు జడ్పీ హైస్కూల్‌ను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యనమల దివ్య సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకంపై సమీక్షించారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి పిల్లలకు స్వయంగా భోజనాలు వడ్డించిన ఆమె అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో ముచ్చటించారు. పాఠశాల మౌలిక సమస్యలపై టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, బొప్పన రాము తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి శాశ్వత రాజధాని హోదాపై హర్షం



కాకినాడ (చైతన్యరథం): ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను గౌరవిస్తూ, అమరావతి శాశ్వత రాజధాని హోదా బిల్లుకు పార్లమెంటులో పూర్తి మెజారిటీతో చట్టబద్ధత కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, అందరినీ ఏకతాటిపైకి తెచ్చి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు భరోసానిచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకి, జనసేన అధినేత ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, అద్భుత నాయకత్వం కలిగిన యువనాయకుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆంధ్రుల శాశ్వత రాజధానిగా అమరావతి నగర నిర్మాణం

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షులు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతి పేరును మార్చాలని సూచిస్తూ మావిగన్ అనే పేరును ప్రస్తావించడం రాజకీయ, సామాజిక వర్గాల్లో హాస్యాస్పద వ్యాఖ్యలు చర్చకు దారితీసింది అంటూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ హిందూ భావోద్వేగాలపై దాడిగా అభివర్ణించారు. అమరావతి అనేది కేవలం ఒక నగరపేరు కాదు. ఇది ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన పవిత్రమైన పేరు. పురాణాల్లో దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన ఈ పేరును వ్యంగ్యంగా మార్చాలని ప్రయత్నించడం బాధాకరం అని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా ఉన్న పేర్లను ఇలా తేలికగా తీసుకోవడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని తెలిపారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన ఏపీ కూటమి ఎంపీలు

**●మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రధానిని కలిసి అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదానికి కృషిచేసిన ప్రధాని మోదీకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీలు**



బిల్లుకు పూర్తి మెజారిటీతో పార్లమెంటు ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి నారా లోకేష్, సహచర ఎంపీలతో కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) తెలిపారు.

న్యూఢిల్లీ/ విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో, రాజ్యసభలోనూ ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందినందుకు కృషి చేసినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి పార్టీల ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు. యువనేత, రాష్ట్ర విద్య - ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో గురువారం పార్లమెంటులో ప్రధానమంత్రి మోదీని ఆయన కార్యాలయంలో రాజ్యసభ, లోకసభలో కూటమి పార్టీ ఎంపీల బృందం కలిసింది. ప్రధానమంత్రిని నారా లోకేష్ నేతృత్వంలో అమరావతి ప్రాంత విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్‌తో పాటుగా కలిసిన ఎంపీలు ప్రత్యక్షంగా ధన్యవాదాలు తెలిపారు. ఐదుకోట్ల ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపిన విధంగానే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర త్వరితగతిన వచ్చేలా చూడాలని ప్రధానమంత్రిని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్, ఎంపీల బృందం కోరినట్లు శివనాథ్ తెలిపారు. అదేవిధంగా అమరావతి ప్రాంత అభివృద్ధికి నిధుల కేటాయింపు, రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులపై సైతం ప్రధానితో మంత్రి నారా లోకేష్‌తో కలిసి చర్చించినట్లు వివరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోది సైతం మంత్రి నారా లోకేష్, ఎంపీల బృందం విజ్ఞాపనకు సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంత అభివృద్ధికి సైతం తన సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రధాని మోదీ హామీ ఇచ్చినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు.

# దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు

**◆విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు**



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత హోదా కల్పిస్తూ చట్టబద్ధత కోసం ప్రవేశపెట్టిన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం పట్ల ముస్లిం మైనారిటీలు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో గణపతిరావు రోడ్డులోని ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి గురువారం సంబరాలు చేశారు. కేకు కోసి అమరావతికి చట్టబద్ధత కోసం కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులైన మంత్రి నారా లోకేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్‌తో పాటుగా లోక్‌సభ, రాజ్యసభలోని కూటమి పార్టీల ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. జై అమరావతి.. జై చంద్రబాబునాయుడు నాయకత్వం అంటూ నినాదాలు చేశారు.

# అమరావతిని ఏకైక రాజధానిగా పార్లమెంట్ ఆమోదించడం చారిత్రాత్మకం

విజయవాడ (చైతన్యరథం): "ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అమరావతి" బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన సందర్భంగా, విజయవాడ భవానీపురంలోని శివాలయం సెంటర్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మిన్నంటేలా సంబరాలు నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శివాలయం సెంటర్లో బాణసంచా కాల్చి, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి పండుగ వాతావరణంలో "జై అమరావతి - జై ఆంధ్రప్రదేశ్" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌ఛార్జ్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ.. అమరావతి ఆకాంక్ష నెరవేరడం రాష్ట్ర ప్రజలందరి విజయం అని కొనియాడారు. "గత ఐదేళ్లుగా అమరావతి రైతులు, మహిళలు చేసిన పోరాటానికి నేడు పార్లమెంట్ సాక్షిగా న్యాయం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలనేది తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నిశ్చితాభిప్రాయం. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడింది." అని యేదుపాటి రామయ్య తెలిపారు

# అమరావతికి చట్టబద్ధత దక్కడంతో నూజివీడు ప్రజల్లో పెల్లుబికిన ఆనందం



నూజివీడు (చైతన్యరథం): జయహో అమరావతి.. .జయహో చంద్రబాబు నినాదాలతో నూజివీడు పట్టణం దద్దరిల్లింది. రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు లోక్‌సభ, రాజ్యసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొంది, చట్టబద్ధత లభించడం పట్ల నూజివీడు తెలుగుదేశంపార్టీ శ్రేణులు, ప్రజల్లో ఆనందం పెల్లుబికింది. రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో భారీగా టపాసులు కాల్చి పార్టీ శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. పట్టణ ప్రజలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. "అమరావతి శాశ్వతం... అమరావతి అజేయం" అంటూ టీడీపీ శ్రేణులు నినదించారు. భారీ బైక్ ర్యాలీతో నూజివీడు పట్టణంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు సందడి వాతావరణాన్ని నెలకొల్పారు. భారీ కేక్ కట్ చేసి అమరావతి సంబరాలు నిర్వహించారు. నూజివీడు గాంధీ సర్కిల్‌లోని గాంధీ బొమ్మకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ.... జగన్మోహన్ రెడ్డి పాలనలో రాజధాని ఏదో చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితి నుండి... మా రాజధాని అమరావతి అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకురావడం ప్రతి తెలుగువారు గర్వించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువమంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# కుక్కతోక వంకర పోదు... రాజధానిపై జగన్ వక్రబుద్ధి మారదు

**●తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు... రాష్ట్రానికి న్యాయం చేస్తానంటే హాస్యాస్పదం**

**●ఏపీలో కూటమి ప్రభుత్వం శాశ్వతం... రాజధాని అమరావతి నిత్య శాశ్వతం : మంత్రి కొలుసు పార్థసారిథి**



విజయవాడ (చైతన్యరథం): తెలుగు ప్రజలను రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితుల్లోకి నెట్టి, బాధ్యతాయుతంగా కట్టాల్సిన రాజధానిని దుర్మార్గంగా కూల్చేసి, రాజధాని పేరుతో రాష్ట్ర భవిష్యత్తుతో మూడుముక్కలాట ఆడిన వారికి... లోక్‌సభ, రాజ్యసభలో చట్టబద్ధత పొందిన అమరావతి బిల్లు చెంపపెట్టు అని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం... ప్రజలను అవమానించే ప్రభుత్వం ఏదో రాష్ట్ర ప్రజలకు ఈ రాజధాని బిల్లే రుజువు చేసిందన్నారు. అమరావతి ఆడబిడ్డలు కార్చిన ప్రతి కన్నీటిబొట్టుకు రాజధాని అమరావతి చట్టబద్ధతతో న్యాయం జరిగింది. ఒకే రాజధాని ఒకేరాష్ట్రం అంటూ రాజధాని రైతులు చేసిన నినాదాలు నేడు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. రాజధానిని కుప్పకూల్చి, రాష్ట్రభవిష్యత్తుతో చెలగాటమాడిన వారు నేడు 11సీట్లతో ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోలేని దుస్థితిలో ఉండి కూడా, రాజధాని విషయంలో వక్రబుద్ధిని ప్రదర్శించడం... రాష్ట్రంపట్ల వారికి ఉన్న విద్వేష భావజాలానికి నిలువెత్తు నిదర్శనం. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వాడు, రాష్ట్రానికి న్యాయం చేస్తామంటే అది పూర్తిగా అవాస్తవం, హాస్యాస్పదం. ఈ రాష్ట్ర ప్రజల కలలను నెరవేర్చే నాయకుడు చంద్రబాబు అని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది కూటమి ప్రభుత్వమేనని ప్రజలు 2024 ఎన్నికల్లో 164సీట్లతో ప్రజాప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు.... ప్రజావిద్రోహ శక్తులను 11సీట్లకు పరిమితం చేశారు. కుక్కతోక వంకర పోదు అన్నది ఎంత నిజమో.... వైసీపీ నేతల్లో అమరావతిపై, రాష్ట్ర రాజధానిపై విద్వేష భావజాలం తగ్గదు, వీలైతే పెరుగుతుంది అన్నది అంతే నిజం. జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితులు పోయాయి.

# అమరావతి బిల్లు ఆమోదంపై గుడివాడలో శ్రేణుల సంబరాలు



గుడివాడ (చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్, రాజ్యసభ ఏకగ్రీవంగా ఉభయసభలు ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుడివాడ కూటమి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయం నుండి నెహ్రూ చౌక్ సెంటర్ వరకు జై అమరావతి అంటూ నినాదాలు చేస్తూ కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ చౌక్ సెంటర్లో టపాసులు పేలుస్తూ నినాదాలు చేసిన నాయకులు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ....రైతుల త్యాగాలకు న్యాయం... నేడు ఓ చారిత్రాత్మక రోజు అన్నారు. 12 ఏళ్లుగా రాజధానిపై అస్పష్టత... అభివృద్ధి, పెట్టుబడులు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం వైకాపాదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధాని దిశగా అడుగులు వేస్తుందని, ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# అమరావతే అజరామరం... వేమూరులో విజయోత్సవ ర్యాలీ



వేమూరు (చైతన్యరథం): భారత లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భంగా వేమూరు నియోజకవర్గంలో వేమూరు గ్రామంలో ఎంపీడీవో ఆఫీస్ నుండి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి, వేమూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విజయోత్సవ సభలో వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. వేమూరు గ్రామంలో నిర్వహించిన సంబరాలు ప్రజా విజయోత్సవంగా మారాయి. క్రాకర్స్ కాల్చి, భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలు తమ ఆనందాన్ని ఘనంగా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 41 రాజకీయ పార్టీలలో 40 పార్టీలు అమరావతి అభివృద్ధికి మద్దతు తెలపగా, వైసీపీ ప్రభుత్వం మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా నిలిచిందని నాయకులు స్పష్టం చేశారు. దేశం మొత్తం అమరావతికి అండగా నిలిచిన ఈ సమయంలో, రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి వైసీపీ ప్రభుత్వం వ్యతిరేకించడం ప్రజల ఆకాంక్షలకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు–2026 ఆమోదం పొందడం చారిత్రాత్మకం. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది. అమరావతికి లభించిన గౌరవం ప్రతి ఆంధ్రుడికి గర్వకారణం. ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో అండగా నిలిచారు. 2015లో శంకుస్థాపన నుంచి 2025 పునర్నిర్మాణం వరకు ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించారు. కేంద్ర ప్రభుత్వం, హోంమంత్రి అమిత్ షా పూర్తి సహకారం అందించారు. పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అమరావతిపై అంబరాన్నంటిన సంబరాలు

ఒంగోలు (చైతన్యరథం): అమరావతి రాజధానిగా పార్లమెంటులో ఆమోదం పొందిన సందర్భంగా ఒంగోలు నగరంలో మినీ స్టేడియం నుండి చర్చి సెంటర్ వద్ద వరకు కూటమి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. నాయకులు ఈ సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టుకున్నారు.

కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీ.విజయకుమార్, ఒంగోలు ఏఎంసీ రాచగొర్ల వెంకటరావు, మహిళలు, యువత, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కాపురంలో ...

మార్కాపురం (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు, కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పూల సుబ్బయ్య కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే అమరావతి అని మహానగరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూడబోతున్నామని, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు మతిభ్రమించి మావిగన్ అనే నగరాన్ని తయారు చేయాలని పిచ్చి పిచ్చి ప్రేలాపయిలు పేలుతున్నాడని అతని మానసిక పరిస్థితి బాగోలేదు అని అర్థమవుతుందని అన్నారు.



పార్లమెంటులో అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించడంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కి మంత్రి నారా లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమరావతికి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించారన్నారు. కనీసం ఈ రెండేళ్లలో అయినా జగన్ బుద్ధి తెచ్చుకోకుండా మరింత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అప్పట్లో మూడు రాజధానులని.. ఇప్పుడు మావిగన్ అని మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అమరావతి రాజధానిగా చరిత్రలో నిలిచిపోతుందని.. ఇందులో మనమంతా ఉన్నందుకు గర్వపడాల్సిన విషయం అని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేశారు.

## వీఆర్సీ సెంటర్‌లో ...

వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు టిడిపి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మహిళలు జాతీయ జెండాలతో పెద్ద ఎత్తున పాల్గొని, 'దేవతల రాజధాని వర్ధిల్లాలి' అంటూ గళమెత్తారు. "జై చంద్రబాబు.. జై జై నారాయణ" నినాదాలతో హోరెత్తించారు ఈ విజయం రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకమని సిటీ నియోజకవర్గ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. నాడు నరేంద్ర మోదీ చంద్రబాబు నాయుడు కలిసి శంకుస్థాపన చేసిన అమరావతి ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవమని, దానిని అద్భుతంగా నిర్మించే సత్తా మంత్రి పొంగూరు నారాయణ కి ఉందని టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి పేర్కొన్నారు.




## తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో ....

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధ గుర్తింపు లభించిన సందర్భంగా, తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టిడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీబీసీ చైర్‌పర్సన్ మన్నూరు సుగుణమ్మల సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, అమరావతికి చట్టబద్ధత రావడం ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారమైందని తెలిపారు. రైతుల త్యాగానికి ఇది నిజమైన గౌరవమని, ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరిగిన చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, పట్టుదల వల్లే అమరావతి శాశ్వత రాజధానిగా నిలిచిందని కొనియాడారు. అలాగే మంత్రి నారా లోకేష్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు.



## 47వ డివిజన్‌లో..

నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో "అమరావతి" పేరుతో దీపాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 47 డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, మహిళా శక్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అమరావతికి మద్దతుగా స్థానికులు తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించి ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "మన రాజధాని అమరావతి" అంటూ గర్వంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి అలేఖ్య, కూకట్లపల్లి లక్ష్మి, ఉమామహేశ్వరి, పూజారి సారిక, పాలూరు విమల, గుంజి రత్నమ్మ, జిల్లెల్ల లక్ష్మీదేవమ్మ, పాజర్ల సుహాసిని, ఉపాధ్యక్షులు మదనంబేటి మునిశేఖర్, కంచి కృష, కలవకుంట సుధా, నీలకంఠ మునికృష్ణ, వీరమల్ల చంద్ర, సురేంద్ర సింగ్, కంచి రాధాకృష్ణ, వెంకట శేషయ్య, ఈశ్వరి బాయి, అర్జున్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.







ఒంగోలు నగరంలోని జీజీహెచ్ ఆడిటోరియంలో జరిగిన జిల్లా స్థాయి బడ్జెట్ అవుట్ రీచ్ క్యాంపెయిన్ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు పి. రాజాబాబు, విజయ సునీత, ఎస్.ఎన్ పాడు, కనిగిరి శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి లతో కలిసి పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు



పుట్టపర్తిలో కొవ్వొత్తులు వెలిగించి ఆనందం పంచుకుంటున్న పుట్టపర్తి ఎమ్మెల్యే సిందూర, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి



దర్శిలో కొవ్వొత్తులతో ఆనంద పంచుకుంటున్న కూటమి శ్రేణులు

# చెత్త రహిత సమాజమే లక్ష్యం

## స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణ పరిసరాల పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు గిద్దలూరులో 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రథం కేవలం చెత్తను సేకరించే వాహనం మాత్రమే కాదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చే ఒక వేదిక అని పేర్కొన్నారు. ఈ పథకం ప్రాథమిక ఉద్దేశం ప్రజలకు చెత్తపై అవగాహన కల్పించడం, ప్లాస్టిక్, ఇనుము, కాగితం వంటి వ్యర్థాలను పారవేయకుండా, వాటిని తిరిగి ఉపయోగించుకునేలా ప్రోత్సహించడం. "చెత్తను ఇవ్వండి, సరుకులు తీసుకోండి" అనే నినాదంతో ప్రజలను భాగస్వాములను చేయడమని నిత్యావసర సరుకులను ప్రతిఫలంగా ఇవ్వడం ద్వారా ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడం అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం నిల్వ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా సేకరించడం ఈ రథం యొక్క ముఖ్య లక్ష్యమని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల కలిగే అపరిశుభ్రతను నివారించి, దోమల పెరుగుదల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడటం పథకంలో ప్రధానమన్నారు.



జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)
చైతన్యరథం




# అభివృద్ధికి ఆయువు పట్టు.. అమరావతి

అనంతపురం (చైతన్యరథం): అమరావతికి చట్టబద్ధత లభించడంపై నిర్వహించిన కూటమి పార్టీల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత చేస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం లభించడంపై అనంతపురం నగరంలో సంబరాలు అంబరాన్నంటాయి. కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు డప్పు కొడుతూ సందడి చేశారు. గురువారం సాయంత్రం టవర్ క్లాక్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. వేలాది మందితో జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ ఒక సందడి వాతావరణంలో ఈ విజయోత్సవ ర్యాలీ సాగింది. మార్గమధ్యలో టపాసులు పేలుస్తూ, డప్పులు కొడుతూ, నృత్యాలు చేస్తూ నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ



ఈరోజు ప్రతి తెలుగు వాడు గర్వంగా నా రాజధాని అమరావతి అంటూ చెప్పుకుంటున్నారని అన్నారు. ఇన్ని రోజులు మన పిల్లలు కూడా రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ పంపారన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ఆమోదం లభించడం ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. ఇక రాజధానిని ఎవరూ కదిలించలేరన్నారు. ఎప్పటికీ ఏపీకి శాశ్వత రాజధాని అమరావతేనని పూల నాగరాజు స్పష్టం చేశారు.ఏడీసీసీ బ్యాంకు చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డి, శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి సంబరాలు పెద్దఎత్తున నిర్వహించారు. ముందుగా రాజ్యాంగా నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, జ్యోతిరావ్ పూలే గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్



మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది.




### శింగనమల మండల కేంద్రంలో

శింగనమల మండల కేంద్రంలో అంబేద్కర్‌కు పూలమాలవేసి మండల పార్టీ అధ్యక్షులు గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ వెంకటేశు సర్పంచ్ రాజు కొయ్యగుర పెద్దన్న మాజీ ఎంపిటిసి వెంకట రాముడు జడేజా శంకర్ ఎర్రి స్వామి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు. ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంటులో ఏకగ్రీవంగా ఉభయసభలు ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపిఎస్ఆర్‌టిసి రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు గారి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాలుస్తు అమరావతి రాజధాని అని నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వడ్డే వెంకట్ మాజీ ఛైర్మన్ గౌస్ మోద్దీన్, ఏపి రాష్ట్ర కార్యదర్శులు కొండవీటి భావన, రాయల్ మురళి, సీనియర్ నాయకులు కె. సుధాకర్ నాయుడు, ఏపి లింగాయత్ ఫెడరేషన్ ఛైర్మన్ తుల్జాపూర్ స్వప్న, మాజీ మేయర్ స్వరూప, పార్లమెంటు కమిటీ సభ్యులు కృష్ణకుమార్, తాజుద్దీన్, కంతా దేవి, పార్టీ సీనియర్ నాయకులు కూచి హరి, బళ్ళారి నౌషద్ ఆలీ, దళవాయి వెంకటనారాయణ, డిష్ ప్రకాష్, మణికంఠ బాబు, బిఎస్ మున్వర్, తదితరులు పాల్గొన్నారు.

### తాడిపత్రిలో ఘనంగా అమరావతి వేడుకలు

తాడిపత్రి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి లోక్‌సభలో చట్టబద్ధత లభించిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన స్వగృహం నుండి కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు. ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.తరువాత మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం రాజధాని అమరావతి చట్టబద్ధత సాధించిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి క్యాండిల్స్ వెలిగించారు. ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.





# అంబరాన్నంటిన సంబరాలు

పెనుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా, రాష్ట్రానికి స్వంత రాజధాని సాధనలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. అమరావతి కు చట్టబద్ధత కల్పించే దిశగా చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం రాష్ట్ర ప్రజలకు ఆనందదాయకమైన సందర్భంగా నిలిచింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పెనుకొండలోని తన నివాసం ముందు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి దీపాలు వెలిగించి దీపహారతులు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరావతి రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత లభించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా కీలక అడుగని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల దీర్ఘకాల ఆశలు నెరవేరుతున్న ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# చట్టబద్ధత సాధించిన అమరావతి

రాప్తాడు (చైతన్యరథం): అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం ద్వారా రాజధానిపై కమ్ముకున్న చీకట్లు తొలగిపోయాయని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో ఆమోదం తర్వాత ఆమె హైదరాబాద్ లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అమరావతికి వెలుగులు వచ్చాయన్న సంకేతంగా దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇది ఒక చారిత్రాత్మకమైన రోజు అని అన్నారు. ఐదున్నర కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకు ఇక అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందన్నారు. రైతులు ఎంతో త్యాగంతో 30 వేల ఎకరాల భూమిలిస్తే జగన్మోహన్ రెడ్డి అమరావతిలో విధ్వంసం సృష్టించారన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జగన్ కు గట్టిగా బుద్ధి చెప్పినా ఆయన తీరు మారలేదన్నారు. మావిగన్ పేరుతో ఇంకో ప్రతిపాదన తీసుకురావడం ఆయన కుట్రలకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి తీరు గురించి అర్థం చేసుకున్నారన్నారు. ఇక ఎవరు వచ్చినా అమరావతిని కదిలించలేరని.. ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన రోజని ఎమ్మెల్యే సునీత అన్నారు...ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి దీపాలు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పటాసులు పేల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అమరావతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ కార్యాలయం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగింది.



## ఏపీ పారిశ్రామికాభివృద్ధిలో

# ప్రవాసాంధ్రుల పాత్ర కీలకం

### ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు



**సిడ్నీ:** పారిశ్రామికంగా పురోగమిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రస్థానంలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆస్ట్రేలియా విభాగం ఆధ్వర్యంలో "వ్యాపార అవకాశాలు- ఆంధ్రప్రదేశ్" పేరిట సిడ్నీలోని నార్‌వెస్ట్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది.

సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించిన భాస్కరరావు ఏపీలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక అనుకూలతలను వివరించారు. ఐటీ, మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రో-ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సులభతర వాణిజ్య విధానాల (Ease of Doing Business) గురించి ఆయన సవివరంగా ప్రెజెంట్ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ప్రవాస తెలుగు పారిశ్రామికవేత్తలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. మాతృభూమిపై మమకారంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రవాసాంధ్రులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియాలోని తెలుగు వ్యాపార వర్గాలకు ఏపీ ఛాంబర్స్ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ ఆస్ట్రేలియా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. భాస్కరరావు వంటి దార్శనికత ఉన్న నాయకుడి సూచనలు ప్రవాసాంధ్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయ న్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్ర అభివృద్ధికి, ప్రవాస పెట్టుబడులకు మధ్య ఒక బలమైన అనుసంధానం ఏర్పడిందని హర్షం వ్యక్తం చేశారు.



**టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఆస్ట్రేలియాలో కేక్ కట్ చేస్తున్న ఆ పార్టీ నేతలు**



# గల్ఫ్ దేశాల్లో 'జై అమరావతి' నినాదాలు

## కువైట్‌లో ప్రవాసాంధ్రుల సంబరాలు

**కువైట్:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి పార్లమెంటు ఆమోదం పొందిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులు సంబరాలు నిర్వహించారు. ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ రవి వేమూరు పిలుపు మేరకు గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ విభాగం ఈ వేడుకలను ఏర్పాటు చేసింది. ఏపీలో చీకటి రోజులు పోయి కొత్త వెలుగులు ప్రసరించాయి అంటూ కొవ్వొత్తులు వెలిగించి సందడి చేశారు.

అమరావతిని రాజధానిగా స్థిరీకరించడం రాష్ట్ర భవిష్యత్తును మార్చే గొప్ప నిర్ణయమని గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ కొనియాడారు. "ఇది కేవలం ఒక నగరం కాదు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. రైతుల అసమాన త్యాగాలు, ప్రవాసాంధ్రుల నిరంతర మద్దతు వల్లే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైంది" అని ఆయన పేర్కొన్నారు.

వేడుకల్లో ఓలేటి రెడ్డియ్య, ముస్తాక్‌ఖాన్, మురళి కేమినేని, రవి మలిశెట్టి, కరీముల్లా సయ్యద్, ఇస్మాయిల్, సాంబ శివ రెడ్డిలతో పాటు ప్రముఖ ఉర్దూ కవి షేక్ సయ్యద్ నాజర్ తదితరులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా అమరావతి కోసం ఏకతాటిపైకి రావడం గర్వకారణమని ప్రవాసులు చాటిచెప్పారు. రాజధాని నిర్మాణంలో తమ వంతు ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని అందిస్తామని ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. సాంస్కృతిక ప్రదర్శనలు, అభినందన సభలతో కువైట్ వీధులు 'జై అమరావతి' నినాదాలతో హోరెత్తాయి.

# ప్రాణ రక్షణకు... 'తానా' శిక్షణ

### అట్లాంటాలో 'సీపీఆర్'పై అవగాహన సదస్సు...ప్రవాసాంధ్రుల అనూహ్య స్పందన





**అట్లాంటా (యూఎస్‌ఏ):** అత్యవసర పరిస్థితుల్లో ఒక ప్రాణాన్ని కాపాడటం కంటే మించిన సేవ లేదని చాటిచెప్తూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అట్లాంటాలో నిర్వహించిన 'సీపీఆర్' శిబిరం విజయవం తమైంది. తానా సౌత్ ఈస్ట్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వందలాది మంది ప్రవాసాంధ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**నిపుణుల పర్యవేక్షణలో 'హ్యాండ్స్-ఆన్' శిక్షణ:**

ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లలిత మేడిపల్లి నేతృత్వంలోని వైద్య బృందం శిక్షణ ఇచ్చింది. సిద్ధాంతపరంగానే కాకుండా డమ్మీ బొమ్మల సహాయంతో సీపీఆర్ ఎలా చేయాలో హాజరైన ప్రతి ఒక్కరికీ ప్రయోగాత్మకంగా నేర్పించారు.

**కీలకాంశం:** గుండెపోటు వచ్చిన మొదటి కొన్ని నిమిషాల్లో (Golden Hour) బాధితుడికి అందించాల్సిన ప్రాథమిక చికిత్సపై 50 మందికి పైగా సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

**నైపుణ్యం:** మెడికల్ టీమ్ వచ్చేలోపు బాధితుడి శ్వాసను, గుండె స్పందనను పునరుద్ధరించే కీలక నైపుణ్యాలను ప్రతి ఒక్కరూ అభ్యసించారు.

**సమాజ హితమే లక్ష్యం - 'తానా' నాయకత్వం:**

తానా అధ్యక్షుడు నరేన్ కోడాలి, ఈవీపీ శ్రీని లావు, ఉమెన్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ సోహిని అయనాల సమన్వయంతో జరిగిన శిబిరంపై 'తానా' నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఇలాంటి ప్రాణరక్షణ నైపుణ్యాలు ప్రతి ఇంట్లో ఒకరికి ఉండాలన్నదే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

ఈ సేవా కార్యక్రమంలో 'తానా' ప్రముఖులు శేఖర్ కొల్లు, మధుకర్ యార్లగడ్డ, భరత్ మద్దినేని, మాజీ అధ్యక్షుడు అంజయ్యచౌదరి లావు, సునీల్ దేవరపల్లి పాల్గొని తమ మద్దతు తెలిపారు. 'తానా' స్థానిక వాలంటీర్లు మాలతి నాగభైరవ, పూలని జస్టి, ఆర్థిక అన్నే, ఉప్పు శ్రీనివాస్, ఇతరుల నిరంతర కృషిని నాయకత్వం కొనియాడింది.





# ప్రజలు-పోలీసుల వారధి 'నాట్స్'

### ఎడిసన్ టౌన్‌షిప్‌లో 'కాఫీ విత్ కాప్స్'... ప్రవాస భారతీయులకు భద్రతపై అవగాహన

**ఎడిసన్ (న్యూజెర్సీ):** అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తాజాగా ఎడిసన్ టౌన్‌షిప్‌లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'కాఫీ విత్ కాప్స్' పేరిట అవగాహన సదస్సు నిర్వహించింది. నాట్స్, ఎడిసన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా 'కాఫీ విత్ కాప్స్' అనే వినూత్న కార్యక్రమం నిర్వహించాయి. ఈ సదస్సు కేవలం సమాచార మార్పిడికే పరిమితం కాకుండా రక్షణ వ్యవస్థకు, సామాన్య పౌరులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడానికి దోహదపడింది.


సాధారణంగా ప్రజలు ఏదైనా ఆపద కలిగినప్పుడో లేదా నేరం జరిగినప్పుడో మాత్రమే పోలీసులను ఆశ్రయిస్తుంటారు. కానీ నేరం జరగక ముందే అప్రమత్తంగా ఉండటం ద్వారా ముప్పులను ఎలా అరికట్టవచ్చో ఎడిసన్ పోలీస్ డిటెక్టివ్‌లు క్రిస్ డిపాలో, చాంగ్ వివరించారు. ముఖ్యంగా వలసదారులు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో సైబర్ మోసాలు, యుటిలిటీ స్కామ్‌లు, ఇమ్మిగ్రేషన్ పేరుతో జరిగే బెదిరింపులు అధికమవుతున్న తరుణంలో ఈ సదస్సు స్థానిక తెలుగు వారికి ఎంతో భరోసానిచ్చింది. ఫోన్ కాల్స్ లేదా ఈ-మెయిల్స్ ద్వారా వచ్చే అపరిచిత సందేశాల పట్ల ఎలా వ్యవహరించాలో, వ్యక్తిగత సమాచారాన్ని ఎలా కాపాడుకోవాలో అధికారులు సోదాహరణంగా వివరించారు.

సమాజ హితం కోరుతూ 'నాట్స్' నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని 'నాట్స్' బోర్డు సభ్యులు బిందు యలమంచిలి, టీపీ శ్రీనివాస్ గుర్తు చేశారు. కేవలం పండుగలు, వేడుకలకే పరిమితం కాకుండా నివాసితుల భద్రత, చట్టపరమైన అవగాహన కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని 'నాట్స్' అధ్యక్షుడు శ్రీహరి మందాడి పేర్కొన్నారు. ఎడిసన్ మేయర్ సామ్ జోషి, పోలీస్ చీఫ్ టామ్ బ్రయన్ అందిస్తున్న సహకారంతో ఇక్కడ నివసిస్తున్న భారతీయులకు రక్షణ వ్యవస్థపై నమ్మకం పెరుగుతోందని వెల్లడించారు.

సురక్షితమైన టౌన్‌షిప్ నిర్మాణం అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సదస్సు స్పష్టం చేసింది. ఏదైనా అనుమానాస్పద స్థితి ఎదురైనప్పుడు భయం వీడి పోలీసులను సంప్రదించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ యూనిట్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సదస్సు ద్వారా అందిన విలువైన సూచనలు, జాగ్రత్తలు ఒకరికొకరు పంచుకోవడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించవచ్చని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎడిషన్ లో 'కాఫీ విత్ కాప్స్' నిర్వహించిన 'నాట్స్' నాయకులను 'నాట్స్' చైర్మన్ కిషోర్ కంచర్ల అభినందించారు.



# కవ్విస్తే కకావికలమే



## పాకిస్థాన్‌కు రక్షణమంత్రి రాజనాథ్ హెచ్చరిక

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్‌ను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పరోక్షంగా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉగ్ర చర్యలపై గతంలో దీటుగా బదులిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రియల్లో పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న వేళ రాజ్నాథ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

"ప్రస్తుత పరిస్థితుల్లో మన పొరుగు దేశం ఏవైనా కవ్వింపు చర్యలకు పాల్పడవచ్చు. ఒకవేళ అదే జరిగితే.. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది" అని రాజ్నాథ్ పేర్కొన్నారు.

## నాయగన్ విడుదలజాప్యంలో కుట్ర

కోలీవుడ్ నటుడు విజయ్ నటించిన సరికొత్త చిత్రం 'జన నాయగన్'. ఈ సినిమా విడుదల విషయంలో కొంతకాలంగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ సినిమా విడుదలను ఉద్దేశించి ఆయన కీలక ఆరోపణలు చేశారు. విడుదల విషయంలో కుట్ర జరుగుతోందన్నారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. "కరూర్ ఘటన ఒక ఉమ్మడి కుట్ర అని చాలామంది చెబుతున్నారు. మీకు న్యాయం జరగాలని నేను ఎలా అయితే కోరుతున్నానో.. నాకు కూడా న్యాయం కావాలని కోరుతున్నా" అని విజయ్ అన్నారు. తన సినిమా 'జననాయగన్' విడుదల విషయంలో ఏదో జరుగుతోందని ఆరోపించారు. ఎల్పీజీ సిలిండర్ల కొరతపై స్పందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. "తన కుటుంబానికి ఏదైనా సమస్య వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వెంటనే దిల్లీ విమానం ఎక్కేస్తారు. ఎల్పీజీ సిలిండర్ల సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఆయన దేశ రాజధానికి వెళ్లరా?" అని ప్రశ్నించారు.





## రవి వర్మకే.. అందిన అరుదైన రికార్డు!

### రూ.167.2 కోట్లకు యశోదకృష్ణ పెయింటింగ్‌ను దక్కించుకున్న సైరస్

ప్రముఖ భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ గీసిన ఓ పెయింటింగ్ అరుదైన రికార్డును సృష్టించింది. యశోద, చిన్ని కృష్ణుడు ఉన్న ఆయిల్ పెయింటింగ్ వేలంలో రూ.167.2 కోట్లకు అమ్ముడయ్యింది. బుధవారం ముంబయిలో సాఫ్రాన్ ఆర్ట్స్ స్ప్రింగ్ లైవ్ ఆక్షన్ను నిర్వహించారు. వేలంలో రాజా రవివర్మ గీసిన ఈ చిత్రాన్ని దక్కించుకొనేందుకు అనేకమంది పోటీపడ్డారు. పారిశ్రామిక వేత్త, సీరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు సైరస్ పూనావాలా దీన్ని దక్కించుకొన్నారు. 1890లలో గీసిన దీన్ని రూ.167 కోట్లకు కొనుగోలు చేశారు. గతేడాది ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎంఎఫ్ హుస్సేన్ గీసిన ఓ పెయింటింగ్ రూ.118 కోట్లకు అమ్ముడయ్యింది. అత్యంత ఖరీదైన భారతీయ కళాకృతిగా ఇప్పటివరకు ఇదే కొనసాగగా.. తాజాగా ఆ రికార్డును ఈ పెయింటింగ్ బద్దలుకొట్టింది. పెయింటింగ్ కొనుగోలు చేయడం ఎంతో గౌరవంగా ఉందని, ఇది తన కర్తవ్యం అని సైరస్ మీడియాతో అన్నారు.

# క్లిష్టమైన పదంతో కేసు కొట్టివేత




## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పై పరువు నష్టం దావా

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పై దాఖలైన పరువునష్టం కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ కోర్టు న్యాయమూర్తి ఉపయోగించిన ఓ ఇంగ్లిష్ పదం ఇప్పుడు తెగ ట్రెండ్ అవుతోంది. అదే 29 అక్షరాల ఈ పదాన్ని చూసి ఆశ్చర్యపోయిన నెటిజన్లు.. దాని అర్థమేంటీ? ఎలా పలకాలి? ఎక్కడ ఉపయోగిస్తారని నెట్టింట వెతికేస్తున్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామ ఆన్‌ఆద్మీ పార్టీ నేత సోమనాథ్ భారతి భార్య లిపికా మిశ్రా గతంలో పరువు నష్టం దావా వేశారు. 2024 ఎన్నికల సమయంలో ఓ మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తమ వైవాహిక విభేదాలను ప్రస్తావిస్తూ పరువుకు భంగం కలిగేలా మాట్లాడారని దావాలో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్ను దిల్లీ కోర్టు బుధవారం కొట్టేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. "ఫ్లాక్సినాసినిహిలిపిలిఫికేషన్ అనే పదాన్ని ప్రయోగించారు. లిపికా మిశ్రా ఆరోపణల్లో నిజం లేదని, ఈ పిటిషన్కు ఎలాంటి అర్హత లేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఏదైనా ఒక విషయాన్ని నిరుపయోగమైనదిగా పరిగణించే సమయంలో ఈ పదాన్ని ఉపయోగిస్తారు. అంటే ఆ విషయం అంతగా విలువలేనిది.. పనికిరానిదని అర్థం. లాటిన్ మూలాల నుంచి ఈ పదం వచ్చింది. దీని అర్థం 'విలువ లేదు' అనే..! అయితే, చూడటానికి చాలా పొడవుగా.. పలకడానికి చాలా క్లిష్టంగా ఉండటంతో రోజువారీ సంభాషణల్లో దీన్ని ఎక్కువగా ఉపయోగించడం లేదు. కొన్నేళ్లక్రితం కాంగ్రెస్ నేత శశిథరూర్ ఈ పదాన్ని ఉపయోగించారు. ఇప్పుడు తాజాగా కోర్టు తీర్పులో ఈ పదాన్ని ప్రయోగించడంతో 'ఫ్లాక్సినాసినిహిలిపిలిఫికేషన్'పై ఆసక్తి ఏర్పడింది. మరింకెందుకు ఆలస్యం.. ఈ పదాన్ని మీరూ ఓసారి పలికి చూస్తారా..!

# ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ తనిఖీలు

రాజకీయ కన్సల్టెన్సీ ఐప్యాక్ కార్యాలయాల్లో గురువారం దర్యాప్తు సంస్థ ఈడీ సోదాలు చేపట్టింది. పశ్చిమ బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి ఈ తనిఖీలు నిర్వహిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు, దిల్లీల్లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఏకకాలంలో అధికారులు సోదాలు చేపడుతున్నారు. ఈ కన్సల్టెన్సీ డైరెక్టర్లలో ఒకరైన రిషిరాజ్ సింగ్కు చెందిన ప్రాంగణంపై కూడా దర్యాప్తు సంస్థ దృష్టిసారించింది. బొగ్గు స్మగ్లింగ్కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కొంతకాలంగా సోదాలు జరుగుతున్నాయి. కొన్ని నెలల క్రితం బెంగాల్లో జరిగిన ఈ రైడ్స్ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. సోదాలు జరుగుతున్న సమయంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ .. ఐప్యాక్ చీఫ్ ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో ఆయన ఇంటిపై కూడా తనిఖీలు జరగడం గమనార్హం. సోదాల సమయంలో బెంగాల్ ప్రభుత్వం నుంచి ఆటంకాలు ఎదురయ్యాయని ఈడీ ఆరోపించింది. ఆ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఇదిలాఉంటే.. 2019 ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.






# పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ తీరుపై సీజేఐ సీరియస్

## జ్యుడీషియల్ అధికారుల నిర్బంధంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశం

పశ్చిమ బెంగాల్ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ సర్' విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడం తీవ్ర వివాదాస్పదమయింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏతో దర్యాప్తు జరిపించాలని ఎన్నికల సంఘానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సర్వే పేరుతో పెద్దఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాల్టా జిల్లాలో ఆందోళనలు జరిగాయి. ఇక్కడ సర్ విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆందోళనకారులు నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను రక్షించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. నిర్బంధానికి గురైన వారిలో ముగ్గురు మహిళా అధికారులు కూడా ఉన్నారు.

కేంద్ర బలగాలను మోహరించండి: సుప్రీం

ఈ పరిణామాలపై సుప్రీంకోర్టు గురువారం స్పందిస్తూ తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థను అడ్డుకునేందుకు ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యేనని సీజే జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహించారు. "జ్యుడీషియల్ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బకొట్టి.. 'సర్' ప్రక్రియను ఆపేందుకు కుట్రపూరితంగా ఈ ఘటనకు పాల్పడ్డారు. ఆందోళనకారుల ఘెరావ్ గురించి మధ్యాహ్నమే సమాచారం అందినా.. రాష్ట్ర అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సాయం కోసం స్వయంగా కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్ హోం సెక్రటరీ, డీజీపీకి ఫోన్ చేయాల్సివచ్చింది. వారి నుంచి ఆదేశాలు అందినా జిల్లా సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి రాలేదు. రాత్రి 11 గంటల వరకూ వారికి ఎలాంటి సాయం అందలేదు. ఈ ఘటనలో రాష్ట్ర అధికారుల ప్రవర్తన అత్యంత విచారకరం. ఇది కోర్టు అధికారాన్ని సవాల్ చేసినట్లే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి మేం ఎన్నటికీ అనుమతించబోం" అని సుప్రీంకోర్టు మండిపడింది. బెంగాల్లో ప్రతిఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారని సీజే అసహనం వ్యక్తంచేశారు. "తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను నేను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదృష్టకరం" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై పలువురు రాష్ట్ర అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు 'సర్' ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఘటనపై సీబీఐ లేదా ఎఐఏతో దర్యాప్తు చేసేందుకు ఈసీకి అనుమతిచ్చింది.

చైతన్యరథం

## అంతర్జాతీయం



# జాబిలి చెంతకు ఆర్టెమిస్-2

### లో ఎర్త్ ఆర్బిట్ మిషన్ చేపట్టిన నాసా - వ్యోమగామలు చంద్రుడిని దాటే ఛాన్స్

ఆర్టెమిస్-2 వ్యోమనౌకను ఇవాళ నాసా లాంచ్ చేసింది. సుమారు 50 ఏళ్ల తర్వాత మళ్లీ చంద్రుడి వద్దకు వ్యోమగాముల్ని నాసా పంపుతోంది. చరిత్రాత్మకమైన ట్రిప్‌లో నలుగురు వ్యోమగాములున్నారు. పది రోజులపాటు రోదసిలో ఆ ఆస్ట్రోనాట్స్ ప్రయాణం చేస్తారు. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్‌నుంచి నింగిలోకి ఎగిరిన రాకెట్‌లో రీడ్ వైజ్‌మాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్‌తోపాటు జెర్మీ హన్సెన్ ఉన్నారు. పది రోజుల జర్నీలో భాగంగా ఆస్ట్రోనాట్స్.. చంద్రుడిని చుట్టి వస్తారు. జాబిలిని సర్కిల్ వేసిన తర్వాత మళ్లీ భూమిపైకి వ్యోమగాములు రానున్నారు. ఓరియన్ క్యాప్సుల్‌లో వాళ్లు ల్యాండ్ అవుతారు. 1972లో చేపట్టిన అపోలో 17 మిషన్ తర్వాత లో ఎర్త్ ఆర్బిట్‌లో చేపట్టిన మొదటి మిషన్ ఇదే కావడం గమనార్హం. ఏప్రిల్ 6న ఓరియన్ క్యాప్సుల్.. చంద్రుడి చుట్టూ తిరగనున్నది. చరిత్రలో తొలిసారి ఆస్ట్రోనాట్స్ భూమికి దూరంగా ప్రయాణం చేయనున్నారు. గతంలో అపోలో 13 మిషన్‌లో భాగంగా ఆస్ట్రోనాట్స్ 400, 171 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. అయితే ప్రస్తుతం ఆర్టెమిస్-2లో వెళ్తున్న వ్యోమగాములు ఆ దూరాన్ని బ్రేక్ చేయనున్నారు.

**ఈసారి చంద్రుడిని దాటి...**

ఆర్టెమిస్-2 వ్యోమగాములు ఈసారి జాబిలిని దాటి ఎక్కువ దూరమే ప్రయాణిస్తారు. చంద్రుడి చుట్టూ సర్కిల్ కొట్టే ప్రక్రియలో.. అవతలివైపు ఎక్కువ దూరం ప్రయాణించనున్నారు. చంద్రుడికి అవతలివైపు సుమారు 6400 మైళ్లుంటే సుమారు 10,299 కిలోమీటర్ల దూరం ఆర్టెమిస్ వెళ్లనుంది. భూమికి ఎప్పుడూ మరోవైపు ఉన్నట్టుగా ఉండే ఆ ప్రాంతానికి ఆస్ట్రోనాట్స్ వెళ్లడం తొలిసారి. అయితే ఈ దూరాన్ని చుట్టిరావాలంటే వ్యోమగాములకు సుమారు మూడు గంటల సమయంపట్టే అవకాశాలున్నట్లు నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఆ సమయంలో వ్యోమగాములు చంద్రుడి అవతలివైపు ప్రాంతాన్ని విశ్లేషిస్తారు. చంద్రుడి భౌగోళిక ఫీచర్ల స్టడీకి ఫొటోలు తీసుకుంటారు. అనాది కాలం నాటి లావాను కూడా అధ్యయనం చేసే అవకాశాలున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో భవిష్యత్తులో చేపట్టబోయే ప్రయోగాలకు తాజా మిషన్ ఓ దిక్సూచి కానున్నదని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆస్ట్రోనాట్స్ ఆరోగ్య పరిస్థితిని కూడా నాసా స్టడీ చేయనున్నది. సుదూర ప్రయాణం వల్ల కలిగే శారీరక మార్పులపై అధ్యయనం చేస్తారు. మార్స్ గ్రహానికి ట్రావెల్ చేయాలంటే కలిగే మార్పులపై కూడా నాసా శాస్త్రవేత్తలు స్టడీ చేయనున్నారు. ఒకవేళ ఈ ట్రిప్‌లో కనుక ఆర్టెమిస్ సిబ్బంది సురక్షితంగా చంద్రుడిని చుట్టి వస్తే, అప్పుడు నాసా భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్-4, 5, ప్రాజెక్టులు కీలకం అవుతాయి. ఆ మిషన్స్ ద్వారా చంద్రుడిపై మనుషుల్ని దింపే ఆలోచనలో నాసా ఉన్నది. 2028లో లూనార్ ల్యాండింగ్ చేపట్టాలని నాసా భావిస్తోంది.

**మిషన్ కమాండర్.. రీడ్ వైజ్‌మాన్**

ఆర్టెమిస్-2 ప్రాజెక్టులో మిషన్ కమాండర్‌గా అమెరికా మాజీ నేవీ పైలెట్ రీడ్ వైజ్‌మాన్ ఉన్నారు. ఆర్టెమిస్ షిప్‌కు పైలెట్‌గా విక్టర్ గ్లోవర్, మిషన్ స్పెషలిస్టుగా క్రిస్టినా కోచ్ (చంద్రుడి వద్దకు ప్రయాణిస్తున్న తొలి మహిళ), మరో స్పెషలిస్టుగా జెర్మీ హన్సెన్ ఉన్నారు.

## ఇరాన్ పునర్నిర్మాణానికి
# నడుం బిగిద్దాం

**- కొత్త ఖమేనీ**



అమెరికా- ఇజ్రాయెల్ దేశాలు తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ మండిపడ్డారు. ఈ దాడులవల్ల దేశంలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడానికి అందరం నడుం బిగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఖమేనీ సందేశం విడుదల చేశారు. అమెరికా- ఇజ్రాయెల్ తమ దేశంపై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా ఖండించారు. ఈ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతోపాటు పర్యావరణం కూడా దెబ్బతిన్నదన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టిసారించాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌లోని మినాబ్ పాఠశాలపై జరిగిన దాడి గురించి మొజ్తాబా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఘటనలో 186మంది ప్రాణాలు కోల్పోయారు. వీరికి నివాళిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో చనిపోయిన వారిని స్మరించుకుంటూ ఇరాన్ ప్రజలు మొక్కలు నాటనున్నట్టు తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అమెరికా ప్రజలను ఉద్దేశిస్తూ బహిరంగ లేఖ రాశారు. తమకు అమెరికన్లపై ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. అనేకసార్లు ఒత్తిళ్లు, ఆంక్షలు ఎదురైనప్పటికీ తాము ఎన్నడూ యుద్ధానికి దిగలేదని మొజ్తాబా చెప్పారు. తమపై చేస్తున్న దాడులను దృఢంగా ధైర్యంగా తిప్పికొడుతున్నామన్నారు.

# ఇరాన్‌పై మళ్లీ బాంబులే..!

### రెండు మూడు వారాల్లో భీకర యుద్ధం - డొనాల్డ్ ట్రంప్ తాజా హెచ్చరిక



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చీటికిమాటికి బాధ్యతారహిత ప్రకటనలు చేస్తున్నారు. ఓసారి యుద్ధం కొనసాగుతుందని అంటాడు. మరోసారి యుద్ధాన్ని ముగిస్తామని చెబుతాడు. కొన్ని గంటల క్రితమే రెండుమూడు రోజుల్లో ఇరాన్‌తో యుద్ధం ముగుస్తుందని చెప్పిన ట్రంప్.. ఇప్పుడు మళ్లీ మాటమార్చారు. రెండుమూడు వారాల్లో ఇరాన్‌పై భీకర బాంబు దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని, ఆ దేశ నౌకాదళం, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే ఆ దేశాన్ని రాతియుగానికి తీసుకెళ్తామని వార్నింగ్ ఇచ్చారు. యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందన్నారు. ఇరాన్‌పై నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తిచేసే దిశగా తాము ముందుకుసాగుతున్నామని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందన్నారు. వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు వీలులేదని పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు తాము ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని దాడి చేయలేదని ట్రంప్ పేర్కొన్నారు. కానీ అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. అమెరికా భద్రత కోసమే ఈ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రారంభించామని వ్యాఖ్యానించారు. యూఏస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై యుద్ధాన్ని త్వరలోనే ముగిస్తామన్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. అమెరికా తన లక్ష్యాలను చేరుకుందని, ఇది అతి త్వరలోనే ముగుస్తుందని అన్నారు.

యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు పెరగడంపైనా మాట్లాడారు. ఇది తాత్కాలికమేనన్నారు. ఇంధన రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ జలసంధి నుంచి వచ్చే చమురుపై యూఎస్ ఆధారపడటం లేదని, భవిష్యత్తులో కూడా దాని అవసరం ఉండదన్నారు. దీనిపై ఆధారపడిన దేశాలే ధైర్యాన్ని కూడగట్టుకొని జలసంధిని చూసుకోవాలన్నారు. అయితే ఇరాన్ ప్రతీకార దాడులకు గురవుతున్న గల్ఫ్ దేశాలకు తాము అండగా ఉంటామని ట్రంప్ పేర్కొన్నారు.

# ట్రెక్కర్స్ ఆహారంలో విషం!

**మౌంట్ ఎవరెస్ట్‌పై భారీ కుంభకోణం**

ప్రఖ్యాతిగాంచిన మౌంట్ ఎవరెస్ట్ పర్వతారోహకులకు సంబంధించిన సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. వారు ట్రెక్కింగ్ చేస్తున్నప్పుడు తీసుకొనే ఆహారాన్ని రహస్యంగా ఫుడ్ పాయిజన్ చేస్తున్నారట. కొందరు ఒక నెట్‌వర్క్‌లా ఏర్పడి.. ఈ కుట్రకు పాల్పడుతున్నారని, అత్యవసర పరిస్థితిని సృష్టించి సొమ్ము చేసుకుంటున్నారని నేపాల్ పోలీసులు అభియోగాలు మోపారు. దర్యాప్తు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎవరెస్ట్ పర్వతారోహకులు తీసుకొనే ఆహారంలో బేకింగ్ సోడా మోతాదును పెంచుతున్నారు. దాంతో వారు జీర్ణకోశ సమస్యలకు గురవుతున్నారు. అయితే ఎత్తు కారణంగా ఇలాంటి సమస్యలు తలెత్తుతుంటాయని ట్రెక్కర్లను నమ్మిస్తుంటారు. అప్పుడే వారి భయాన్ని సొమ్ము చేసుకోవడం మొదలవుతుంది. వారిని అత్యవసరంగా ఆసుపత్రులకు తరలించేందుకు హెలికాప్టర్లను రప్పిస్తారు. ఎంత డబ్బు అయినా చెల్లించేలా అప్పటికే బాధితులను ఒప్పిస్తారు. పక్కాగా జరుగుతోన్న ఈ కుట్రలో కొందరు షెర్పాలు, ట్రెక్కింగ్ ఏజెన్సీలు కలిసి పనిచేస్తున్నాయి. తర్వాత నకిలీ వైద్యం, ఫ్లైట్ పత్రాలు చూపించి బీమా సంస్థలనుంచి డబ్బులు పొందుతున్నారని అధికారులు పేర్కొన్నారు.



తర్వాత బీమా సొమ్మును షెర్పాలు, హెలికాప్టర్ కంపెనీలు, ట్రెక్కింగ్ ఏజెన్సీలు, నకిలీ పత్రాలు ఇచ్చిన ఆసుపత్రులు పంచుకుంటున్నాయని వెల్లడించారు. ఈ మోసం విలువ 20 మిలియన్ డాలర్లు (సుమారు రూ.186 కోట్లు) అని అంచనా వేశారు. పర్వతాల్లో సహాయక చర్యలు చేపట్టే సంస్థలకు చెందిన ఆరుగురు ఎగ్జిక్యూటివ్‌లను ఈ ఏడాది జనవరిలో అరెస్టు చేసిన తర్వాత ఈ స్కామ్ గురించి వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు 32 మందిని నేపాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేపాల్ పర్యాటకంలో ఎంతో కీలకమైన, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎవరెస్ట్ ట్రెక్కింగ్ విషయంలో జరుగుతోన్న ఈ మోసాన్ని అక్కడి న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది.

# కోల్‌కతాపై ఎస్ఆర్‌హెచ్ ఊచకోత

**- 65 పరుగుల తేడాతో గెలుపు**


ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఎట్టకేలకు విజయాన్ని నమోదు చేసింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన హైదరాబాద్ జట్టు 65 పరుగుల భారీ తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌లో విధ్వంసకర ప్రదర్శన కనబర్చిన హైదరాబాద్ బ్యాటర్లు భారీ స్కోరు నమోదు చేయగా, అనంతరం బౌలర్లు కట్టుదిట్టమైన ప్రదర్శనతో ప్రత్యర్థిని కట్టడి చేశారు.

మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ 35 బంతుల్లో 52 పరుగులతో హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన స్థితిని తీసుకువచ్చాడు. ట్రావిస్ హెడ్ 21 బంతుల్లో 46 పరుగులు, అభిషేక్ శర్మ 21 బంతుల్లో 48 పరుగులతో వేగంగా ఆడి జట్టు స్కోరును పెంచారు. కోల్‌కతా బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాని నాలుగు వికెట్లు తీసి మెరుగైన ప్రదర్శన కనబర్చగా, వైభవ్ అరోరా రెండు వికెట్లు దక్కించుకున్నాడు. కార్తీక్ త్యాగి, అంకూల్ రాయ్ చెరో వికెట్ తీశారు.

227 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా జట్టు 16 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌట్ అయింది. అంగ్‌క్రిష్ రఘువంశీ 29 బంతుల్లో 52 పరుగులతో పోరాడగా, రింకూ సింగ్ 35 పరుగులు, ఫిన్ అలెన్ 28 పరుగులతో దూకుడుగా ఆడారు. అయితే, హైదరాబాద్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీస్తూ మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకున్నారు. జయదేవ్ ఉనాద్కత్ మూడు వికెట్లు తీసి కీలక పాత్ర పోషించగా, ఎషాన్ మలింగా, నితీష్ కుమార్ రెడ్డి చెరో రెండు వికెట్లు తీశారు. హర్ష్ దూబేకు ఒక వికెట్ దక్కింది.




ఈ మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమికి ప్రధాన కారణంగా రనౌట్లు నిలిచాయి. భారీ లక్ష్య ఛేదనలో మంచి ఆరంభం చేసినప్పటికీ అనవసర రనౌట్లతో జట్టు కష్టాల్లో పడింది. ముఖ్యంగా రఘువంశీ నిర్లక్ష్య పరుగులతో కామెరూన్ గ్రీన్ రనౌట్‌కు కారణమవ్వడం, అనంతరం తానే రనౌట్ అవ్వడం జట్టుకు పెద్ద దెబ్బగా మారింది. రింకూ సింగ్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత రఘువంశీ రనౌట్ అవ్వడం మ్యాచ్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఆ తరువాత వరుసగా వికెట్లు కోల్పోయిన కోల్‌కతా జట్టు చివరికి పరాజయం చవిచూసింది.



## క్రికెటర్లతో స్నేహం లేదు..
# నా ప్రపంచమే వేరు

**అర్జున్ టెండూల్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

లక్నో: క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ వారసుడిగా భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన అర్జున్ టెండూల్కర్ సోషల్ మీడియా ట్రోల్స్, తన వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై నోరు విప్పారు. ప్రస్తుతం లక్నో సూపర్ జెయింట్స్ (LSG) జట్టులో ఉన్న అర్జున్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు పలు ఆశ్చర్యకర విషయాలను వెల్లడించారు.

"నాకు క్రికెట్ సర్కిల్‌లో స్నేహితులు తక్కువ. నా ఫ్రెండ్స్ చాలా మందికి క్రికెట్ గురించి పెద్దగా తెలియదు... వారితో నేను ఎప్పుడూ ఆట గురించి చర్చించను" అని అర్జున్ పేర్కొన్నారు.

సచిన్ కొడుకు కావడంతో ఎదురయ్యే విమర్శలపై స్పందిస్తూ.. "ట్రోల్స్ గురించి నేను అస్సలు పట్టించుకోను. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను. విమర్శలంటే నాకు భయం లేదు" అని స్పష్టం చేశారు.

మానసిక ప్రశాంతత కోసం తనకు ఒక ప్రత్యేక మార్గం ఉందని అర్జున్ తెలిపారు. "గోవాలో నాకు ఐదు కుక్కలు ఉన్నాయి. వాటితో సమయం గడపడం అంటే నాకు చాలా ఇష్టం. వాటితో ఉంటే సమయమే తెలియదు" అని తన పెట్ లవర్ కోణాన్ని బయటపెట్టారు.

**సచిన్ కాదు.. అతనే నా రోల్ మోడల్**

తండ్రి సచిన్ కాకుండా మీకు ఇష్టమైన క్రికెటర్ ఎవరని అడగ్గా.. అర్జున్ ఏమాత్రం ఆలోచించకుండా యువరాజ్ సింగ్ పేరు చెప్పారు. "యువీ అంటే నాకు చాలా ఇష్టం. తను స్పిన్నర్, నేను పేసర్ అయినప్పటికీ.. ఆయనే నాకు ఆదర్శం" అని చిరునవ్వుతో సమాధానమిచ్చారు.

**లక్నో జట్టులో కొత్త సవాల్**

గతంలో ముంబై ఇండియన్స్‌లో బుమ్రా, బౌల్ట్ వంటి దిగ్గజాల మధ్య అవకాశాల కోసం ఎదురుచూసిన అర్జున్... ఇప్పుడు లక్నో టీమ్‌లో షమీ, మయాంక్ యాదవ్‌లతో పోటీపడుతున్నారు. ఈ సీజన్‌లో ఆల్‌రౌండర్‌గా తన సత్తా చాటి విమర్శకుల నోళ్లు మూయించాలని అర్జున్ కృతనిశ్చయంతో ఉన్నారు.

# స్వదేశంలో 'మెస్సీ' మెరుపులు

***- జాంబియాపై అర్జెంటీనా ఘన విజయం***

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తన మంత్రముగ్ధమైన ఆటతీరుతో మరోసారి అభిమానులను ఉర్రూతలూగించాడు. అర్జెంటీనా గడ్డపై బహుశా ఇదే తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ కావచ్చన్న సంకేతాల మధ్య మెస్సీ తన మార్కు ఆటతో భావోద్వేగపూరిత వీడ్కోలు పలికాడు. బుధవారం జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో అర్జెంటీనా 5-0 గోల్స్ తేడాతో జాంబియాను చిత్తు చేసింది.

మ్యాచ్ ప్రారంభమైన 4వ నిమిషంలోనే మెస్సీ అందించిన చక్కని పాస్‌ను జూలియన్ అల్వారెజ్ గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనాకు శుభారంభం లభించింది. 43వ నిమిషంలో మెస్సీ స్వయంగా గోల్ చేయడంతో స్టేడియం హోరెత్తిపోయింది. అభిమానులు తమ ప్రియతమ ఆటగాడి పేరును స్మరిస్తూ నిలబడి అభివాదం చేశారు.

**కంటతడి పెట్టిన మెస్సీ:**

ఈ ఏడాది జరగబోయే ప్రపంచకప్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్న మెస్సీ... స్వదేశీ ప్రేక్షకుల ముందు ఆడుతున్న క్రమంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం మైదానంలోనే అతను కన్నీరు పెట్టుకోవడం అభిమానులను కదిలించింది. అర్జెంటీనాకు మరో ప్రపంచ కప్ అందించడమే తన లక్ష్యమని మెస్సీ ఈ సందర్భంగా గుర్తు చేశాడు.



**ప్రపంచకప్ సమరానికి వేళ:**

జూన్ 11 నుంచి ప్రారంభం కానున్న 'ఫిఫా' ప్రపంచ కప్‌కు అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మెగా టోర్నీలో మెస్సీ తన అద్భుత ఫామ్ కొనసాగించాలని ఫుట్‌బాల్ ప్రపంచం ఆశిస్తోంది.

# ఐపీఎల్‌లో షమీ సరికొత్త చరిత్ర

## 19 ఏళ్ల రికార్డు బద్దలు!

లక్నో: టీమిండియా వెటరన్ పేసర్ మొహమ్మద్ షమీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL 2026)లో సంచలనం సృష్టించాడు. ఐపీఎల్ 19 ఏళ్ల చరిత్రలో మరే బౌలర్‌కూ సాధ్యం కాని రీతిలో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే అత్యధికసార్లు వికెట్ తీసిన ఏకైక బౌలర్‌గా షమీ సరికొత్త చరిత్ర లిఖించాడు.

బుధవారం ఎకానా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో షమీ ఈ రికార్డు సాధించాడు. ఢిల్లీ ఇన్నింగ్స్ ప్రారంభించిన తొలి బంతికే స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను పెవిలియన్‌కు పంపి స్టేడియాన్ని హోరెత్తించాడు.

ఐపీఎల్ కెరీర్‌లో షమీ ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీయడం ఇది 5వ సారి. అంతకుముందు ఏడుగురు బౌలర్లు తలో మూడుసార్లు ఈ ఘనత సాధించగా... షమీ వారందరినీ వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకున్నాడు.

**లక్నో తరపున అదిరిపోయే ఆరంగేట్రం**

గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించిన షమీని ఈ సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్ ట్రేడ్ చేసుకున్న సంగతి తెలిసిందే. లక్నో జెర్సీలో ఆడిన తొలి మ్యాచ్‌లోనే షమీ తన మార్క్ చూపించాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 4 ఓవర్లు వేసిన షమీ.. 28 పరుగులు ఇచ్చి కీలకమైన ఒక వికెట్ పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో లక్నో 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ షమీ సాధించిన ఘనత మాత్రం హాట్ టాపిక్‌గా మారింది.

**షమీ ఐపీఎల్ ప్రస్థానం:**

అరంగేట్రం: 2013
మొత్తం మ్యాచ్‌లు: 121
వికెట్లు: 134
ఎకానమీ: 8.62
ప్రత్యేకత: ఇన్నింగ్స్ తొలి బంతికే ఐదుసార్లు వికెట్ తీసిన ఏకైక బౌలర్.



*గాయం నుంచి కోలుకుని తిరిగి మైదానంలోకి అడుగుపెట్టిన షమీ తన పదునైన బంతులతో వికెట్లు తీస్తూ 'స్వింగ్ కింగ్' అని మరోసారి నిరూపించుకున్నాడు. ఈ రికార్డుతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన ఓపెనింగ్ బౌలర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు.*

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 3 ఏప్రిల్ 2026 X

# 'ఇది నా పూర్వజన్మ సుకృతం'

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న అపురూప దృశ్యాన్ని వీడియోలో చూపించారు. "ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను" అని ఆయన వీడియో షేర్ చేశారు. 'హనుమాన్ జయంతి సందర్భంగా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆఅనుభూతిని మాటల్లో చెప్పలేను.

ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే అరసవల్లి దేవాలయంలో సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా" అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.



## 'ధురంధర్-2' ఎఫెక్ట్.. 'భూత్‌బంగ్లా' వాయిదా




ఆదిత్య ధర్ తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. రణ్వీర్‌సింగ్ హీరోగా నటించిన ఈ చిత్రానికి ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని..మరి కొన్ని రోజుల్లో విడుదల కావాల్సిన తమ'భూత్ బంగ్లా' సినిమాని వాయిదా వేస్తున్నామని చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు నిర్మాత ఏక్తా కపూర్ ఒక ప్రకటన రిలీజ్‌చేశారు. "మా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్‌తో చర్చలు జరిపిన అనంతరం 'భూత్ బంగ్లా'కు కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్ చేశాం. ఏప్రిల్ 16 రాత్రి 9 గంటలకు పెయిడ్ ప్రీమియర్స్ మొదలవుతాయి. 'ధురంధర్ 2' అద్భుతంగా ప్రదర్శితమవుతోంది. ఇది మా చిత్ర పరిశ్రమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఇంకొన్ని రోజులు ఇదే హవా కొనసాగవచ్చు. అందుకే మేం కాస్త వెనక్కి వెళ్తున్నాం. దీంతో రెండు చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తుందని నమ్ముతున్నాం" అని రాసుకొచ్చారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్‌కుమార్ హీరోగా ప్రియదర్శన్ తెరకెక్కించిన చిత్రమిది. ఈనెల 10న విడుదల చేయాలని టీమ్ భావించింది. తాజాగా వాయిదా వేసింది.

# 'ఏడేళ్లుగా ఎదురు చూస్తున్నా'







బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ'. ఈ సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్బీర్ లుక్ ఎలా ఉంటుందనేది వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. "రామాయణ' కోసం సుమారు ఏడేళ్లనుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురు చూపులకు తగిన ప్రతిఫలం దక్కింది" అని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది. ఇదిలావుంటే –రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ'. నేడు హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణబీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్‌గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

### బాలయ్య కోసం ఆత్రేయ


# డబుల్ ట్రీట్



నందమూరి బాలకృష్ణ, యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇప్పుడు సినిమాకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ బజ్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. సినిమాను ఒకటి కాకుండా రెండు భాగాలుగా తెరకెక్కించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారట. దర్శకుడు వివేక్ ఆత్రేయ చెప్పిన కథ చాలా పెద్దదిగా ఉండటం, ఒకే భాగంలో ఆ కథను పూర్తిగా వివరించలేకపోవడంతో ఈ సినిమాను రెండు పార్ట్‌లుగా తీసుకురావాలని చూస్తున్నారట. దీనికి బాలయ్యతోపాటు నిర్మాతలు కూడా ఓకే చెప్పారట. ఇక ఈ చిత్రానికి 'కురుక్షేత్రం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. ప్రస్తుతానికి ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, ఈ ఏడాది దసరా తర్వాత సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే బాలకృష్ణ ఈ రెండు భాగాల షూటింగ్‌ను ఒకేసారి పూర్తి చేయనున్నాడట. వివేక్ ఆత్రేయ షెడ్యూల్స్‌ను పక్కాగా సిద్ధం చేస్తుండగా, బాలయ్య కూడా ఎటువంటి జాప్యం లేకుండా షూటింగ్ పూర్తి చేయాలని చిత్ర బృందానికి సూచించారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం కోసం భారీ బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలుస్తోంది. మరి బాలయ్య కోసం వివేక్ ఆత్రేయ ఎలాంటి కథను రెడీ చేస్తున్నాడో చూడాలి.

# అదిరింది.. పెద్ది

రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. స్పోర్ట్స్ నేపథ్యంలో గ్రామీణ వాతావరణంలో సాగే ఈ సినిమా వాయిదా పడుతుందంటూ వస్తున్న పుకార్లకు రామ్‌చరణ్ చెక్ పెట్టారు. ఈ చిత్రం అనుకున్న సమయానికే ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని ఆయన ఇటీవల స్పష్టంచేశారు. హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన 'పెద్ది పహిల్వాన్' గ్లింప్స్ ఆధారంగా రూపొందించిన ఈ పోస్టర్‌లో రామ్‌చరణ్ లుక్ పవర్‌ఫుల్‌గా ఉంది. ఆయన కండలు తిరిగిన దేహం మరియు నిలబడిన తీరు హనుమంతుడి రూపాన్ని తలపించేలా ఉండి అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. అయితే, ఈ పోస్టర్‌లో రిలీజ్ డేట్ లేకపోవడంతో ఇప్పుడు అభిమానులు డైలమాలో పడిపోయారు. ఈ భారీ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ మరియు జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై రూపొందుతున్న సినిమాకు ఆస్కార్ విజేత ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తుండటం విశేషం. అయితే, ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో మేకర్స్ పక్కా క్లారిటీ ఎందుకు ఇవ్వడం లేదనే విషయంపై అభిమానుల్లో చర్చ సాగుతుంది.




## డెకాయిట్‌పై

# శేష్ అప్‌డేట్

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పక్కా రివెంజ్ డ్రామాగా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ అంశాలతో రూపొందుతోంది. ఇందులో శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఏప్రిల్ 10న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం ఈ చిత్రప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. తాజాగా అడివి శేష్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటిస్తూ ఒక కీలక అప్‌డేట్ ఇచ్చాడు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించాడు. ఇప్పటికే ఈ సినిమాపై నెలకొన్న అంచనాలను ఈ ట్రైలర్ మరోస్థాయికి తీసుకెళ్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. తెలుగుతోపాటు హిందీలోనూ విడుదలకానున్న ఈ సినిమాలో ప్రకాష్ రాజ్, అనురాగ్



కశ్యప్‌వంటి స్టార్స్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నాడు. మరి డెకాయిట్ చిత్రంతో అడివి శేష్ ఎలాంటి హిట్ అందుకుంటాడో చూడాలి.